నవచేతన పబ్లిషింగ్ హౌస్
దశాబ్దకాలం వెదజల్లిన విజ్ఞానం, సాహిత్యం
2015 11 Anniversary
NBH
www.navachethanabooks.in
Navachethana Vignana Samithi
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్), హైదరాబాద్-68. ఫోన్:040-29884453/54

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★

బాస్మతి ధరలు 'ఢమాల్'
అందరి దృష్టీ ముంబయిపైనే
05

సంపుటి 09, సంచిక: 47 | బుధవారం | 14-01-2026 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00

## గ్రామ పంచాయతీలకు రూ.277 కోట్లు విడుదల



ప్రజాపక్షం/హైదరాబాద్

గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ రూ. 277 కోట్ల నిధుల విడుదలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులు పంచాయతీలకు రూ.277 కోట్ల నిధులను వెంటనే విడుదల చేశారు. ప్రజాభవన్‌లో మంగళవారం ఆర్థిక శాఖ అధికారుల ముఖ్యసమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు, వార్డు మెంబర్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.





05

### ఇకపై 10 నిమిషాల్లో డెలివరీ లేదు

కేంద్రం జోక్యంతో వెనక్కి తగ్గిన ఈ-కామర్స్ సంస్థలు





18వ సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ

03

### బహిరంగ సభ ప్రదర్శకులకు సూచనలు

## నిధులు రాబోతున్నాయ్

- 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.2,500 కోట్లు ఇచ్చేందుకు కేంద్ర సర్కార్ ఆమోదం
- ఈ నెలాఖరు లోపు రూ.1,000 కోట్లు విడుదల చేయనున్నట్లు వర్గాలు వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్



తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో, పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 2,500 కోట్ల నిధులను విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కతో పాటు అధికారుల నిరంతర కృషి, కేంద్ర ప్రభుత్వంతో జరిగిన సంప్రదింపుల ఫలితంగా నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రామ పంచాయతీలకు రావాల్సిన సుమారు రూ. 2,500 కోట్ల పెండింగ్ నిధులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నెలాఖరు లోపు కనీసం రూ.1,000 కోట్లను విడుదల చేయనున్నట్లు, మిగిలిన నిధులను వచ్చే నెలలో విడుదల చేసేందుకు కేంద్రం అంగీకరించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. నిధుల విడుదల నేపథ్యంలో మంత్రి సీతక్క తరువాయి 2లో



## గగన తలంలో రంగురంగుల పతంగులు

- ఏడవ అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ ప్రారంభం
- పర్యాటక రంగం ద్వారా ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి జూపల్లి

ప్రజాపక్షం/హైదరాబాద్

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ పతంగుల, మిఠాయిల పండుగ మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, శతాబ్దాల చరిత్ర కలిగిన పతంగుల పండుగ, మన సంస్కృతి, సంప్రదాయాల సంరక్షణ కోసం ప్రభుత్వం ఇలాంటి ఉత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ దేశాల, రాష్ట్రాల నుండి తరలివచ్చి తరువాయి 2లో

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో

## 52,43,023 మంది ఓటర్లు

- 25,62,369 మంది పురుషులు, 26,80,014 మంది మహిళలు,
- తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- మున్సిపల్ ఎన్నికలకు శరవేగంగా అడుగులు

ప్రజాపక్షం/హైదరాబాద్



రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు నగారా మోగే సమయం దగ్గర పడుతుండటంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రక్రియను వేగవంతం చేసింది. ఎన్నికల ప్రక్రియ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని పర్యవేక్షణలో ఎన్నికల కసరత్తు వేగంగా జరుగుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం తాజాగా పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో మహిళా ఓటర్లదే పైచేయిగా ఉంది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో మొత్తం 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. ఈ ఓటర్లలో 25,62,369 మంది పురుషులు, 26,80,014 మంది తరువాయి 2లో

## ఐఎఎస్ పట్ల అమర్యాదకర 'కథనాలు గర్హనీయం'

సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్



ఇటీవల ఒక ఐఎఎస్ అధికారిణి వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించేలా ప్రసారం చేసిన కథనాలను సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, రిటైర్డ్ లోకాయుక్తా (గోవా) జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ఖండించారు. సోషల్ మీడియా అయినా సరే, ప్రధాన స్రవంతిలోని మీడియా అయినా సరే ప్రచార సాధనాలు ఏవైనా, బాధ్యత లేకుండా భావ ప్రకటన స్వేచ్ఛను వినియోగిస్తే నియంత్రణ కూడా అదే స్థాయిలో ప్రతిస్పందిస్తుందని, ఇది కూడా అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. రాజ్యాంగం హామీ ఇచ్చిన భావ ప్రకటన స్వేచ్ఛ అత్యంత విలువైనదని, సమాజానికి ప్రాణవాయువు లాంటిదని, అయితే రాజ్యాంగం పరిమితుల్లేని స్వేచ్ఛకు హామీనివ్వలేదని తరువాయి 2లో



## రూ.60 కోట్ల సిఎంఆర్ ధాన్యం మాయం

- రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్ ఆకస్మిక దాడులు
- 14 రైస్ మిల్లులపై కేసులు నమోదు
- అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్

కస్టమ్ మిల్డ్ రైస్ (సిఎంఆర్)కు చెందిన రూ.60 కోట్ల ధాన్యం మాయమైనట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజి శిఖాగోయల్ తెలిపారు. విజిలెన్స్ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లులపై ఆకస్మిక దాడులు చేయడంతో ఈ భాగోతం వెలుగు చూసిందిదని శిఖాగోయల్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలోని 9 జిల్లాల్లో 19 రైస్ మిల్లులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, రూ.60 కోట్ల విలువైన 2.62 లక్షల క్వింటాళ్ల బియ్యం మాయం అయినట్లు గుర్తించామన్నారు. ఈ ప్రత్యేక తనిఖీలకు వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ రూరల్, హైదరాబాద్ సిటీ–I, హైదరాబాద్ సిటీ–II, నల్గొండ, ఆర్.సి.పురం యూనిట్ల నుంచి 8 విజిలెన్స్ బృందాలు రంగంలోకి దిగాయన్నారు. మహబూబాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సూర్యాపేట, నల్గొండ, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. తనిఖీల్లో భాగంగా పరిశీలించిన 19 రైస్ మిల్లుల్లో 14 మిల్లులు ప్రభుత్వ ధాన్యం తరువాయి 2లో

ధాన్యం కొనుగోళ్లలో

## రాష్ట్రం రికార్డు

- ఖరీఫ్ సీజన్‌లో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- మొత్తం ధాన్యం విలువ రూ.16,912 కోట్లు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన




ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా 2025–26 ఖరీఫ్ సీజన్‌లో 70.82 లక్షల మెట్రిక్ టన్నులను ధాన్యం కొనుగోలు చేసి, తెలంగాణ రాష్ట్రం రికార్డ్‌ను సృష్టించిందని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం విలువ మొత్తం రూ16,912 కోట్లు పైచిలుకు అని, ఇందులో ఇప్పటి వరకు రూ 16,602 కోట్లను చెల్లించామని వెల్లడించారు. గతంలో కొనుగోలు చేసిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డ్‌ను ఈ ఖరీఫ్ సీజన్ అధిగమించిందని, ఇదొక చారిత్రక మైలురాయిగా అభివర్ణించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, నీటిపారుదల శాఖాలు తరువాయి 2లో

## రెండేళ్లలో 9,572 ఉద్యోగాలు

- వైద్య, ఆరోగ్య శాఖలో భర్తీ చేశాం
- తెలంగాణను ఆరోగ్య రాష్ట్రంగా మార్చేందుకు కృతనిశ్చయంతో ప్రభుత్వం
- త్వరలోనే నూతన హెల్త్ పాలసీ రూపొందించి అమలు చేస్తాం
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఎంపికైన 1257 మందికి నియామక పత్రాల అందజేత





ప్రజాపక్షం/హైదరాబాద్

ఆరోగ్యశాఖలో గతంలో ఎన్నడూ లేని విధంగా రెండేళ్లలోనే 9,572 ఉద్యోగాలు భర్తీ చేశామని వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఒకేసారి 1,257 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు (గ్రేడ్ 2) నియామక పత్రాలను అందజేసే బృహత్తర కార్యక్రమం మంగళవారం కోఠిలోని ఉస్మానియా మెడికల్ కాలేజి గ్రౌండ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్‌లతో కలిసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ చరిత్రలో తరువాయి 12లో



## గ్రీన్‌లాండ్ స్వాధీనానికి కాంగ్రెస్‌లో బిల్లు

ఆమోదానికి అవకాశాలు తక్కువే!

**వాషింగ్టన్:** గ్రీన్‌లాండ్ దీవిని అమెరికా భూభాగంలో విలీనం చేసుకునేందుకు వీలుగా రిపబ్లికన్‌పార్టీకి చెందిన కాంగ్రెస్ సభ్యుడు రాండీఫైన్ ఒక బిల్లు ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ఆమోదించడం వల్ల వ్యూహాత్మకంగా ఆ దీవి అమెరికా అధీనంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్కిటిక్‌లోకి శత్రుదేశాలు ప్రవేశించకుండా నిలవరించేందుకు ఈ బిల్లు తరువాయి 12లో

## ఇరాన్‌తో వ్యాపారం చేస్తే 25% అదనపు సుంకాలు

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన
- తక్షణం అమలులోకి వస్తాయని సోషల్‌మీడియా ద్వారా వెల్లడి
- కొత్త అపరాద సుంకాలను తీవ్రంగా ఖండించిన చైనా



**వాషింగ్టన్ :** ఇరాన్‌తో వ్యాపారం చేసే దేశాలపై 25 శాతం అదన పు సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు త క్షణం అమలులోకి వస్తాయని సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. రష్యా,చైనా,బ్రెజిల్,టర్కీ,భారత్,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇరాక్ దేశాలు ప్రధానంగా ఇరాన్‌తో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నాయి. ట్రంప్ కొత్తగా విధించిన ఆ అపరాధ సుంకాలను చైనా తీవ్రంగా ఖండించింది. తక్షణం ఆ సుంకాలను వెనక్కు తీసుకోవాలని కోరింది. చైనా విదేశీమంత్రిత్వశాఖ అధికార తరువాయి 12లో

### భారత్‌కు మళ్ళీ ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ:** ట్రంప్ అనుసరిస్తున్న విధానాలకారణంగా భారతదేశ వ్యాపారులకు రోజుకో సమస్య ఎదురవుతోంది. ఇరాన్‌తో వ్యాపారం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు విధించి వీటిని తక్షణం అమలు చేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడంతో భారత్‌కు చెందిన టీ, బియ్యం, చక్కెర వ్యాపారులు సమస్యల్లో పడ్డారు. ఇప్పటికే భారత్‌పై 50 శాతం సుంకాలు విధించడంవల్ల అమెరికాకు భారత్ తరువాయి 12లో

## కుంభమేళా కంటే ఘనంగా..



28వ తేదీ నుండి 31 వరకు సమ్మక్క– సారలమ్మ మహాజాతర

- ఈ ఏడాది మూడు కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం
- జాతర ఏర్పాట్లకు మొత్తం రూ.250 కోట్లు మంజూరు
- మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్ :

మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరను కుంభమేళా కంటే ఘనంగా నిర్వహించాలని, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయ( సీతక్క) అధికారులను ఆదేశించారు. ఈ నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు 4 రోజుల పాటు జరిగే ఈ జాతరకు దాదాపు మూడు కోట్లమంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చ ర్యలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. మేడారం జాతరకు సంబంధించి మంగళవారం మంత్రులు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సవ్యసాచి ఘోష్, అడిషనల్ డిజిలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు కలెక్టర్ తరువాయి 2లో

### ఇరాన్‌పై సైనిక చర్య

# ఆలోచన మానుకున్న ట్రంప్

**ప్రభుత్వ అనుకూల ప్రదర్శనలు**
**2000 మందిపైగా మరణించారని ధృవీకరణ**
**నేడు ఒక నిరసన ప్రదర్శకుడికి ఉరిశిక్ష**

**వాషింగ్టన్:** ఇరాన్‌లో అల్లర్లు సర్దుమణుతున్న పరిస్థితి కనిపించడంతో ఆ దేశంపై సైనిక చర్య ఆలోచనను తాత్కాలికంగా ట్రంప్ స్తంభింపజేశారు. ప్రభుత్వ వ్యతిరేక అల్లర్లు,హింసాత్మక ఘటనలు తగ్గుముఖం పట్టినప్పటికీ అక్కడక్కడ జరుగుతున్న నిరసనలు మూడోవారంలోకి ప్రవేశించాయి. దేశంలో సోమవారం రాత్రి అనేక నగరాలు,పట్టణాలలో ఎలాంటి అల్లర్లూ లేకుండా ప్రశాంతంగా గడిచిందని ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ అధికారులు ప్రకటించారు. 108 గంటలుగా దేశంలో ఇంటర్నెట్ బ్లాకౌట్ కొనసాగుతున్నప్పటికీ కొన్ని అంతర్జాతీయ ఫోన్‌కాల్స్‌ను మాత్రం పునరుద్ధరించారు. ఈ పరిస్థితులమధ్య అల్లర్లను పూర్తిగా అణచివేసేందుకు బుధవారం (జనవరి 14)నాడు ఎర్ఫాన్ సుల్తానీ అనేక నిరసన ప్రదర్శకుణ్ణి ఇరాన్ ప్రభుత్వం ఉరితీసేందుకు ఏర్పాట్లు చేసింది. అమెరికా తమ దేశంలో జోక్యం చేసుకోవడానికి తాజాగా ఎలాంటి చర్యలు తీసుకున్నాగానీ ఎదుర్కోవడానికి ఇరాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దేశ విదేశీమంత్రి అబ్బాస్ అరాఘ్చి మరోసారి ఉద్ఘాటించారు. గడచిన 16 రోజులుగా జరిగిన హింసాత్మక అల్లర్లలో 2000 మంది పైగా మరణించారని ఇరాన్ భద్రతా అధికారి ఒకరు రాయిటర్ వార్తాసంస్థకు ధృవీకరించారు. వీరిలో 133 మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. దేశంలో భారీసంఖ్యలో మరణాలు సంభవించాయని మొదటిసారి ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్ అంగీకరించారు. ఈ మరణాల వెనుక విదేశీ ఉగ్రవాదులు ఉన్నారని ఇరాన్ అధికారులు అన్నారు. ఐతే అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న హక్కుల సంఘం మాత్రం ప్రభుత్వ అణచివేత చర్యల్లో దాదాపు 6000 మంది మరణించారని, వేలాదిమందిని ప్రభుత్వం అరెస్టు చేసిందని సందేహించింది. ఐతే 600 మంది మరణించారని, వేలాదిమందిని ప్రభుత్వం అరెస్టు చేసిందని పిటిఐ వార్తాసంస్థ ప్రకటించింది. దేశంలో అన్ని ప్రాంతాలలో ప్రభుత్వ అనుకూల ప్రదర్శనలు పెరిగాయి. రాజధాని టెహ్రాన్‌లో వేలాదిమందితో జరిగిన ప్రభుత్వ అనుకూల ప్రదర్శనల్లోదేశాధ్యక్షుడు పెజెష్కియన్, విదేశీమంత్రి అబ్బాస్ ఆరాఘ్చి కూడా భాగస్వామ్యమయ్యారు. ఇరాన్ భవిష్యత్తును ఇరాన్ ప్రజలే నిర్ణయించుకుంటారని, నిర్ణయించేది విదేశాలు కాదని ప్రదర్శకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇరాన్ సర్వాధినేత అయొతొల్లా అలీ ఖమేని ఒక ప్రకటన చేస్తూ, ప్రభుత్వ అనుకూల ప్రదర్శనల ద్వారా ట్రంప్ ఎత్తుగడలకు అడ్డుకట్ట పడిందన్నారు. ఇరాన్‌ను అస్థిరీకరించేందుకు అమెరికా జోక్యం చేసుకుందని విమర్శించారు. ఇరాన్‌లో అశాంతికి అమెరికా దేశామే కారణమ ని, ఇరాన్ ప్రజలకు మద్దతు ఇవ్వాలన్నారు. అంతర్జాతీయ ఫోన్ కాల్స్‌ను పునరుద్ధరించారు. ఈ పరిస్థితుల మధ్య ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టాలన్న ఆలోచనలను ట్రంప్ నిలిపివేశారు. ఇరాన్‌తో వ్యాపారం చేసే దేశాలపై 25 శాతం సుంకాల భారం మోపారు. ఇరాన్‌లో జోక్యం చేసుకునేందుకు అమెరికా చేస్తున్న ప్రయత్నాలను రష్యా ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఫ్రాన్స్,బ్రిటన్,స్పెయిన్ దేశాలు మాత్రం ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పం దించాయి. స్పెయిన్ ప్రభుత్వం ఇరాన్ రాయబారిని పిలిపించి ఆ దేశంలో అల్లర్లు, పరిణామాలపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కాగా అమెరికా ప్రభుత్వం సమాచారం ప్రకారం, ఇరాన్ పైకి ఎలాంటి ప్రకటనలు చేస్తున్నప్పటికీ ప్రైవేటుగా ఆ ప్రభుత్వ ఆలోచనలు భిన్నంగా ఉన్నాయి. రెండు దేశాలమధ్యా సంబంధాలు,చర్చలకు సన్నాహాలు జరుగుతున్నాయి.

# మెర్కోసుర్ ఒప్పందానికి ప్రతిఘటన

## ఫ్రెంచ్ పార్లమెంటు వద్ద వందలమంది రైతుల నిరసన



**పారిస్:** మెర్కోసుర్ ఒప్పంద ఫలితంగా చాలా తక్కువ ధరలకు వ్యవసాయ ఉత్పత్తులు యూరప్‌లోకి దిగుమతయ్యే పరిస్థితులు రావడంతో తీవ్ర ఆందోళన చెందుతున్న ఫ్రాన్స్ రైతులు కొద్ది రోజులుగా తమ నిరసన ఉద్యమాన్ని ఉద్ధృతం చేశారు. వరుసగా రెండోసారి మంగళవారం ఫ్రాన్స్ రైతులు పారిస్‌లో ఫ్రాన్స్‌లో ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ నిర్వహించారు. 350కిపైగా ట్రాక్టర్లతో రైతులు పారిస్ వీధుల్లో ప్రదర్శన జరిపారు. ఫ్రెంచ్ పార్లమెంటు వెలుపల వందలమంది రైతులు నిరసన ప్రదర్శన జరిపారు. జనవరి 20వ తేదీన స్ట్రాట్స్‌బర్గ్‌లోని యూరోపియన్ పార్లమెటు వెలుపల కూడా ప్రదర్శనకు రైతులు సిద్ధమవుతున్నారు. ఇలాంటి సంక్షోభం ఫ్రాన్స్ రైతులకు చరిత్రలో రాలేదని, తాము పూర్తి భద్రత కోరుతున్నామని రైతు ప్రతినిధులు పేర్కొన్నారు.

దక్షిణ అమెరికా నుండి అతి తక్కువ ధరలకు వ్యవసాయ ఉత్పత్తులు ఫ్రాన్స్‌దేశంలోకి దిగుమతి జరిగితే దేశీయ రైతులకు రక్షణ కొరవడుతుందని వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యూరప్‌లో ఫ్రాన్స్ రైతులే అన్ని దేశాలకు వ్యవసాయ ఉత్పత్తులను సమకూర్చే అతిపెద్ద సరఫరా దారులు కావడంతో మెర్కోసర్ ఒప్పందం కారణంగా వారంతా తీవ్ర అభద్రతకు గురవుతున్నారు. ఇకమీదట తమ ఆదాయాలను కోల్పోతామని ఆందోళన చెందుతున్నారు. ఫ్రాన్స్‌లో అతిపెద్దదైన వ్యవసాయ రైతుల సంఘ ఎఫ్ఎన్ఎస్ఇఎ ఈ నిరసన ప్రదర్శనలకు సారథ్యం వహించింది. దీనికిముందుగానే రెండు చిన్న చిన్న రైతు సంఘాలు పారిస్‌లో ఈఫిల్ టవర్ వద్ద ఆకస్మిక నిరసన ప్రదర్శనలు జరిపాయి. కో–ఆర్డినేషన్ రూరలే, ఆర్క్ డే ట్రయోంఫే రైతు సంఘాలు గడచిన గురువారం భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిపాయి. మంగళవారం కూడా ఒక రైతు సంఘం వీధుల్లో నిరసన ప్రదర్శనలు చేస్తుంటే, మరో రైతు సంఘం పార్లమెంటు వద్ద ప్రదర్శనలు జరిపింది. ఫ్రాన్స్ ప్రధాన రైతుసంఘం ఎఫ్ఎన్ఎస్ఇఎ ఉపాధ్యక్షుడు డామియన్ గ్రెఫిన్ మాట్లాడుతూ, ఫ్రాన్స్ రైతులు సంపూర్ణంగా చేస్తున్న ఉత్పత్తులను తిరిగి తక్కువ ధరలకు దిగుమతి చేసుకుంటున్నారని, ప్రస్తుతం ఇక్కడ అమలులో ఉన్న ప్రామాణికతలు ఈ ఒప్పందం ఎంతమాత్రం గౌరవించే పరిస్థితి లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**ఏమిటీ మెర్కోసుర్ ఒప్పందం?**

దక్షిణ అమెరికాతో మెర్కోసుర్ ఒప్పదం చేసుకునే విషయంపై యూరప్ దేశాలు దాదాపు రెండు దశాబ్దాలుపైగా చర్చలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు ఈ ఒప్పందాన్ని యూరప్ దేశాలు ఖరారు చేశాయి. ఈ ఒప్పందం కింద తగ్గించిన సుంకాలవల్ల ఎగుమతిదారులు ప్రయోజనం పొందుతారు. యూరోపియన్ యూనియన్ నుండి మెర్కోసుర్ దేశాలకు 2040 నాటికి ఎగుమతులు 50 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయి. మెర్కోసుర్ నుండి యూరప్‌కు ఎగుమతులు 9 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందుతాయి. ఈ ఒప్పందం కింద ఆర్థిక ప్రయోజనాలతోపాటు అంతర్జాతీయ ప్రయోజనాలను, ఉమ్మడి ప్రయోజనాలను కూడా ఇచ్చిపుచ్చుకుంటాయి.

ప్రస్తుతం అతర్జాతీయస్థాయిలో తీవ్ర అనిశ్చిత పరిస్థితి నెలకుని ఉన్న తరుణంలో ఈ ఒప్పందంపై యూరోపియన్ పార్లమెంటు ఇంకా తన అభిప్రాయాన్ని తీర్మానం ద్వారా కరాఖండీగా చెప్పకపోయినప్పటికీ ఒప్పందం ఆమోదం పొందింది. మూడువారాలక్రితం యూరోపియన్ యూనియన్ ఈ మెర్క్యూసర్ ఒప్పందంపై చర్చలు జరిపింది. బ్రెజిల్,అర్జెంటీనా,పరాగ్వే,ఉరుగ్వేదేశాలు 1991లో చేసుకున్న ఒప్పందం ప్రకారం దక్షిణఅమెరికా వాణిజ్యకూటమి ''మెర్కోసుర్''ను ఏర్పాటు చేసుకుంది. బొలీవియా,వెనిజులాతోపాటుచిలీ,కొలంబియా,ఈక్వెడార్,గుయానా,పనామా,పెరూ,సూరినామ్ దేశాలు కూడా దీనికి అసోసియేట్స్‌గా ఉన్నాయి. మెక్సికో,న్యూజిలాండ్‌లు పరిశీలక దేశాలుగా ఉన్నాయి. 2016లో ఈ మెర్కోసుర్ నుండి వెనిజులా వైదొలగింది. ప్రధానగా లాటిన్ అమెరికాకు ఒక ప్రాంతీయ మార్కెట్‌ను ఏర్పాటు చేయడం కోసం 1960లో ఒక స్వేచ్ఛా వాణిజ్య సంస్థగా ఈ మెర్కోసుర్ ఆవిర్భవించింది. దక్షిణ అమెరికాలో ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు 2023లో బ్రెజిల్ అధ్యక్షుడు లులా డసిల్వా మెర్కోసుర్–యూరోపియన్ యూనియన్ మధ్య ఒప్పందంకోసం కొత్త ఒత్తిడి తెచ్చారు.

ఫ్రాన్స్ వ్యతిరేకించినప్పటికీ గడచిన శుక్రవారం (జనవరి 9) యూరోపియన్ దేశాలు ఈ ఒప్పందాన్ని అంగీకరించి ఆమోదించాయి. ఫ్రాన్స్‌లో రైతులు,ప్రతిపక్షాలు ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకురావడంతో ఫ్రెంచ్ ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించింది. యూరోపియన్ పార్లమెంటు వెలుపల కూడా ఈ నెల ఇరవయ్యో తేదీన కూడా రైతులు నిరసన ప్రదర్శనకు సిద్ధపడుతున్నారు.

## రాబోతున్నాయ్

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాల మేరకు రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు వెంటనే నిధులను వినియోగించుకునేలా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం అన్ని జిల్లాలకు మెమో జారీ చేస్తూ, నిధుల వినియోగంలో డిజిటల్ ప్రక్రియను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించింది. 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం ప్రతి గ్రామ పంచాయతీ ప్రత్యేక బ్యాంకు ఖాతాను నిర్వహించాల్సి ఉంటుంది. ఆ ఖాతా ను పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పిఎఫ్ఎంఎస్) పోర్టల్‌లో నమోదు చేసి యూనిక్ ఏజెన్సీ కోడ్ పొందాలి. అదే విధంగా ఈ గ్రామ్‌స్వరాజ్ పోర్టల్‌లో కూడా బ్యాంకు ఖాతా వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. నిధుల వినియోగానికి సంబంధించి మేకర్, చెకర్‌లుగా వ్యవహరించే వారి డిజిటల్ సంతకాలను ఈ-గ్రామ్ స్వరాజ్‌లో నమోదు చేసి, సంబంధిత ఎంపిడిఒ ద్వారా ఆమోదం పొందాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీల్లో ఉపసర్పంచ్ మేకర్‌గా, సర్పంచ్ చెకర్‌గా వ్యవహరిస్తారని ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఈ ప్రక్రియకు క్లాస్ – 3 డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్లు తప్పనిసరి కాగా, సైనింగ్, ఎన్‌క్రిప్షన్ సౌకర్యంతో పాటు యుఎస్‌బి టోకెన్ ఉండాలని ఆదేశాల్లో స్పష్టం చేశారు. ఈ మొత్తం ప్రక్రియ పూర్తయిన తర్వాతే 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకునే అవకాశం ఉంటుందని పంచాయతీరాజ్ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో అన్ని జిల్లా పంచాయతీ అధికారులు అవసరమైన డిజిటల్ సంతకాలను జిఇఎం పోర్టల్, ఈ-ప్రొక్యూర్‌మెంట్ లేదా ఇతర టెండర్ విధానాల ద్వారా వెంటనే సేకరించి, నమోదు ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసి నిధుల వినియోగానికి సిద్ధం కావాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ శృతి ఓజా ఆదేశాలు జారీ చేశారు.

## మంది ఓటర్లు

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా 177 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు ఉండగా, వీటిలోని 2,996 వార్డుల ఓటర్ల జాబితాను ఎస్‌ఈసి ఫైనల్ చేసింది. అత్యధిక ఓటర్లు ఉన్న కార్పొరేషన్‌గా నిజామాబాద్ నిలిచింది. అక్కడ 3,48,051 మంది ఓటర్లు ఉన్నారు. ఇక కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,774 మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. మున్సిపాలిటీ స్థాయిలో చూస్తే ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా, అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలక శాఖ కసరత్తును ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు అధికారులు చెప్పారు. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు సన్నాహాలు పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

*మంగళవారం టిపోల్ యాప్, వెబ్‌సైట్‌లో పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేశారు.
*ఈనెల 16న ఫోటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా, వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాల పూర్తి వివరాల వెల్లడించనున్నారు.
*రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఈనెల 20న మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.
*ప్రస్తుతం అధికారులు జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్ల వారీగా రిజర్వేషన్లను ఖరారు చేసే పనిలో నిమగ్నమయ్యారు.
*ఈ ప్రక్రియ ముగియగానే ఎన్నికల షెడ్యూల్ వెలువడనుంది.
*ఓటర్లు ఓటు వివరాలను సరిచూసుకోవాలనుకుంటే, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ లేదా టీపోల్ యాప్‌ను సందర్శించవచ్చు.

## కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా జాతీయ విత్తన ముసాయిదా బిల్లు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** అమెరికాలో ఉండే విత్తన కంపెనీలు అక్కడే టెస్ట్ చేసుకొని అక్కడి నుంచే సర్టిఫికెట్ తెచ్చుకుని, ఇక్కడి రైతులకు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు. ఇటీవల తీసుకొచ్చిన జాతీయ విత్తన ముసాయిదా బిల్లు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉందని, ఈ బిల్లును వచ్చే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కేంద్రం ప్రవేశపెట్టనుందన్నారు. హైదరాబాద్‌లోని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోదండరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పత్తిసాగు విస్తీర్ణం బాగా పెరిగిందన్నారు. రైతులు గ్లైపోసైట్ కలుపు మందు లు ఎక్కువ వినియోగిస్తున్నారని, ఈ మందును ఎక్కువ చల్లడంతో మట్టి విషతుల్యమై, దీనిని ఎవరైన పట్టుకుంటే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. మల్టీ నేషనల్ కంపెనీకి చెందిన హెచ్‌టి బిటి పత్తి విత్తనాన్ని కేంద్ర ప్రభుత్వం నిషేధించిందని తెలిపారు. జెన్యూ మార్పిడి విత్తనాలు విస్తారంగా అమ్ముకోవాలని, అప్పట్లో మల్టీ నేషనల్ కంపెనీలు ప్రయత్నించాయని గుర్తుచేశారు. 2006లో తెలంగాణలో వంకాయ మీద జెన్యు మార్పిడి అమ్మడానికి ప్రయత్నించాయని, ఆ కంపెనీలు రైతులను ఎసి బస్‌లలో తీసుకుపోయి, వారికి అనుకూలంగా మాట్లాడించుకున్నారని ఆరోపించారు. జెన్యుమార్పిడిని విక్రయించడాన్ని తామంతా అడ్డుకున్నామన్నారు. హెచ్‌టిబిటి విత్తనాలు కలుపు మందు, గ్లైపోసైట్ మందుతో కలుపు చనిపోతుందని తెలిపారు.

### దేశం సరైన దిశ, వేగంతోనే...

# వీక్షిత్ భారత్ లక్ష్యాన్ని సాధిస్తుంది

**చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఉద్ఘాటన**

**న్యూఢిల్లీ :** దేశం సరైన దిశ, వేగంతో 'వీక్షిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) లక్ష్యాన్ని సాధిస్తుందని, ఈ విలువలు దేశాలను, వ్యక్తులను ఒకేలా నడిపిస్తాయని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ నొక్కి చెప్పారు. మంగళవారం ఆయన ఢిల్లీ కంటోన్మెంట్‌లోని నేషనల్ కాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి)గణతంత్ర దినోత్సవ శిబిరంలో కాడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. సాయుధ బలగాలను ఆయన అత్యంత గొప్ప వృత్తులలో ఒకటి అని సిడిఎస్ అభివర్ణించారు. యువత దేశానికి సేవ చేయాలని ఆయన కోరారు. 'మీ మార్గం, గమ్యం సమలేఖనం కావాలని నేను చెప్పినప్పుడు మీరు సరైన గమ్యాన్ని చేరుకోవడానికి, మీరు సరైన గమ్యాన్ని సాధించడానికి ఈరోజు మనం చేయాల్సిన ఎంపిక ఇది. మీ గమ్యాన్ని సాధించడానికి మీరు తీసుకునే ప్రత్యేక ఎంపికలో జాతీయత అంశం కూడా ఇమిడి ఉండాలి' అని జనరల్ చౌహాన్ చెప్పారు. ఈ దేశ యువత 'వికసిత్ భారత్' మార్గానికి సారధ్యం వహించాలని చౌహాన్ కోరారు. ఆయన తన ప్రసంగంలో వేగం ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. 'ఇది మీరు మాత్రమే కాదు, దేశం చాలా క్లిష్టమైన జంక్షన్ ఉన్నదని నేనూ నమ్ముతున్నాను. మనం కూడా ఒక గమ్యాన్ని కోరుకుంటున్నాం. 2047 సంవత్సరం నాటికి మనం అభివృద్ధి చెందిన దేశంగా సశక్త్ (సామర్థ్యం), సురక్షిత, సమృద్ధి (సంపన్న) దేశంగా మారాలని కోరుకుంటున్నాం. 2047లో వీక్షిత్ భారత్ ఇది మన అమృత కాలం (స్వర్ణయుగం) అని నేను నమ్ముతున్నాను. మనం ఒక దేశంగా మన గమ్యాన్ని సాధిస్తాం ప్రేరణ పొంది దేశం కోసం ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్న యువత సహాయంతోనే ఇది సాధించగలుగుతాం, 2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి మనకు చాలా తక్కువ సమయం ఉంది' అని ఆయన అన్నారు. తన సొంత కెరీర్ మార్గాన్ని గుర్తుచేసుకున్న జనరల్ అనిల్ చౌహాన్ మాట్లాడుతూ 'దాదాపు 5 దశాబ్దాల క్రితం నేను ఈ ఎంపిక చేసుకున్నాను. సాయుధ దళాలలో చేరాను. మీకు అదే చెప్పడానికి నేను ఇక్కడ ఉన్నాను. ఇది ఒక వృత్తి. అది ఈ దేశ ప్రజల గౌరవాన్ని పొందుతుంది. ఈ వృత్తి యువత ఉన్నత తరగతిలో చేరడానికి దోహదపడుతుంది' అని అనిల్ చౌహాన్ చెప్పారు.యంతోనే ఇది సాధించగలుగుతాం, 2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి మనకు చాలా తక్కువ సమయం ఉంది' అని ఆయన అన్నారు. తన సొంత కెరీర్ మార్గాన్ని గుర్తుచేసుకున్న జనరల్ అనిల్ చౌహాన్ మాట్లాడుతూ దాదాపు 5 దశాబ్దాల క్రితం నేను ఈ ఎంపిక చేసుకున్నాను. సాయుధ దళాలలో చేరాను. మీకు అదే చెప్పడానికి నేను ఇక్కడ ఉన్నాను. ఇది ఒక వృత్తి. అది ఈ దేశ ప్రజల గౌరవాన్ని

## గత ఏడాది లక్ష వీసాలు రద్దు చేసిన అమెరికా

**న్యూయార్క్:** గత ఏడాది అమెరికా వివిధ దేశాలకు చెందిన 1,00,000 వీసాలను రద్దుచేసింది. వీటిల్లో 8,000 మంది విద్యార్థుల వీసా పర్మిట్లు కూడా ఉన్నాయి. అమెరికాలో నేరాలను నియంత్రించడానికి వలస ప్రజలపై విస్తారంగా చేపట్టిన అణచివేత చర్యల్లో బాగంగా ఈ వీసాలను రద్దు చేశారు. ''మేం ఈ చర్యలు కొనసాగిస్తాం, అమెరికాను సురక్షితంగా ఉంచుకోవడంకోసం ఈ చర్యలు తప్పవు'' అని విదేశీమంత్రిత్వశాఖ మంగళవారం సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది. ''విదేశీమంత్రిత్వశాఖ ఇప్పు డు 8,000 మంది విద్యార్థి వీసాలతోపాటు 1,00,000 వీసాలను రద్దుచేసింది, వీటిల్లో ఇంకా మరో 2,500 స్పెషలైజ్డ్ వీసాలు కూడా ఉన్నాయి, నేర కార్యకలాపాలలో ఉండి అమెరికా చట్టాలను ఎదుర్కొంటున్నవారు ఉన్నారని అమెరికా విదేశీవిభాగం ముఖ్య అధికార ఉప ప్రతినిధి టామ్మీ పిగ్గోట్ చెప్పారు. ఒక్క సంవత్సరం కూడా పూర్తికాకముందే ట్రంప్ యంత్రాంగం లక్ష వీసాలను రద్దుచేసిందన్నారు. వేలాది మంది విదేశీ జాతీయులు అనేక నేరాల్లో నిందితులుగా ఉన్నారు, వారందరి వీసాలన్నీ రద్దయ్యాయని పిగ్గోట్ చెప్పారు. వీరంతా దొంగతనాలు చేసినవారు, మాదక ద్రవ్యాలు, మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడినవారి వీసాలను కూడా రద్దుచేశామన్నారు. 2024లో కేవలం 40,000 వీసాలు మాత్రమే ఈ విధంగా విదేశీ మంత్రిత్వశాఖ రద్దు చేయగా, 2025లో ఈ సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా ఉందని ఫాక్స్ న్యూస్ నివేదిక వెల్లడించింది.



## రంగురంగుల పతంగులు

(మొదటి పేజీ తరువాయి)

ఎగురవేస్తున్న రంగురంగుల పతంగులు ఆకాశాన్ని మురిపిస్తున్నాయని పేర్కొన్నారు. తన చిన్నతనంలో పతంగులు ఎగురవేసిన మధుర జ్ఞాపకాలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రాష్ట్రాల మిఠాయిల స్టాళ్లను మంత్రి జూపల్లి సందర్శించి, రుచులను ఆస్వాదించారు. స్వీట్ ఫెస్టివల్ లో భాగంగా జాతీయ, అంతర్జాతీయ మిఠాయిలు, తెలంగాణ పిండి వంటలతో కూడిన 60 స్టాళ్లు అందుబాటులో ఉన్నాయి. 120 హ్యాండ్లూమ్, హ్యాండీ క్రాఫ్ట్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లైయర్స్, 15 రాష్ట్రాల నుంచి 55 దేశవాళీ కైట్‌క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు. ఫెస్టివల్‌లో వీక్షకులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారు. ఈనెల 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ జరగనుంది. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి క్రాంతి వల్లూరి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహ రెడ్డి, హెరిటేజ్ డైరెక్టర్ అర్జున్ రావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయం చేయడం తో పాటు తెలంగాణ రైతాంగం భాగస్వామ్యం తో ఈ రికార్డును సాధించిందని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధాన్య సంపదకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పర్వదినం జరుపుకుంటున్న తెలంగాణా రాష్ట్ర రై తాంగానికి, రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా పర్వదినాన్ని పురస్కరించుకుని రంగవల్లులు అద్దుతున్న మహిళా మణులకు ఉత్తమ్ కుమార్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ రంగం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనుకూల విధానాలకు ధాన్యం కొనుగోలు అద్దం పడుతుందన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 32.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం కాగా, 38.37 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని వివరించారు. తెలంగాణా రాష్ట్రంలో సాధించిన దిగుబడికి గాను రాష్ట్ర వ్యాప్తంగా 13.97 లక్షల మంది రైతులకు మద్దతు ధర అందించమన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ 500ల బోనస్‌ను సన్నాలు పండించిన రైతాంగాం ఖాతాలలో జమ చేశామని, ఇప్పటి వరకు రూ 1,425 కోట్లు చెల్లించినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి అయిన నేపథ్యంలో కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం ఒక సవాల్ గా స్వీకరించి 8,448 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని, అధికార యంత్రాంగాన్ని క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని ఉత్తమ్ తెలిపారు.

## కుంభమేళ కంటే ఘనంగా..

(మొదటి పేజీ తరువాయి)

దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. మేడారం మహాజాతర విజయవంతం చేయడం ప్రతి అధికారి బాధ్యతగా తీసుకుని చిన్న లోపం కూడ లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈ ఏడాది 3కోట్ల మంది భక్తులు హాజరైయ్యే అవకాశం ఉండడంతో రూ.150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో విఐపిలు–సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

**రూ.251 కోట్లుతో మేడారంలో జాతర ఏర్పాట్లు, పునరుద్ధరణ పనులు :మంత్రి సీతక్క**

మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడు తూ, ఈ సారి జాతర ఏర్పాట్లకు రూ.150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యతనిస్తున్నమన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.

**జాతర ఏర్పాట్లపై ప్రతి రోజు నివేదిక అందజేయాలి : సిఎస్**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకు గాను డ్రోన్‌లను ఉపయోగించుకోవాలని సూచించారు.. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్‌ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణ రావులు ఆవిష్కరించారు.

## ధాన్యం మాయం

(మొదటి పేజీ తరువాయి)

మళ్లింపు, కొరత, దుర్వినియోగానికి పాల్పడినట్లు వెలుగులోకి వచ్చిందన్నారు. మిగతా 5 మిల్లులకు నోటీసులు జారీ చేసి పర్యవేక్షణలో ఉంచామన్నారు. తనిఖీల్లో 1.90 లక్షల క్వింటాళ్లకు పైగా ప్రభుత్వ ధాన్యంతో పాటు 1.72 లక్షల బ్యాగుల సిఎంఆర్ స్టాక్ మాయమైనట్లు గుర్తించగా, దీని విలువ రూ. 60 కోట్లకు మించి ఉంటుందని అంచనా వేశారు. నారాయణపేట జిల్లాలో రెండు రైస్ మిల్లుల్లో రూ.15.91 కోట్ల విలువైన పాడీ కొరత, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో రూ.19.73 కోట్ల మేర స్టాక్ మాయం, సూర్యాపేట జిల్లాలో రూ.19.32 కోట్ల విలువైన ప్రభుత్వ పాడీ మళ్లింపు, పెద్దపల్లి జిల్లాలో రూ.11.38 కోట్ల విలువైన బియ్యం కొరత, మహబూబాబాద్ జిల్లాలో రూ.4.86 కోట్ల మళ్లింపు, రంగారెడ్డి జిల్లాలో రూ. 0.88 కోట్ల విలువైన సిఎంఆర్ స్టాక్ అక్రమాలు వెలుగు చూశాయి.

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామానికి చెందిన జనకిరామ ఇండస్ట్రీస్ రైస్ మిల్లును సివిల్ సప్లయ్స్ శాఖ షోకాజ్ నోటీసుతో మూసివేశారు. ఇదివరకే ఇదే తరహా అక్రమాలకు పాల్పడిన మంథని మారుతి ఇండస్ట్రీస్ కేసులో క్రిమినల్ చర్యలు పూర్తయ్యాయి.

**కేసులు.. లైసెన్సుల రద్దుకు సిఫారసు..**

అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు విజిలెన్స్ తెలిపింది. ప్రభుత్వ నష్టాల రికవరీ, లైసెన్సుల రద్దు, బ్లాక్‌లిస్టింగ్, చట్టపరమైన చర్యల కోసం అన్ని ప్రభావిత జిల్లాల్లో సివిల్ సప్లయ్స్ శాఖకు రిక్విజిషన్లు పంపించారు. పేదల కోసం ఉద్దేశించిన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ఆహార ధాన్యాలపై ఎలాంటి అక్రమాలను సహించబోమని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ స్పష్టం చేసింది. జీరో టాలరెన్స్ పాలసీతో మరిన్ని తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించింది. ప్రభుత్వ నిధులు, వనరుల దుర్వినియోగంపై సమాచారం ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్ 14432 కు తెలియజేయాలని విజిలెన్స్ శాఖ ప్రజలను కోరింది.

## గర్హనీయం

(మొదటి పేజీ తరువాయి)

ఓ ప్రకటనలో ఆయన స్పష్టం చేశారు. స్వీయ నియంత్రణ, సమాజం పట్ల బాధ్యతగా ప్రవర్తించడం చేతగాకపోతే మీ భావ ప్రకటనా స్వేచ్ఛను మరొకరు నియంత్రించకుండా మీకు మీరే ఆ బాధ్యతల నుంచి తప్పుకుంటే మంచిదని ఆయన సూచించారు. 'తమ బాధ్యతను అత్యంత సమర్థవంతంగా నిర్వహించే యువ అధికారిణిల పట్ల అసభ్యంగా, బాధ్యతా రహితంగా భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో అమర్యాదగా, వారి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేవిధంగా రాయడం, మాట్లాడడం అత్యం త గర్హనీయం. పురుషాధిక్యత భావజాలంతో కూడిన ప్రమాదకరమైన దుశ్చర్య' అని తప్పుబట్టారు.

## 18న సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ

# బహిరంగ సభ ప్రదర్శకులకు సూచనలు

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఖమ్మంలో ఈనెల 18న మధ్యాహ్నం 3 గంటలకు ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభకు సంబంధించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన సూచనలు ఈవిధంగా ఉన్నాయి.

1. ప్రదర్శన కచ్చితంగా మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుంది.
2. బహిరంగ సభ మధ్యాహ్నం 3 గంటలకు కళాశాల మైదానంలో ప్రారంభమవుతుంది.
3. అంతకు ముందే కళా రూపాల ప్రదర్శన ప్రారంభమవుతుంది.
4. జనసేవాదళ్ (ఖాకి ప్యాంట్, రెడ్ షర్ట్, రెడ్ టోపీ, షూస్) వాలంటీర్ల కవాతు పెవిలియన్ మైదానం నుంచి ప్రారంభమవుతుంది.
5. పాలేరు, ఎఫ్‌సిఐ బైపాస్ ద్వారా వచ్చే వాహనాల ద్వారా దిగిన వారు నయాబజార్ కళాశాల వద్ద నుండి ప్రదర్శనగా బహిరంగ సభా స్థలికి చేరుకోవాలి.
6. రెండవ ప్రదర్శన వైరా రోడ్డులోని శ్రీశ్రీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమవుతుంది. వైరా రోడ్డు ద్వారా వచ్చే వాహనాల వారు ఈ ప్రదర్శన ద్వారా సభా స్థలికి చేరుకోవాలి.
7. తెలంగాణ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జనసేవాదళ్ వాలంటీర్లు జనవరి 18న ఉదయం 11 గంటలకు పెవిలియన్ మైదానంకు చేరుకోవాలి.
8. రైళ్ల ద్వారా వచ్చేవారందరూ నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమయ్యే ప్రదర్శనలో పాల్గొనాలి. ఉమ్మడి నల్గొండ, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, హైదరాబాద్ జిల్లాలు, ఖమ్మం జిల్లా పాలేరు నియోజక వర్గం నుంచి వాహనాల్లో వచ్చిన ప్రజలు నయాబజార్ కళాశాల మైదానంకు చేరుకుని అక్కడి ప్రదర్శనలో పాల్గొనాలి.
9. మొదటి ప్రదర్శనకు సిపిఐ ఏపి రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటి నర్సింహా, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేతృత్వం వహిస్తారు.
10. శ్రీశ్రీ విగ్రహం నుండి ప్రారంభమయ్యే ప్రదర్శనకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వైరా, సత్తుపల్లి, మధిర నియోజక వర్గాలు, ఆంధ్రప్రదేశ్ నుండి వాహనాల్లో వచ్చే వారందరూ శ్రీశ్రీ విగ్రహం వద్దకు చేరుకోవాలి.
11. ఈ ప్రదర్శనకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డిలు నేతృత్వం వహిస్తారు. ఈ ప్రదర్శనలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర సమితి సభ్యులతో పాటు భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొనాలి.
12. వాహనాలు కార్యకర్తలను దింపిన తర్వాత మొదటి ప్రదర్శనకు సంబంధించిన వాహనాలు పెద్ద తండా వద్ద, వైరా వైపు నుంచి వచ్చే వాహనాలు ఎస్ఆర్ గార్డెన్స్ వద్ద, ఖాళీ స్థలాల్లో పార్కింగ్ చేయాలి.
13. తెలంగాణ జిల్లాల నుంచి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చే కళాకారులు, డప్పు దళాలు, కోలాటం, ఇతర కళాకారులు జనవరి 18న మధ్యాహ్నం పెవిలియన్ మైదానంకు చేరుకోవాలి. జనసేవాదళ్ ప్రదర్శన తర్వాత కళాకారుల ప్రదర్శన ఉంటుంది.

### కవిత కాంగ్రెస్‌లో చేరతారన్న

# ప్రచారం అవాస్తవం

### టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మాజీ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరతారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్‌కు గతం తప్ప భవిష్యత్ లేదని, బిజెపికి రాష్ట్రంలో సత్తా చూపే స్థితి అంత కన్న లేదని ఆయన పేర్కొన్నారు. మంగళవారం మహేశ్ కుమార్ మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ కె.కవిత వ్యాఖ్యాలకు బిఆర్‌ఎస్ నేతల నుంచి సమాధానమే లేదని దీంతో ప్రజలంతా పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు నమ్ముతున్నారని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. బిజెపి హిందూ సెంటిమెంట్ తో ఎన్నిసార్లు ప్రజలను మద్దతు పొందేందుకు దేవుళ్లను రాజకీయాల్లోకి లాగి లబ్ది పొందాలని చూస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో 90 శాతం హిందువులేనని తామంతా దేవుళ్లను పూజిస్తామని, దేవుళ్లను దేవుళ్ళగానే చూడాలని కానీ బిజెపి భగవంతుడిని రాజకీయాల్లోకి లాగి ఓటు బ్యాంకు పెంచుకునేందుకు యత్నిస్తోందన్నారు. తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అవసరాలకు తగ్గట్లు పాలన కొనసాగిస్తోందని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో అమలు చేయడం లేదని గుర్తు చేశారు. మంత్రుల శాఖల విషయంలో ముఖ్యమంత్రి జోక్యం లేదన్నారు. మొదటిసారి హైదరాబాద్ బయట కాబినెట్ సమావేశం పెట్టడం శుభ పరిణామమని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలను తీసెయ్యాలన్న ఆలోచన లేదని, అయితే బిఆర్‌ఎస్ హాయంలో జిల్లాల విభజన పూర్తిగా అశాస్త్రీయంగా జరిగిందని, దీంతో కమిటీ వేసి శాస్త్రీయంగా మార్పులు చేర్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావిస్తున్నారని మహేశ్ కుమార్ చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో రెబల్స్ లేకుండా చర్యలు తీసుకుంటామని, పార్టీ మారిన నియోజక వర్గాల్లో పార్టీ నాయకులకు ఇబ్బంది లేకుండా చూస్తామని వెల్లడించారు.

### ప్రజల దృష్టిని మరల్చడానికి

# ప్రభుత్వం డ్రామాలు

### బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పాలనా వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరచూ అటెన్షన్ డైవర్షన్ డ్రామాలు ఆడుతోందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు మండిపడ్డారు. అధికార పక్షానికి సన్నిహితంగా ఉండే ఒక టివి ఛానెల్ ఒక మంత్రిపై వేసిన వార్తా కథనాన్ని కేవలం ఉటంకించినందుకు అనేక ఇతర ఛానెళ్లు, డిజిటల్ మీడియా హ్యాండిళ్లపై దర్యాప్తు చేసేందుకు ఏకంగా సిట్‌ను ఏర్పాటు చేయడం విడ్డూరమని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిజంగానే ప్రత్యేక దర్యాప్తు చేయాల్సి వస్తే కాంగ్రెస్ పార్టీ అన్యాయాలు, అక్రమాలపైన చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎఐసిసి కార్యదర్శి , రేవంత్ సన్నిహితుడు సంపత్ కుమార్ ఒక నేషనల్ హైవే కాంట్రాక్టర్‌ను మారణాయుధాలతో బెదిరించి రూ. 8 కోట్లు డిమాండ్ చేసినా ఎటువంటి చర్యలు లేవని ఆరోపించారు.

### ఎగరాలి ఎగరాలి మన ఎర్రజెండా – ఎదురుబెదురూ లేక..

# చలో ఖమ్మం

## 2026 జనవరి 18

## సిపిఐ శతవార్షికోత్సవ సభకు

# జాతీయోద్యమంలోంచి ప్రభవించిన ఆంధ్రా సిపిఐ

భారత కమ్యూనిస్టు పార్టీలో ఆంధ్రా యూనిట్ ఆదినుంచీ ముఖ్యమైన భాగంగా ఉంది. 19వ శతాబ్దం చివరి దశాబ్దాల్లో సామాజిక – మత సంస్కరణ ఉద్యమాలు, రెండోవైపున జాతీయోద్యమం ఆంధ్ర ప్రాంతంలో బలంగా సాగాయి. అప్పటికి ఆంధ్ర రాష్ట్రం లేదు. ఆంధ్ర ప్రాంతం బ్రిటీషు వారి ఏలుబడిలోని మద్రాసు స్టేట్‌లో భాగంగా ఉండేది. ఆంధ్ర ప్రజలకు విజయవాడ రాజకీయ, సాంస్కృతిక కేంద్రం. మద్రాసు ప్రెసిడెన్సీలో సింగారవేలు చెట్టియార్ కమ్యూనిస్టు భావజాలం వ్యాప్తిచేశారు. 1925 డిసెంబరులో కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భావ సభకు అధ్యక్షుడు వారే. ఆయన 1923లో 'లేబర్ కిసాన్ గెజిట్' పత్రిక ప్రారంభించారు. భారతదేశంలో తొలిసారి మేడే జరిపిందీ, ఎర్రజెండా ఎగురవేసిందీ ఆయనే. ఆ తర్వాత దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసేందుకు అమీర్ హైదర్‌ఖాన్ మద్రాసు వచ్చారు. ఆయన అక్కడ విద్యార్థులుగా ఉన్న కంభంపాటి సత్యనారాయణ (సీనియర్), పుచ్చలపల్లి సుందరయ్యలను కలుసుకున్నారు. ఆంధ్రలో సిపిఐ వ్యవస్థాపక సభ్యుల్లో వారున్నారు. 1932లో వారు ''యంగ్ వర్కర్స్ లీగ్'' ఏర్పాటు చేశారు. అమీర్ హైదర్‌ఖాన్ అరెస్టు అయినారు. 1934లో లీగ్ నిషేధానికి గురైంది.

1920, 1930 దశాబ్దాల్లో ఆంధ్రలో అక్టోబర్ సోషలిస్టు విప్లవ ప్రభావం ప్రవేశించింది. 1932లో జి.వి.కృష్ణారావు లెనిన్‌పై ఆంగ్లంలో పుస్తకం ప్రచురించారు. 1930వ దశకంలో ఆంధ్ర ప్రాంతంలో వామపక్ష భావజాలంతో ఏర్పడిన పలు సంస్థల్లో ముఖ్యమైనది సిపిఐ ఆంధ్రశాఖ. సహాయ నిరాకరణోద్యమం, శాసనోల్లంఘన ఉద్యమం, బెనారస్ యూనివర్సిటీలో చదువుకుంటున్న తెలుగు విద్యార్థులు, విప్లవ టెర్రరిజం నుంచి ఉత్తేజం పొందినవారు, అక్టోబర్ విప్లవానికి ఆకర్షితులైనవారు, జైళ్ల నుంచి విడుదలైన యువకులు – ఇలా వివిధ స్రవంతుల నుంచి కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చారు. వారిని సమీకరించేందుకు సుందరయ్య చొరవ తీసుకున్నారు. ఆంధ్రలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపకులు ప్రధానంగా జాతీయోద్యమం నుంచి వచ్చారు. సుందరయ్య, కంభంపాటి (సీనియర్), పుత్సల సత్యనారాయణ, తుమ్మల వెంకట్రామయ్య, మద్దుకూరి చంద్రశేఖరరావు, చలసాని వాసుదేవరావు, డాక్టర్ చెలికాని రామారావు, ఉప్పల లక్ష్మీనారాయణ, ప్రతాప రామసుబ్బయ్య, పెండ్యాల లోకనాథం, పందిరి మల్లిఖాస్తునరావు ప్రముఖులు. బెనారస్ యూనివర్సిటీ నుంచి కమ్యూనిస్టులుగా తిరిగి వచ్చిన వారిలో ప్రముఖులు పోలేపెద్ది నరసింహమూర్తి (1934లో ఆంధ్రలో సిపిఐ కన్వీనర్, కార్యదర్శి), చంద్ర రాజేశ్వరరావు, జొన్నలగడ్డ రామలింగయ్య, పి.వి. రాఘవయ్య, కాట్రగడ్డ నారాయణరావు, పులుపుల వెంకటశివయ్య, నందూరి ప్రసాదరావు వగైరా. ఆంధ్రలో గదర్‌పార్టీ నుంచి కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చిన ముఖ్యుడు దరిశి చెంచయ్య. ఆంధ్రలోని వివిధ జిల్లాల్లో మార్క్సిజంతో ప్రభావితులైన యువకులు 1934 సెప్టెంబర్‌లో విజయవాడలో సమావేశమై 7గురితో ఆంధ్ర ప్రాంతానికి సిపిఐ ప్రొవిన్షియల్ కమిటీ ఏర్పాటు చేసుకున్నారు.

ఆంధ్రలో కమ్యూనిస్టు భావజాల వ్యాప్తిలో సాహిత్యరంగం, మార్క్సిస్టు సాహిత్యం ప్రచురించిన ప్రచురణాలయాలు ముఖ్యమైన పాత్ర పోషించాయి. కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఏర్పాటు చేయటం కూడా ముఖ్యఘటన. సిపిఐ సభ్యత్వం లభించటం మహాకష్టంగా ఉన్న ఆ రోజుల్లో అప్పటికి సభ్యుల సంఖ్య 100కి చేరినట్లు 1935 సెప్టెంబర్‌లో సుందరయ్య కేంద్ర కమిటీకి తెలిపారు.

సిపిఐ తొలి ఆంధ్రా ప్రొవిన్షియల్ మహాసభ 1936 జనవరి 29న కాకినాడలో జరిగింది. కేంద్ర కమిటీ ఎస్.వి.ఘాటేను పంపింది. సుందరయ్య కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. అప్పుడు ఆంధ్రలో 450 మంది జమీందారులున్నారు. జమీందారీ ప్రాంతాలు, రైత్వారీ ప్రాంతాలు రెండింటిలోనూ రైతుల్ని ఆర్గనైజ్ చేయటానికి, పోరాటాల నిర్వహణకు కమ్యూనిస్టులు గట్టిగా ప్రయత్నించారు. ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ప్రసిద్ధమైనది 1937లో నిర్వహించిన కొత్తపట్నం (ఇప్పుడు ప్రకాశం జిల్లా) వేసవి రాజకీయ పాఠశాల. బాట్లీవాలా, ఎస్.ఎ.డాంగే, సజ్జాద్ జహీర్, సహజానంద, దినకర్‌మెహతా, ఇందూలాల్ యాగ్నిక్, జయప్రకాశ్, ఆచార్య పద్వర్ధన్ అధ్యాపకులుగా హాజరైనారు. 180 మంది విద్యార్థులుగా పాల్గొన్నారు. 15 రోజుల తర్వాత మద్రాసు ప్రెసిడెన్సీ తాత్కాలిక ప్రభుత్వం 1937 మే 18న దాన్ని నిషేధించింది. లాఠీచార్జి చేసి విద్యార్థుల్ని చెదరగొట్టారు. 1938 మే నెలలో మంతెనవారిపాలెంలో జరిగిన పాఠశాల కూడా కమ్యూనిస్టు బీజాలు బలంగా నాటింది.

పార్టీ రెండవ మహాసభ 1938 జూన్‌లో విజయవాడలో జరిగింది. కేంద్ర కమిటీ నుంచి పి.సి.జోషీ హాజరైనారు. సుందరయ్య కార్యదర్శిగా, ఏడుగురితో – రాజేశ్వరరావు, మద్దుకూరి, వాసుదేవరావు, అల్లూరి సత్యనారాయణరాజు, పి.నరసింహమూర్తి, కె.శేషయ్య, పి.వి. శివయ్యలతో కమిటీ ఎన్నుకోబడింది.

1937 జులై 3 నుంచి 1938 మార్చి 27 వరకు కొమ్మారెడ్డి సత్యనారాయణ, చలసాని వాసుదేవరావు నాయకత్వంలో ఇచ్ఛాపురం (శ్రీకాకుళం) నుంచి మద్రాసు అసెంబ్లీకి నిర్వహించిన రైతాంగ పాదయాత్ర చరిత్రాత్మకమైంది. 1664 మైళ్ల పాదయాత్రలో కమ్యూనిస్టులు ప్రముఖపాత్ర వహించారు. రెండవ మహాసభ తర్వాత కాళీపట్నం, మునగాల, చల్లపల్లి, మందస, ముక్త్యాల, వెంకటగిరి జమీందారీల్లో రైతాంగ పోరాటాలు నిర్వహించింది.

1943 జులైలో విజయవాడలో పార్టీ మహాసభనాటికి సభ్యత్వం 3,250కి చేరింది. 650 మంది హోల్‌టైం క్యాడర్లు పనిచేస్తున్నారు. ఈ మహాసభ చంద్ర రాజేశ్వరరావును కార్యదర్శిగా ఎన్నుకుంది.

ఈ మహాసభ తర్వాత పార్టీ సాధించిన గొప్ప సాఫల్యం 1944 మార్చిలో అఖిలభారత రైతుసంఘం 8వ మహాసభను విజయవాడలో విజయవంతంగా నిర్వహించటం, లక్ష మంది రైతులతో బహిరంగ సభ నిర్వహణ. అప్పటికి ఆంధ్రలో రైతు సంఘం సభ్యత్వం 1,63,500. బందరు కాల్వ పూడికతీత ఎన్నదగింది. జమీందారీ వ్యతిరేక పోరాటాల కారణంగా ప్రకాశం మంత్రివర్గం పార్టీపై నిషేధం విధిస్తూ ఆర్డినెన్స్ జారీచేసింది.

ఆంధ్రలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు లేవు. అందువల్ల ప్రెస్, జూట్, చేనేత, పొగాకు పరిశ్రమల్లో యూనియన్‌లు ఏర్పాటు చేసింది. పాకీ పనివారలను సంఘటిత పరిచింది. విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు ఏర్పాటు చేసింది. 1948లో బుద్ధవరంలో నాల్గవ మహాసభలో రాజేశ్వరరావు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పార్టీ 2వ కాంగ్రెస్ (కలకత్తా) నిర్ణయాల నేపథ్యంలో ప్రభుత్వం పార్టీని నిషేధించినందున అనేకమందిని అరెస్టు చేశారు. కొందరు రహస్య జీవితంలోకి వెళ్లారు. ప్రజాశక్తి వారపత్రిక ప్రచురణ నిషేధించబడింది.

ఆంధ్రకు పక్కనే ఉన్న తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనకు, జమీందారీ, జాగీర్దారీ పీడనకు వ్యతిరేకంగా భారత యూనియన్‌లో సంస్థానం విలీనం కోసం ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో 1947 సెప్టెంబర్ 11న ప్రారంభమైన సాయుధ పోరాటానికి ఆంధ్ర పార్టీ దన్నుగా నిలిచింది. తెలంగాణ నాయకులకు ధన సహాయంతో పాటు అవసరమైనప్పుడు షెల్టర్ ఇచ్చింది. సుందరయ్య, రాజేశ్వరరావు ఈ పోరాటానికి మార్గదర్శకం వహించారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు, భీమిరెడ్డి నరసింహారెడ్డి, తదితర నాయకులు పీడిత రైతాంగాన్ని, ఇతర శ్రామిక ప్రజలను సమీకరించారు. 1948 సెప్టెంబర్ 18న కేంద్ర బలగాలు ప్రవేశించాయి. కేంద్రంతో ఒప్పందంతో నిజాం నవాబు లొంగిపోయాడు. పోరాట విరమణ అంశంపై పార్టీలో తీవ్రమైన విభేదాలతో చివరకు స్టాలిన్ సలహాతో 1951 అక్టోబర్ 21న ఉపసంహరించబడింది. ఈ పోరాటంలో, ముఖ్యంగా పోలీసు యాక్షన్ తర్వాత యూనియన్ సైన్యాల 'కమ్యూనిస్టుల ఏరివేత' పథకం వల్ల తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో 4000 మంది కమ్యూనిస్టులు, రైతు మిలిటెంట్‌లు హతులైనారు.

హైదరాబాద్ స్టేట్ ఏర్పాటు కావటంతో తెలంగాణా కమ్యూనిస్టు మహాసభ జరిగింది. బద్దం ఎల్లారెడ్డి కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

జాతీయ పార్టీ గత వైఖరులు మార్చుకుని 1952 ఎన్నికల్లో పాల్గొనాలని నిర్ణయించింది. ఆంధ్ర ప్రాంతంలో కాంగ్రెస్ 40 అసెంబ్లీ సీట్లు గెలుచుకోగా, సిపిఐకి 41 లభించాయి. అప్పటికే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పెద్ద ఎత్తున ఉద్యమం సాగుతోంది. కమ్యూనిస్టు పార్టీ చురుకుగా పాల్గొంటున్నది. మద్రాసులో 50 రోజుల నిరాహారదీక్ష అనంతరం1952 డిసెంబర్ 15 రాత్రి పొట్టిశ్రీరాములు మరణించడంతో ఆంధ్ర రాష్ట్రం భగ్గుమంది. ప్రధాని నెహ్రూ 1952 డిసెంబర్ 19న ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు ప్రకటించారు.

1955లో ఆంధ్రలో మధ్యంతర ఎన్నికల్లో సిపిఐ ఒంటెత్తుపోకడ, ప్రత్యర్థులందరూ ఏకం కావటంతో సిపిఐకి తీవ్రమైన ఎదురుదెబ్బ తగిలింది. అధికారంలోకి వస్తుందనుకున్న పార్టీ 15 సీట్లే గెలిచింది. ఆ తదుపరి భాష ప్రాతిపదికపై ఆంధ్ర – తెలంగాణ విలీనంతో 'విశాలాంధ్ర' రాష్ట్ర సాధనకోసం కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళన చేశాయి. 1956 నవంబర్ 1న 'ఆంధ్రప్రదేశ్' సిద్ధించింది. 1956 జులై 2–7 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన విశాలాంధ్ర కమ్యూనిస్టు మహాసభను ఆంధ్ర పార్టీ మహాసభల వరుససంఖ్య కొనసాగింపుగా 7వ మహాసభగా పరిగణించారు. 41 మందితో రాష్ట్ర కమిటీ, 13 మందితో కార్యదర్శివర్గం, సి.రాజేశ్వరరావును కార్యదర్శిగా ఎన్నుకున్నారు.


తెలంగాణ సాయుధ పోరాటం విరమణనాటి నుంచీ కొనసాగుతూనే ఉన్న అంతర్గత భిన్నాభిప్రాయాలు, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ పరిణామాలు 1964లో సిపిఐ చీలికకు దారితీశాయి. చీలిక కారణంగా పార్టీ శాసనసభ్యుల్లో 31మంది సిపిఐలో కొనసాగగా, 20 మంది సిపిఐ(ఎం)తో వెళ్లారు. ఆ తదుపరి క్రమేణా రెండు పార్టీల ఓట్లు, సీట్లు తగ్గుతూ వచ్చాయి. 2004 తర్వాత 2009 నుంచి 2023 వరకు రెండు పార్టీలకు శాసనసభలో ప్రాతినిధ్యమే లేదు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సర్దుబాటు కారణంగా కొత్తగూడెం నుంచి కూనంనేని సాంబశివరావు గెలుపొందటంతో తెలంగాణ అసెంబ్లీలో పార్టీకి ప్రాతినిధ్యం లభించింది. అసమానత్యాగాలు చేసిన కమ్యూనిస్టులు ఎన్ని క్యాడర్ ఆందోళనలు నిర్వహించినా అవి ఓట్లు – సీట్లులోకి మారటం లేదు. పార్టీమెంటరీ పంథా ఆచరించే పార్టీలు ఈ స్థితి గురించి లోతుగా ఆలోచించాలి, ఐక్యత ద్వారా దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి.

తెలంగాణ రాష్ట్ర సాధనకై మలివిడత ఉద్యమం 2001 నుంచి ప్రజా ఉద్యమ స్వరూపం తీసుకోవటంతో అనేక చర్చల తదుపరి సిపిఐ 20వ కాంగ్రెస్ (2008–హైదరాబాద్) తెలంగాణ అనుకూల నిర్ణయం తీసుకుంది. 2014లో ప్రత్యేక రాష్ట్రావతరణ జరిగింది. దాంతో సిపిఐ మళ్లీ రెండు రాష్ట్ర యూనిట్‌లుగా వేరుపడింది.

**– గడ్డం కోటేశ్వరరావు**


## ఆంధ్ర/ఆంధ్రప్రదేశ్‌లో సిపిఐ కార్యదర్శులు


పోలేపెద్ది నరసింహమూర్తి (1934-36)



పి. సుందరయ్య (1936-1943)


చంద్ర రాజేశ్వరరావు (1943-1953) తిరిగి (1956–61)



మద్దుకూరి చంద్రశేఖరరావు (1953-1956)


నీలం రాజశేఖరరెడ్డి (1961-1971)


తమ్మారెడ్డి సత్యనారాయణ (1971-1978)


నల్లమల గిరిప్రసాద్ (1978-1992)


దాసరి నాగభూషణరావు (1992-1997)


సురవరం సుధాకరరెడ్డి (1997-2005)


కె.నారాయణ (2005-2014)


కె.రామకృష్ణ (2014-2025)


జి.ఈశ్వరయ్య (2025– )



### అన్ని వర్గాల ప్రజలు, వృత్తుల సమస్యల పరిష్కారానికి

# సిపిఐ అనేక పోరాటాలు

### సమస్యలను తమ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు చట్టసభలలో ప్రస్తావిస్తున్నారు : పల్లా వెంకటరెడ్డి

**'తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం క్యాలెండర్ -2026' ఆవిష్కరణ**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** అన్ని వర్గాల ప్రజలు, వృత్తుల సమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు చేస్తూనే, ఆ సమస్యలను తమ ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సిలు చట్టసభలలో ప్రస్తావిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశాలు ఎక్కువ రోజులు జరిగితే మరిన్ని ప్రజా సమస్యలను చట్టసభల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో 'దున్నేవాడిదే భూమి' అనే నినాదానికి ఎంత ప్రాధాన్యత ఉన్నదో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం నినదించిన 'గీసే వాడిదే చెట్టు' అనే నినాదానికి అంతే ప్రాధాన్యత ఉన్నదని, ఇప్పటికీ ప్రజల మనసులో ఉండిపోయిందని గుర్తు చేశారు. 'తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రూపొందించిన 'నూతన సంవత్సర క్యాలెండర్–2026'ను సిపిఐ సీనియర్ నాయకుడు చాడ వెంకట రెడ్డి, సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంతో కలిసి పల్లా వెంకట రెడ్డి ఆవిష్కరించారు. మఖ్దూంభవన్‌లోని రాజ్‌బహదూర్ గౌర్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ బొమ్మగాని ధర్మభిక్షం తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా గీత పనివారల సంఘాన్ని విస్తరించారని, అనేక ఉద్యమాలను చేపట్టారని, తద్వారా అనేక హక్కులను సాధించారని గుర్తు చేశారు. నీరా శీతల పానియంగా మారాలన్న బొమ్మగాని ధర్మభిక్షం కోరిక అమలులోకి వచ్చినప్పటికీ, మరింతగా క్షేత్రస్థాయిలోకి వెళ్లాల్సి ఉందన్నారు. అధికారం కోల్పోతే కనుమరుగైన రాజకీయ పార్టీలు ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో అధికారంలో లేకపోయినప్పటికీ పెద్ద ఎత్తున ఎంఎల్‌ఎలు గెలువకపోయినప్పటికీ నిత్యం ప్రజల కోసం పోరాటం చేయడం వల్లనే సిపిఐ వందేళ్లను పూర్తి చేసుకుని నిలబడిందని వివరించారు. ఖమ్మంలో ఈ నెల 18న జరగనున్న సిపిఐ శతవసంతాల భారీ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బొమ్మగాని ధర్మభిక్షం తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘాన్ని స్థాపించి అనేక పోరాటాల ద్వారా హక్కులను సాధించారని గుర్తు చేశారు. ఈ సంఘం సహకార సంఘాల ఏర్పాటును, ఎక్స్‌గ్రేషియాను చెల్లించడాన్ని సాధించిందన్నారు. నెల్లికంటి సత్యం మాట్లాడుతూ బొమ్మగాని ధర్మభిక్షం గీత కార్మికులను సమీకరించి, అనేక పోరాటాలు చేపట్టారని, అదే ఒరవడిలోనే గీత పనివారల సంఘం పని చేస్తుందని, ఈ సంఘానికి చారిత్రాత్మక పోరాట చరిత్ర ఉన్నదని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం వద్ద అనేక సమస్యలు పె ండింగ్‌లో ఉన్నాయని,వాటిని సాధించుకునేందుకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచీకరణ,సరళీకరణ విధానాలతో గీత, చేనేత, గొర్ల తదితర వృత్తులను ధ్వంసం చేసేందుకు ప్రయత్నాలు కొనసగుతున్నాయని విమర్శించారు.

బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతవసంతాల ముగింపు సభలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పెండింగ్‌లో ఉన్న రూ.12 కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలు, గీత వృత్తిదారులకు నామమాత్రంగానే కిట్స్ అందజేస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతాల్లో గతంలో గీత కార్మికులకు ఉన్న సొసైటీలను 1/70 చట్టం కింద రద్దు చేసిన హక్కులను తిరిగి పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, తెలంగాణ రాష్ట్ర పనివారల సంఘం ఉపాధ్యక్షులు కెవిఎల్, పండ్ల రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి డి.జి.సాయిలు గౌడ్, కోఆర్డినేటింగ్ సెక్రెటరీ బొమ్మగాని నాగభూషణం, ఎస్‌టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి.సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్, తెలంగాణ రాష్ట్ర పనివారల సంఘం నాయకులు మారగోని ప్రవీణ్ గౌడ్, పర్వతాలు గౌడ్, యాదయ్య, పోలగాని రవికిషోర్, సుధాకర్, డి.జి.నరేంద్ర ప్రసాద్, కె. శ్రీశైలం గౌడ్, గడ్డమీది హరినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


**hmda** Growing Global
**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
స్వర్ణ జయంతి కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500038.
బహిరంగ ప్రకటన - సవరణ
లేఖ సంఖ్య: 3098/RDPs/Plg/HMDA/2025/P, తేదీ: 09.01.2026
బైరాగిగూడ నుండి నార్సింగి (శంకర్‌పల్లి హైదరాబాద్ రోడ్డు) వరకు మరియు మంచిరేవుల (కారిడార్ నెం. 131) వరకు కలిపే ప్రతిపాదిత మిస్సింగ్ లింక్ రోడ్డు - సవరణ.
రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, మంచిరేవుల గ్రామానికి చెందిన సర్వే నెం.293 కి బదులుగా సర్వే నెం.298 అని ది హిందూ మరియు ప్రజాపక్షం (హైదరాబాద్ ఎడిషన్లు) పత్రికలలో 12.11.2025న ప్రచురించిన ప్రకటనకు సవరణ. పై వివరాలు http://hmda.gov.in// వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.
DIPR R.O. No. : 13675-PP/CL/ADVT/1/2025-26, Date: 13-01-2026 సం/- మెట్రోపాలిటన్ కమిషనర్

**తెలంగాణ ప్రభుత్వం, అటవీ శాఖ.**
షార్ట్ ఇ-టెండర్ నోటీస్
2025-26 కాలంలో (1) పనికోసం ప్రచురించబడిన ఫైల్ నెం. 2178/S6/2025, తేదీ 13.01.2026 అంటే, Compt. No. 335 &336 మాంబాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ గుమ్మడిదల బీట్ మరియు సెక్షన్, సంగారెడ్డి రేంజ్, సంగారెడ్డి జిల్లా, చార్మినార్ సర్కిల్, హైదరాబాద్ వద్ద గెజిబో యొక్క నిర్మాణం tender ID: 669517 ద్వారా ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో పని వివరాలను @www.tender.telangana.gov.in.కు లాగిన్ అయ్యి చూడవచ్చు.

| క్ర.సం. | పని పేరు | అంచనా మొత్తం రూ.లలో |
|---|---|---|
| 1 | సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి రేంజ్, గుమ్మడిదల బీట్ మరియు సెక్షన్, మాంబాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ Compt No. 335 & 336 వద్ద గెజిబో యొక్క నిర్మాణం | రూ.14,10,710/- |
| 2 | టెండర్ డాక్యుమెంట్ యొక్క డౌన్‌లోడ్ మరియు బిడ్ డాక్యుమెంట్ సమర్పణ | 14.01.2026&10:30 AM To 23.01.2026 @ 3: 00 PM |
| 3 | టెక్నికల్ బిడ్ ప్రారంభ తేదీ | 23.01.2026 @ 4.00PM |
| 4 | ధర బిడ్ ప్రారంభ తేదీ | 23.01.2026 @ 4.30PM |

కార్యాలయం అడ్రస్ :- జిల్లా అటవీ అధికారి, సంగారెడ్డి, మల్కాపూర్ X రోడ్ దగ్గర, రాంచంద్రారెడ్డి కాలనీ, సంగారెడ్డి-502001 (కాంటాక్ట్ నెం. 8142412347).
సం/- డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్, సంగారెడ్డి.
DIPR R.O. No. : 13688-PP/CL/ADVT/1/2025-26, Date: 13-01-2026

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్** GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-19, ఆర్‌జెఎన్ఆర్, జిహెచ్ఎంసి.
EOI No./EE/Cir-19/CRZ/GHMC/2025-26 తేది: 13.01.2026

| క్ర.సం. | పని పరిధి |
|---|---|
| 1 | హైదరాబాద్, జిహెచ్ఎంసి, జంగంమెట్ సర్కిల్-24 లోని ఖాద్రీ-ఇ-చమాన్ వార్డులో జంగంమెట్ సర్కిల్ కార్యాలయ భవనానికి ఫర్నీచర్ అందించడం. |

మరిన్ని వివరాలు https://www.ghmc.gov.in టెండర్ నోటిఫికేషన్స్‌లో చూడవచ్చు. ఇఓఐ ప్రారంభం: 16.01.2026న మ.3.00గం.ల నుండి, బిడ్ దాఖలుకు ఆఖరి తేది: 19.01.2026న మ.3.00గం.ల వరకు. సంప్రదించవలసిన చిరునామా: ఒ/ఒ. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్ సర్కిల్-11, ఆర్‌జెఎన్ఆర్, జిహెచ్ఎంసి. ఫోన్ నెం. 9989930608. ఇమెయిల్ ఐడి: eec11.ghmc2@gmail.com.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్ సర్కిల్-19, జిహెచ్ఎంసి.
DIPR R.O. No. : 13710-PP/CL/ADVT/1/2025-26, Date: 13-01-2026

# జిహెచ్‌ఎంసి 'త్రి' విభజన

## ఫిబ్రవరి 11న అధికారిక ఉత్తర్వులు?

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) పాలనలో కొత్త అధ్యాయం మొదలుకానుంది. హైదరాబాద్ మహానగర పాలనలో పెను మార్పులు సంభవించబోతున్నాయి. పరిపాలనా సౌలభ్యం కోసం జిహెచ్‌ఎంసిని మూడు వేర్వేరు కార్పొరేషన్లుగా విభజించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. జిహెచ్‌ఎంసి పరిధిని మూడు గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్లుగా, మూడు రెవెన్యూ జిల్లాలుగా, మూడు పోలీస్ కమిషనరేట్లుగా విభజించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఉన్నతాధికార వర్గాల సమాచారం. జిల్లాల ప్రతిపాదికన మున్సిపల్ కార్పొరేషన్‌లతో పాటు పోలీస్ కమిషనరేట్‌లు ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుత పాలక మండలి గడువు ఫిబ్రవరి 10వ తేదీతో ముగియనుండటంతో, మరుసటి రోజే అంటే ఫిబ్రవరి 11న ప్రభుత్వం ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉందని అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఆ రోజు నుంచే మూడు కార్పొరేషన్‌ల పరిధిలో ప్రత్యేకాధికారి పాలన అమలులోకి రానుంది. సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, దానిని హైదరాబాద్ జిల్లాలోనే కొనసాగించాలని ప్రభుత్వం భావిస్తోంది. మూడు కార్పొరేషన్‌ల సరిహద్దులు, జనాభా, జోన్లు, సర్కిళ్లు, వార్డుల సంఖ్యను ఖరారు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ అధికారిక ఆమోదమే మిగిలి ఉందని సమాచారం.




### పక్కాగా పునర్విభజన ప్రక్రియ..

27 పట్టణ స్థానిక సంస్థల విలీనం, పెరిగిన పరిధి పునర్విభజన ప్రక్రియల నుంచి మొదలుకుని సర్కిళ్లు, జోన్ల ఏర్పాటు, ఇప్పుడు మూడు కార్పొరేషన్ల ఏర్పాటువరకు ఎక్కడా అయోమయం లేకుండా అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఒక మున్సిపల్ వార్డు రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోకి రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మూడు కార్పొరేషన్‌ల సరిహద్దులు, జనాభా, వార్డుల సంఖ్యను ఇప్పటికే ఖరారు చేసి ప్రభుత్వ ఆమోదానికి పంపారు. వార్డుల వారీగా రిజర్వేషన్‌ల ముసాయిదాను కూడా అధికారులు సిద్ధం చేసి గోప్యంగా ఉంచినట్లు తెలిసింది.

### ఎన్నికలకు సన్నద్ధం..

రాష్ట్రంలోని మిగిలిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలు ముగిసిన వెంటనే ఈ మూడు నూతన గ్రేటర్ కార్పొరేషన్‌లకు కూడా ఎన్నికలు నిర్వహించి, కొత్త పాలక మండళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. 2 వేల 53 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన మహానగరంలో మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యంగా ఈ భారీ కసరత్తు జరుగుతోంది.

### ప్రతిపాదిత మూడు కార్పొరేషన్లు ఇవే..

- ☞ ప్రభుత్వం ప్రధానంగా భౌగోళిక విస్తీర్ణం, జనాభా ప్రాతిపదికన ఈ క్రింది విధంగా విభజన చేపట్టనున్నట్లు తెలుస్తోంది.
- ☞ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్‌ఎంసి ) : శంషాబాద్, రాజేంద్రనగర్, గోల్కొండ, చార్మినార్, సికిందరాబాద్, ఖైరతాబాద్ జోన్లతో కూడిన 150 వార్డులు దీని పరిధిలోకి వస్తాయి.
- ☞ గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ : ఐటీ కారిడార్‌ను కలుపుతూ శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్ల పరిధిలోని 74 మున్సిపల్ వార్డులతో ఇది ఏర్పాటు కానుంది.
- ☞ గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ : మల్కాజిగిరి జోన్‌తో పాటు ఉప్పల్, ఎల్.బి. నగర్ జోన్ల పరిధిలోని 76 మున్సిపల్ వార్డులను కలిపి ఈ మూడవ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు.

# ఆర్‌టిసి కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

## జనవరి 20న ఎర్ర బ్యాడ్జీలతో పోరాట దినం పాటించండి : ఆర్‌టిసి జెఎసి పిలుపు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు పూరైనా ఆర్‌టిసి కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఆర్‌టిసి కార్మికవర్గం తీవ్ర అసంతృప్తితో ఉన్నారని టిజిఎస్‌ఆర్‌టిసి జెఎసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎన్.కమలాకర్ రెడ్డి, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, బి.యాదగిరి అన్నారు. మంగళవారం ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జెఎసి అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జెఎసి నేతలు మాట్లాడుతూ గత ప్రభుత్వం అవలంబించిన విధానాలనే ఈ ప్రభుత్వం కూడా అవలంబిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌టిసి కార్మికుల సమస్యలను పలుసార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ పరిష్కరించపోవడంతో జెఎసి ఆధ్వర్యంలో గతంలో అనేక ఉద్యమాలు నిర్వహించామన్నారు. గత ఏడాది మే 1వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా స్పందించి ఆర్‌టిసి కార్మిక సమస్యలను పరిష్కరించేందుకు సానుకూలంగా ఉన్నామని బహిరంగంగా చెప్పి 7 నెలలు కావస్తున్నప్పటికీ ఒక్క డిమాండ్ కూడా పరిష్కరింపచేయలేదని విమర్శించారు. ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసనగా మరో పోరాటానికి జెఎసి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అందులో భాగంగా మే 19 వ తేదీ వరకు పోస్టుకార్డు ఉద్యమం చేయాలని జెఎసి నిర్ణయించిందని తెలిపారు. నిరసనలో భాగంగా ఈనెల 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టిసి కార్మికులు, ఉద్యోగులు అందరూ ఎర్ర బ్యాడ్జీలు (రిబ్బన్లు) ధరించి "పోరాట దినం" పాటించాలని పిలుపునిచ్చారు. జెఎసి చేపట్టిన ఈ ఉద్యమ కార్యాచరణను కార్మికవర్గమంతా ఐక్యంగా విజయవంతం చేయాలని కోరారు. 2023 ఎన్నికల సందర్భంగా అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే యాక్ట్ 7 ఆఫ్ 2023, ప్రకారం విలీన ప్రక్రియ పూర్తి చేయడంతో పాటు 2021 వేతన సవరణ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఢిల్లీ ఆర్‌టిసి తోపాటు రైల్వే శాఖ తరహా టికెట్ తీసుకుని ప్రయాణించే బాధ్యత ప్రయాణీకులపై ఉండేలా చర్యలు తీసుకోవాలని,ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించాలన్న డిమాండ్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టల్ కార్డులు రాయనున్నట్లు వారు వెల్లడించారు. ఈ సమావేశంలో జె.రాఘవులు, కె.రామిరెడ్డి (ఈయు), బి.యాదయ్యకోశాధికారి, సి.సత్తయ్య, ఎంహెచ్ ఆలీ, బుద్ధ విశాల్, జి.రాములు (బికెయు), రాంచందర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో రక్తదాతలు

## 'కాల్ ఫర్ బ్లడ్ వెబ్' యాప్‌ను ప్రారంభించిన డిజిపి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రక్తం అవసరమైన వారికి తక్షణమే దాతలను అందుబాటులోకి తెచ్చే ఉద్దేశంతో రూపొందించిన 'కాల్ ఫర్ బ్లడ్ ఫౌండేషన్' వెబ్ అప్లికేషన్‌ను డిజిపి బి. శివధర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. రక్తదాతలు – పేషెంట్ల మధ్య వేగంగా సమాచారం అందేలా ఈ వెబ్ యాప్‌ను రూపొందించారు. రక్తం అవసరమైన సమయంలో దాతను గుర్తించే సాంకేతిక సదుపాయం ఈ అప్లికేషన్‌లో అందుబాటులో ఉంది. రక్తదాతల వివరాలు గోప్యంగా ఉండే విధంగా, ఆధునిక సాంకేతికతతో ఈ యాప్‌ను అభివృద్ధి చేశారు. ఈ వెబ్ అప్లికేషన్‌లో రక్తదాతల వ్యక్తిగత వివరాలకు పూర్తి భద్రత కల్పించే విధానం, రక్తదానం చేసిన తరువాత నిర్దిష్ట కాలం వరకు వారి వివరాలు కనిపించకుండా ఉంచే సదుపాయం, అలాగే అత్యవసర పరిస్థితుల్లో త్వరగా దాతను గుర్తించే వ్యవస్థ వంటి ప్రత్యేక ఫీచర్లను పొందుపరిచారు. 'కాల్ ఫర్ బ్లడ్ ఫౌండేషన్' ఆ ధ్వర్యంలో రూపొందించిన ఈ వెబ్ యాప్ ద్వారా రక్తదానం ప్రక్రియను మరింత సులభతరం చేసి, అవసరమైన వారికి సమయానికి రక్తం అందేలా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చింతల సంపత్‌ను డిజిపి అభినందించారు. వివరాల కోసం కాల్ ఫర్ బ్లడ ఫౌండేషన్ డా ట్ కామ్ వెబ్ సైట్ నుండి వివరాలు తెలుసుకోవచ్చని సిహెచ్ సంపత్ అన్నారు.

# 'ఆదివాసులం' వీడియో ఆవిష్కరణ



**హైదరాబాద్:** మైత్రి మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ, శ్రీమాన్ భగవతి ఫౌండేషన్ సంయుక్తంగా రూపొందించిన 'ఆదివాసులం' వీడియోను తెలంగాణ ఎస్‌టి కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ మంగళవారం హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆదివాసుల గురించిన సమాచారం పాట రూపంలో రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గిరిజన సంస్కృతులు, సాంప్రదాయాల పరిరక్షణ అవసరమని అన్నారు. 'ఆదివాసులం' పాటపై నృత్యం చేసిన డాన్స్ కంపోజర్, నృత్యకళాకారిణి ఎన్. మహాలక్ష్మికి 'రూమ్ ప్లాంట్'ను అందించి, అభినందించారు.

# ఆల్వాల్–బోల్లారం మధ్య రోడ్డు అండర్ బ్రిడ్జ్‌కు అదనపు వెంట్

## మచ్చ బోల్లారంలో శంకుస్థాపన చేసిన ఎంపి ఈటల



**ప్రజాపక్షం/హైదరాబాద్:** మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఆల్వాల్–బోలారం బజార్ రైల్వే స్టేషన్ల మధ్య ఉన్న రోడ్ అండర్ బ్రిడ్జ్ అదనపు వెంట్ నిర్మాణానికి మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. మచ్చ బోలారం ప్రాంతంలో జరిగిన ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంఎల్‌ఎ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ, దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్‌ఒ ఏ.శ్రీధర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉదయనా థ్ కోట్ల, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ డా. అనిరుధ్ పమర్తో పా టు పలువురు ఉన్నత రైల్వే అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం పి ఈటల రాజేందర్ మాట్లాడుతూ ట్విన్ సిటీల ప్రజలకు మెరుగైన రైల్వే మౌ లిక వసతులు కల్పించేందుకు అన్ని స్థాయిల్లో నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతాయని పేర్కొన్నారు. అదనపు వెంట్ ఏర్పాటుతో రోడ్డు రవాణా అంతరాయం లేకుండా సాగి, ప్రజలకు పెద్ద ఊరట లభించనుందని అన్నారు. ఎంఎల్‌ఎ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ అదనపు వెంట్ నిర్మాణం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని చె ప్పారు. ఆరు నెలల్లో ప్రా జెక్టు పూర్తిచేయాలని రైల్వే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపా రు. ఇప్పటికే ఉన్న భూమితోనే పనులు చేపట్టి, సమీప ఇళ్లకు ఎలాంటి ఇబ్బం ది కలగకుండా నిర్మాణం చేపడతామ ని వెల్లడించారు. అంతకుముందు డిఆర్‌ఎం సంతోష్ కుమార్ వర్మ స్వాగత ప్రసంగం చే స్తూ రూ.7.7 కోట్ల వ్యయంతో అదనపు వెంట్ నిర్మాణానికి అనుమతి లభించిందని తెలిపారు.

# ఇదీ గిగ్ వర్కర్ల విజయం

**ప్రజాపక్షం / హైదరాబాద్:** గిగ్, ఫ్లాట్ఫాం కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని టిజిపిడబ్ల్యు యు, వ్యవస్థాపక అధ్యక్షుడు, ఐఎఫ్ఎటి జాతీయ ప్రధా న కార్యదర్శి షేక్ సలాఉద్దీన్, టిపిసిసి లేబర్ వింగ్ ఇన్‌చార్జ్, వైస్ ప్రెసిడెంట్ సంగీశెట్టి జగదీశ్వరావు అన్నారు. ఇటీవల దేశవ్యాప్తంగా సాగిన ఉద్యమం ఫలితంగా 10 నిమిషాల డెలివరీ విధానాన్ని తొలగించారన్నారు. పాత నిబంధనల ద్వారా ప్రమాదకరమైన రోడ్డు ప్రవర్తనకు, తీవ్రమైన మానసిక ఒత్తిడి గిగ్ వర్కర్లకు తలెత్తిందన్నారు. గిగ్ భద్రత దృష్ట్యా తాము చేసిన ఉద్యమానికి స్పందించి 10 నిమిషాల నిబంధనల తొలగించడం పట్ల కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఒంటిరిగానే పోటీ చేస్తాం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మున్సిపల్ ఎన్నికల్లో ఒంటిరిగానే పోటీ చేస్తామని బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్ రావు మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తాము ఎవరితోనూ పొత్తు పెట్టుకోబోమని స్పష్టం చేశారు. జనసేన వారెవరూ తమ వద్దకు రాలేదని, తమతో చర్చించలేదన్నారు. ఎవరూ మద్దతు ఇచ్చిన తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి దొరకని పార్టీ బిఆర్ఎస్ అని, ఆ పార్టీకి ఉనికే లేదన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా తనకు వ్యతిరేకంగా ఎవరు సమావేశం పెట్టుకోలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బిజెపి ఎంపిలు విడిగా సమావేశం కావడంలో తప్పు లేదన్నారు. పార్టీ బలోపేతం మీదనే ఎంపిలు చర్చించారని అన్నారు. తనకు పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలంతా మద్దతుగా ఉన్నారని తెలిపారు. కవిత పార్టీ పెడతారో లేదో తెలియదు అన్నారు.



### చలాన్ల పేరుతో ఖాతాలో డబ్బులు గుంజొద్దు

ట్రాఫిక్ చలాన్‌ల పేరుతో వాహనదారుల ఖాతాల్లో నుంచి డబ్బులు తీసుకోవడం సరికాదని రాంచందర్ రావు అన్నారు. సంచార్ సాథీ యాప్‌ను వ్యతిరేకిం చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ట్రాపిక్ చలాన పడిన వెంటనే ఖాతాలో నుంచి డబ్బులు కట్ చేయాలని చెప్పడం సరికాదన్నారు.

### ఫ్యూచర్ సిటీకి జైపాల్ రెడ్డి పేరు..

సిఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీకి తన మామ జైపాల్ రెడ్డి పేరు పెడతారని రాంచందర్ రావు అన్నారు. రిటైర్డ్ జడ్జిని పెట్టి జిల్లాల పునర్ వ్యవస్థీకరించాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని రాంచందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇష్టమొచ్చినట్టు జిల్లాలు మార్చుకోవడం, పేర్లు పెట్టుకోవడం సరికాదన్నారు. ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని, రెవెన్యూ జనరేట్ చేయడం కోసం పన్నులు పెంచుతోందన్నారు.


### డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వీడియోలు తీయొద్దు..

డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం తప్పు కాదని, కానీ డ్రంక్ డ్రైవ్‌లో వీడియోలు తీయడం వల్ల దొరికిన వారిలో కొందరు అవమానానికి గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లాలో ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన వారికి కౌన్సిలింగ్ చేయాని, వీడియోలు తీయొద్దని సూచించారు.

# బతుకమ్మ కుంటలో కైట్ ఫెస్టివల్

## స్థానికులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట పరిసరాలు పండగ వాతావరణంతో కళకళలాడాయి. స్థానికులు ఏర్పాటు చేసిన కైట్ ఫెస్టివల్‌లో రంగురంగుల పతంగులు నింగిలోకి ఎగిరి ఇంద్రధనుస్సును తలపించాయి. పిల్లలు కేరింతలు కొడుతూ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, పార్లమెంట్ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. హనుమంత రావుతో కలిసి పాల్గొని గాలిపటాలు ఎగురవేశారు. ఆక్రమణలు తొలగించి హైడ్రా అభివృద్ధి చేసిన బతుకమ్మ కుంట వల్ల పరిసరాల వాతావరణం పూర్తిగా మారిపోయిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. మహిళలు, స్థానికులు హైడ్రా కమిషనర్‌ను కలిసి చెరువు పునరుద్ధరణకు కృతజ్ఞతలు చెప్పారు. ఉదయం, సాయంత్రం చెరువు చుట్టూ వాకింగ్ చేయడంతో ఆరోగ్యాలు మెరుగవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల కోసం వ్యాయామ పరికరాలు, వృద్ధుల కోసం కుర్చీలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. భద్రతా సిబ్బందికి విశ్రాంతి గదులు కూడా నిర్మిస్తామని తెలిపారు. నగరవ్యాప్తంగా చెరువుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమన్నారు. హైడ్రా మొదటి విడతలో చేపట్టిన 6 చెరువుల్లో ఇప్పటికే బతుకమ్మ కుంట ప్రారంభమైందని, మిగిలిన ఐదు చెరువులు ఒకటి రెండు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ ఏడాది మరో 14 చెరువుల అభివృద్ధి చేపట్టనున్నట్లు తెలిపారు. హనుమంత రావు మాట్లాడుతూ చెరువుల పునరుద్ధరణ ప్రభుత్వ సాహసోపేత నిర్ణయమని, ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేయడం సాధారణ విషయం కాదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, హైడ్రా అధికారు లు తిరుమల్, ఉమామహేశ్వర రావు, ఇన్‌స్పెక్టర్ బాలగోపాల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



### బమ్– రుక్న్– ఉద్– దౌలా చెరువు అభివృద్ధి పనుల పరిశీలన

పాతబస్తీలోని బమ్– రుక్న్– ఉద్– దౌలా చెరువు సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటోంది. తుది దశకు చేరుకున్న చెరువు అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ మంగళవారం రాత్రి పరిశీలించారు. దాదాపు రెండు కిలోమీటర్ల పొడవున ఉన్న చెరువు గట్టుపై నడుచుకుంటూ పనుల పురోగతిని పరిశీలించిన కమిషనర్, పలు కీలక సూచనలు చేశారు. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన లైటింగ్, సిసిటివి కెమెరాల పనితీరును పరిశీలించి, మరింత స్పష్టంగా కనిపించేలా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. స్థానికులతో మాట్లాడి వారి సూచనల మేరకు అదనపు సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశమున్నందున వారి కి అనువైన వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువు చరిత్రను వివరించేలా ప్రవేశ ద్వారం వద్ద శిలాఫలకం ఏర్పా టు చేయాలన్నారు. నిజాం కాలంలో ఔషధ గు ణాలున్న నీటితో అలరారిన ఈ చెరువును దృష్టిలో పెట్టుకొని, చెరువు పరిసరాల్లో ఔషధ మొ క్కలు నాటాలని తెలిపారు. పిల్లలు, పెద్దలు భ ద్రంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో సేదదీరేలా మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి పం డగ తర్వాత ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.

# ప్రజల హక్కులను హరిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

## ఎంఎల్‌సి దాసోజు శ్రవణ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రజల హక్కులను సిఎం రేవంత్ రెడ్డి హరిస్తున్నారని, వ్యక్తిగత,ఆస్తి హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని బిఆర్ఎస్ ఎంఎల్‌సి దాసోజ శ్రవణ్ ఆరోపించా రు. చలాన్లు వేసే ముందు సిఎం ముందుగా రహదారులపైన ఉన్న గుంతలను పూడ్చాలని డిమాండ్ చేశా రు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఏమైనా దేశానికి రాజా...?, ఆయ న తన ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కుదురుతుందా అని మండిపడ్డారు.రేవంత్ రెడ్డి ఎవరితోనైనా మాట్లాడి నిర్ణయాలు తీసుకుంటారా...? లేదా మీటింగులోనే తన నోటికి ఏది వస్తే అదే మాట్లాడతారా అని దాసోజు ప్రశ్నించారు. ఒక వైపు రాహుల్ గాంధీ ప్రభుత్వ సొమ్మును పేదలకు ఇవ్వాలని చెబుతుంటే, మరోవై పు సిఎం రేవంత్ రెడ్డి పేదల డబ్బు దోచుకోవాలని చూస్తున్నారని ఆరోపించా రు. ఇష్టం వచ్చినట్లు బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు వసూలు చేసే అధికారం రేవంత్ రెడ్డికి లేదన్నారు. ట్రాఫిక్ ఛలాన్లతో మొదలుపెట్టి నీటి, ఇంటి పన్నుల బిల్లులు కూడా ఆటో డెబిట్ చేస్తారేమో అని అనుమానం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వాడుతున్న కార్లపై మూడు ఛలాన్లు ఉన్నాయన్నారు.

# బీర్ల స్టాక్‌ను పెంచాలని అధికారులే చెప్పడం విడ్డూరం : శ్రీనివాస్‌గౌడ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** యూరియాపైన దృష్టి పెట్టని ప్రభుత్వం, బీర్ల స్టాక్‌పైన దృష్టి పెడుతోందని బిఆర్ఎస్ మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. వేసవి కాలం రాబోతుందని, బీర్ల సాక్ట్‌ను ఎక్కువగా పెంచాలని ఆబ్కారీ అధికారులు డిస్టిల్లరీస్ కంపెనీలకు సూచించడం విడ్డూరమన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులే స్వయంగా బీర్ల తయారి కంపెనీలకు వెళ్లి స్టాక్ పెంచాలని అనడం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. ఖమ్మం, కొత్తగూడెం, గద్వాల, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ వంటి పలు జిల్లాలలో ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువ మొత్తంలో మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బెల్టు షాపులలో కల్తీ మద్యం ఏరులై పారుతున్నదని, అంత ర్రాష్ట్రాలకు చెందిన మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మద్యం షాపులు నిబంధనలను ఉల్లంఘించినప్పటికీ జనతాబార్లు నడిపిస్తున్నా ప్రభుత్వం నియంత్రించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.

# మిశ్రమ పంటల, పచ్చిరొట్ట విత్తనాలను వినియోగించే అంశాన్ని ఆలోచించాలి

## రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర రైతులకు ఉపయోగకరంగా ఉంటే మిశ్రమ పంటల విత్తనాలను, పచ్చిరొట్ట విత్తనాలను వినియోగించే అంశాన్ని ఆలోచించాలని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో 'సుస్థిర వ్యవసాయ' కేంద్ర సభ్యులతో, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి సీజన్‌లో, పచ్చిరొట్ట విత్తనాల కోసం ఉత్తరాది రాష్ట్రాల మీద ఆధారపడుతూ, సమయానికి పచ్చిరొట్ట విత్తనాలు అందక, అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుందని, తద్వారా రైతులు, ప్రభుత్వంపైన ఆర్థిక భారం పడుతున్న నేపథ్యంలో 'సుస్థిర వ్యవసాయ కేంద్రం' సభ్యులు డాక్టర్ .రాజశేఖర్‌తో సమావేశాన్ని నిర్వహించినట్టు అన్వేష్ రెడ్డి వివరించారు. జీలుగ , జనుముకు ప్రత్యామ్నాయంగా వివిధ మిశ్రమ పంటల విత్తనాలను (తృణ ధాన్యాలు, పప్పుదినుసులు,నూనె గింజల పంటల విత్తనాలు) పచ్చిరొట్ట విత్తనాలుగా వాడుకోవచ్చని,జీలుగ, జనుము కంటే మిశ్రమ పంటలతో భూమికి అధికంగా బయోమాస్, నత్రజని, భాస్వరం, పొటాష్ ,సేంద్రీయ కర్బనం అందుతుందని శాస్త్రవేత్త వివరించారు. అనంతరం అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ మిశ్రమ పంటల విత్తనాల ఫలితాలను ఇప్పటి వరకు వినియోగించిన తెలంగాణ రాష్ట రైతులతో సహా, అధిక మొత్తం లో వినియోగిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రైతులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. ఈ విషయంలో వ్యవసాయ విశ్వవిద్యాలయంతో పరిశోధన చేయించాలని అధికారులకు అన్వేష్ రెడ్డి సూచించారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia దక్షిణమధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.
PUB/1764
ప్రొఫార్మా 10-1
బహిరంగ ప్రకటన
కింద పేర్కొన్న విభాగం యొక్క పూర్తయిన భాగంలో ఉన్న రైల్వే లైన్లు మరియు ప్రాంగణాల వినియోగదారులందరికీ ఈ క్రింది విధంగా తెలియజేయడమైనది:
సెక్షన్: గుంటూరు డివిజన్- గుంటూరు-గుంతకల్ సెక్షన్ మధ్య కొత్త బ్రాడ్ గేజ్ మెయిన్ లైన్ నిర్మాణం (రెండు లైన్లుగా మార్పు- విద్యుదీకరణ) - గాజులపల్లి (కి.మీ. 241.859) మరియు నంద్యాల (కి.మీ. 256.780) మధ్య సాంప్రదాయ రెండు లైన్లతో గాజులపల్లి (GZL) మరియు నంద్యాల (NDL) స్టేషన్ల మధ్య కొత్త బ్రాడ్ గేజ్ డబుల్ లైన్ (విద్యుదీకరించబడినది) ప్రయాణీకుల ప్రజా రవాణా కోసం ప్రారంభించడం.
దక్షిణ మధ్య రైల్వేకు చెందిన గాజులపల్లి (GZL) మరియు నంద్యాల (NDL) స్టేషన్ల మధ్య, OHE మాస్ట్ లొకేషన్ 241/11 (కి.మీ/చైనేజ్: 241/595.80) నుండి OHE మాస్ట్ లొకేషన్ 256/23A (కి.మీ/చైన్: 256/377.60) వరకు, చైనేజ్ 241859.00 మీ నుండి చైనేజ్ 256780.00 మీ వరకు ప్రయాణీకుల ప్రజా రవాణా కోసం, పై విభాగంలో 25000 వోల్ట్, 50Hz, ఏసీ ఓవర్‌హెడ్ ట్రాక్షన్ వైర్లు 10.02.2026న లేదా ఆ తర్వాత విద్యుదీకరించబడతాయి. అదే తేదీ నుండి, ఓవర్‌హెడ్ ట్రాక్షన్ లైన్లు అన్ని సమయాలలో విద్యుత్ ప్రవహిస్తున్నట్లుగా పరిగణించబడతాయి మరియు ఏ అనధికార వ్యక్తి కూడా సదరు ఓవర్‌హెడ్ లైన్‌కు సమీపంలోకి రాకూడదు లేదా పని చేయకూడదు.
25కేవీ ఏసీ ట్రాక్షన్ ప్రవేశపెట్టడం
ప్రొఫార్మా 10-2
రహదారి వినియోగదారులకు హెచ్చరిక
కింద పేర్కొన్న సెక్షన్‌లో 25కేవీ ఏసీ ఎలక్ట్రిక్ ట్రాక్షన్‌ను ప్రవేశపెట్టే సందర్భంలో, ప్రజలందరి సమాచారం కోసం ఈ ప్రకటన జారీ చేయడమైనది:
సెక్షన్: గుంటూరు డివిజన్- గుంటూరు-గుంతకల్ సెక్షన్ మధ్య కొత్త బ్రాడ్ గేజ్ మెయిన్ లైన్ నిర్మాణం (రెండు లైన్లుగా మార్పు - విద్యుదీకరణ) - గాజులపల్లి (GZL) మరియు నంద్యాల (NDL) స్టేషన్ల మధ్య కొత్త బ్రాడ్ గేజ్ డబుల్ లైన్ (విద్యుదీకరణ) ప్రారంభం, గాజులపల్లి (కి.మీ. 241.859) మరియు నంద్యాల (కి.మీ. 256.780) మధ్య ప్రయాణీకుల రవాణా కోసం సాంప్రదాయబద్ధంగా రెండు లైన్లుగా మార్పు చేయడమైనది.
దక్షిణ మధ్య రైల్వేకు చెందిన గాజులపల్లి (GZL) మరియు నంద్యాల (NDL) స్టేషన్ల మధ్య, OHE మాస్ట్ లొకేషన్ 241/11 (కి.మీ/చైనేజ్: 241/595.80) నుండి OHE మాస్ట్ లొకేషన్ 256/23A (కి.మీ/చైనేజ్: 256/377.60) వరకు, చైనేజ్ 241859.00 మీ నుండి చైనేజ్ 256780.00 మీ వరకు ప్రయాణీకుల రవాణా కోసం, అధిక ఎత్తు ఉన్నలోడ్‌లు విద్యుత్ ప్రవహించే ట్రాక్షన్ వైరు (కాంటాక్ట్ వైర్)తో తాకకుండా లేదా ప్రమాదకరమైన సమీపంలోకి రాకుండా నిరోధించే ఉద్దేశ్యంతో, అన్ని లెవెల్ క్రాసింగ్‌ల వద్ద రహదారి స్థాయికి 4.78 మీటర్ల గరిష్ట స్పష్టమైన ఎత్తుతో హైట్ గేజ్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ వైరు లెవెల్ క్రాసింగ్‌ల వద్ద రైలు స్థాయికి కనీసం 5.5 మీటర్ల ఎత్తులో ఉంటుంది.
వాహనాలలో సరుకులను లోడ్ చేసేటప్పుడు పైన పేర్కొన్న ఎత్తును పాటించాలని మరియు రహదారి వాహనాలలో తీసుకువెళ్లే లోడ్‌లు ఏ పరిస్థితులలోనూ హైట్ గేజ్‌లను తాకకుండా చూసుకోవాలని ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమైనది.
అధిక ఎత్తు ఉన్న లోడ్ వల్ల కలిగే ప్రమాదాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:
1) హైట్ గేజ్‌కు ప్రమాదం మరియు దాని పర్యవసానంగా రహదారికి అలాగే రైల్వే లైన్‌కు అంతరాయం.
2) తీసుకువెళ్లే వస్తువులు లేదా పరికరాలకు లేదా వాహనానికి ప్రమాదం.
3) విద్యుత్ తీగలను తాకడం లేదా ప్రమాదకరమైన సమీపంలోకి రావడం వల్ల అగ్ని ప్రమాదం మరియు ప్రాణ నష్టం కలిగే ప్రమాదం.
A2233
డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్మాణం/విజయవాడ

'జన నాయగన్'ను అడ్డుకోవడం

## 'తమిళ సంస్కృతిపై దాడి'

ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ:** తమిళ నటుడు విజయ్ నటించిన 'జన నాయగన్' చిత్రాన్ని అడ్డుకోవడానికి కేంద్రం చేస్తున్న ప్రయత్నం 'తమిళ సంస్కృతిపై దాడి' అని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తమిళ ప్రజల గొంతును అణచివేయడంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటికీ విజయం సాధించలేరని ఆయన అన్నారు. సినిమాకు సిబిఎఫ్‌సి క్లియరెన్స్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలపై మద్రాస్ హైకోర్టు స్టే విధించడాన్ని సవాలు చేస్తూ, తమిళ చిత్రం జన నాయగన్ నిర్మాత సుప్రీంకోర్టును ఆశ్రయించిన మరుసటి రాహుల్‌గాంధీ పై విధంగా స్పందించారు. ఈనెల 9న జన నాయగన్ చిత్రానికి తక్షణమే సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వాలని సిబిఎఫ్‌సిని ఆదేశిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై మద్రాస్ హైకోర్టు స్టే విధించింది. కాగా, 'జన నాయగన్' చిత్రాన్ని అడ్డుకోవడానికి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చేస్తున్న ప్రయత్నం 'తమిళ సంస్కృతిపై దాడి' అని రాహుల్‌గాంధీ మంగళవారం ఎక్స్‌లో పేర్కొన్నారు. 'మిస్టర్ మోదీ, తమిళ ప్రజల గొంతును అణచివేయడంలో మీరు ఎప్పటికీ విజయం సాధించలేరు' అని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు అన్నారు. గత శుక్రవారం హైకోర్టు డివిజన్ బెంచ్ జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా కెవిఎన్ ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి అప్పీల్ దాఖలు చేసింది. ఈ ఉత్తర్వులు, సినిమా సర్టిఫికేట్‌ను తక్షణమే జారీ చేయాలని బోర్డుకు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించాయి. విజయ్ ఇటీవల తమిళగ వెట్రి కజగం (టివికె) అనే తన రాజకీయ పార్టీని ప్రారంభించారు. పూర్తిస్థాయి రాజకీయ ప్రవేశానికి ముందు విజయ్ నటించిన చివరి చిత్రంగా విస్తృతంగా ప్రచారం పొందిన జన నాయగన్, జనవరి 9న పొంగల్ సందర్భంగా విడుదల కావాల్సి ఉంది. అయితే, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్‌సి) సకాలంలో ధృవీకరణ పత్రం జారీ చేయకపోవడంతో ఈ సినిమా చివరి నిమిషంలో అడ్డంకులను ఎదుర్కొంది.


# బాస్మతి ధరలు 'ఢమాల్'

భారత్‌పై ఇరాన్ అల్లర్ల ప్రభావం
దేశీయ మార్కెట్లో గణనీయంగా తగ్గిన ధరలు
ప్రత్యామ్నాయ మార్కెట్లకు వెళ్ళాలని
ఐఆర్ఇఎఫ్ విజ్ఞప్తి



**న్యూఢిల్లీ:** ఇరాన్‌లో జరుగుతున్న హింసాత్మక అల్లర్లతో భారత్ బాస్మతీ బియ్యం ఎగుమతులకు విఘాతం కలిగింది. బాస్మతి బియ్యం ఎగుమతులపై ప్రభావం చూపించడం ప్రారంభమైంది. ఈ పరిస్థితులు దేశంలో వారంరోజులుగా ధరల తగ్గుదలకు దారితీశాయి. దేశీయ మార్కెట్‌లో 1121 రకం బాస్మతీ బియ్యం కిలో ధర వారం రోజుల్లో రూ.85ల నుండి 80లకు పడిపోయింది. 1509, 1718 రకాల బియ్యాల ధరలు కూడా కిలోకు రూ.70ల నుండి రూ.65 లకు తగ్గిపోయాయి. ఇరాన్‌లో అస్థిరతవల్ల భారత్‌లో ఎగుమతి కొనుగోలుదారుల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతింది. ఇరాన్‌లో దిగుమతిదారులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. దీంతో బాస్మతి నిల్వలను ప్రత్యామ్నాయ మార్కెట్లకు తరలించాలని ఎగుమతిదారులకు భారత బియ్యం ఎగుమతిదారుల సమాఖ్య (ఐఆర్ఇఎఫ్) విజ్ఞప్తి చేసింది. అమెరికా కొత్తగా విధించిన 25 శాతం సుంకాలపై కూడా సమాఖ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికాకు చేస్తున్న బాస్మతి ఎగుమతులపై గతంలో పెరిగిన పదీశాతం సుంకానికి అదనంగా 50 శాతం సుంకం వచ్చి చేరడంతో ఎగుమతిదారులకు పెనుభారంగా మారింది. ఎగుమతిదారులకు చెల్లింపులు జాప్యం జరుగుతూ ఉండటంతో అనిశ్చితి ఏర్పడిందని సంబంధిత పారిశ్రామిక వర్గాలు మంగళవారం చెప్పాయి. ఇరానియన్ ఎగుమతి కాంట్రాక్టులపై ఉన్న నష్టాలు,ప్రమాదాలను బాగా విశ్లేషించాలని, సొమ్ము భద్రంగా ఉండే యంత్రాంగ పద్ధతులను అనుసరించాలని ఎగుమతిదారులకు ఐఆర్ఇఎఫ్ విజ్ఞప్తి చేసింది. ఎగుమతిదారులు ఇరాన్ మార్కెట్‌కు సంబంధించి తమ దగ్గర ఉన్న సరుకును ఖర్చులు తగ్గించుకుని, అమ్మకాలు పెంచుకుని తెలివిగా లాభం పొందే వ్యూహాత్మక పద్ధతులను పాటించడంలో జాగ్రత్తలు పాటించాలని, సురక్షితమైన చెల్లింపుల యంత్రాంగాన్ని ఆశ్రయించాలని కోరింది. మనదేశం నుండి ఇరాన్‌కు 2025–26 ఏప్రిల్ నుండి నవంబరు నెల వరకూ 468.10 మిలియన్ డాలర్ల విలువైన బాస్మతి బియ్యం ఎగుమతులు జరిగాయి. అంటే మొత్తంగా 5.99 లక్షల టన్నులు ఎగుమతి జరిగిందని గణాంకాలు తెలియజేశాయి. ఇరాన్‌కు బాస్మతి బియ్యం ఎగుమతుల్లో భారతదేశమే అగ్రస్థానంలో ఉంది. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్డర్లు పొందడంలో, చెల్లింపులు జరగడంలో మన దేశ ఎగుమతిదారులు తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్న అస్థిర పరిస్థితులవల్ల నౌకల్లో సరుకు రవాణా జాప్యం జరుగుతోంది. చెల్లింపులు సకాలంలో జరగడంలేదు. కొనుగోళ్ళు,చెల్లింపుల ప్రక్రియ సకాలంలో జరిగితేనే వ్యాపారులకు, కార్మికులకు ప్రయోజనం కలుగుతుంది. దేశీయ మండీలలో ఈ ప్రభావం ఇప్పుడు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. గడచివారం రోజులుగా కీలకమైన బాస్మతీ రకాల ధరలు దేశీయ మార్కెట్లలో గణనీయంగా క్షీణించిపోయాయి. కొనుగోలుదారుల్లో తీవ్ర భయాలు నెలకొనడంతో ధరల్లో క్షీణత వచ్చింది. కాంట్రాక్టుల్లో జాప్యం జరుగుత ఉండటంతో నష్ట ప్రమాదం పెరిగిపోయి ఎగుమతి వ్యాపారులు కొనుగోళ్ళకు సందేహిస్తున్నారు. చారిత్రకంగా చూసినప్పుడు బాస్మతీ బియ్యం ఎగుమతుల్లోఇరాన్ మార్కెట్ భారతదేశానికి ఒక మూలస్తంభం లాంటిది, ప్రస్తుత అంతర్గత అస్థిరత వాణిజ్య మార్గాలను దెబ్బతీసింది, చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది, కొనుగోలుదారుల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతింది'' అని ఐఆర్ఇఎఫ్ జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ గార్గ్ ఒక ప్రకటనలో చెప్పారు. ఎగుమతిదారులు చాలా జాగ్రత్తలు పాటించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేమని ఇరాన్‌లోని దిగుమతిదారులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. భారత్‌లో ఉన్న ఎగుమతిదారులకు ఎప్పుడు సొమ్ము చెల్లిస్తారో తెలియని అనిశ్చితి నెలకుందని చెప్పారు. అదేసమయంలో అమెరికా విధించిన సుంకాలు సమస్యగా మారాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా చూసినప్పుడు భారత్ బాస్మతిని దిగుమతి చేసుకునే అతిపెద్ద మార్కెట్ దేశాలలో అమెరికా పదోస్థానంలో ఉంది. గత ఏడాది ఏప్రిల్ నుండి నవంబరు వరకూ అమెరికాకు 2,40,518 టన్నుల బాస్మతి, బాస్మతేతర బియ్యాన్ని ఎగుమతి చేయగా, అంతకు ముందు 2024–25 ఆర్థిక సంవత్సరంలో అదే సమయంలో 2,35,554 టన్నుల బియాన్ని ఎగుమతి చేసింది.

## ఉత్తరాఖండ్‌లో స్వల్ప భూకంపం



రిక్టర్ స్కేల్‌పై 3.5 తీవ్రత

**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లో మంగళవారం స్వల్ప భూకంపం చోటుచేసుకున్నది. ఉదయం 7.25 నిమిషాలకు భూమి కంపించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.5గా నమోదు అయ్యింది. సుమారు 10 కిలోమీటర్ల లోతులో భూమి వణికింది. భాగేశ్వర్ జిల్లా కేంద్రంగా భూకంపం సంభవించింది. నిద్రలేస్తున్న సమయంలో ఈ ఘటన జరగడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తీవ్రమైన చలి ఉన్నా.. ప్రకంపనలు వస్తామేమో అన్న భయంతో ఇండ్లు విడిచి వచ్చారు. భూకంపం వల్ల జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. నేషనల్ సెంటర్ ఫర్ సెసిమాలజీ ప్రకారం ఆ భూకంప కేంద్రం భాగేశ్వర్. 10 కిలోమీటర్ల లోతులో భూమి కంపించడం వల్ల ప్రకంపనలు చాలా బలంగా వచ్చాయి. భాగేశ్వర్‌కు సుమారు 174 కిలోమీటర్ల దూరంలో ఉన్న రిషికేశ్, 185 కిలోమీటర్ల దూరంలో ఉన్న హరిద్వార్‌లోనూ ప్రకంపనలు నమోదు అయ్యాయి. హరిద్వార్, రిషికేశ్ ప్రాంతాల్లో జనం ఇండ్ల నుంచి బయటకు పరుగుదీశారు.

# అందరి దృష్టీ ముంబయిపైనే

ముని్సపల్ ఎన్నికలకు
ముగిసిన ప్రచారం...



**ముంబయి :** మహారాష్ట్రలోని 29 మున్సిపల్ కార్పొరేషన్లకు జరగనున్న అత్యంత కీలకమైన ఎన్నికల ప్రచారం మంగళవారం ముగిసింది. అందరి దృష్టి ముంబయిలో జరగబోయే హోరాహోరీ పోరుపైనే కేంద్రీకృతమై ఉంది. ఇక్కడ ఏకమైన థాక్రే కూటమి నుండి బలమైన సవాలు ఎదురవుతున్నప్పటికీ, బిజెపి నేతృత్వంలోని మహాయుతి బిఎంసిపై పట్టు సాధించడానికి గట్టి ప్రయత్నం చేస్తోంది. 893 వార్డులలో విస్తరించి ఉన్న 2,869 స్థానాలకు 15న ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ ఉదయం 7.30 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5.30 గంటలకు ముగుస్తుంది. మొత్తం 3.48 కోట్ల మంది అర్హత కలిగిన ఓటర్లు 15,931 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు. వీరిలో ముంబయిలో 1,700 మంది, పుణెలో 1,166 మంది ఉన్నారు. ఓట్ల లెక్కింపు జనవరి 16న జరుగుతుంది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అధికార కూటమి తరఫున ప్రచారానికి నాయకత్వం వహించి, మహా యుతి అభ్యర్థుల కోసం ప్రచారం చేయడానికి రాష్ట్రమంతటా పర్యటించారు. మహాయుతి కూటమిలో మూడవ భాగస్వామి అయిన ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపిని 'హిందూయేతర' ఓటర్లను ఆకర్షించడానికి వ్యూహాత్మకంగా దూరంగా ఉంచారని పరిశీలకులు తెలిపారు. ఈ ఎన్నికలకు ముందు 20 సంవత్సరాల తర్వాత విడిపోయిన బంధువులైన ఉద్ధవ్, రాజ్ థాక్రే మరాఠీ ఓట్లను ఏకీకృతం చేయడానికి తమ ప్రయత్నాలలో దృఢంగా ఉంటూ తిరిగి ఏకమయ్యారు. అదే సమయంలో ఎన్‌సిపిలోని ప్రత్యర్థి వర్గాలు పుణె, పింప్రి–చింద్వాడ, పర్భణి ఎన్నికల కోసం చేతులు కలిపాయి. గమనించదగ్గ విషయం ఏమిటంటే, 2022లో జరిగిన చీలిక తర్వాత శివసేనకు ఇది మొదటి బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి) ఎన్నిక. ఆ చీలికలో పార్టీ నాయకుడు ఏక్‌నాథ్ షిండే మెజారిటీ శాసనసభ్యులు, పార్టీ పేరు, గుర్తుతో పార్టీని విడిచిపెట్టారు. అవిభక్త శివసేన దేశంలోనే అత్యంత సంపన్న పౌర సంస్థను 25 సంవత్సరాలు పాలించింది.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కూడా ముంబయిలో తన మహా వికాస్ అఘాడీ మిత్రపక్షాలైన శివసేన (యుబిటి), ఎన్‌సిపి (ఎస్‌పి) నుండి బయటకు వచ్చి బలమైన ప్రతిబింబాన్ని ప్రదర్శించింది. ఈ జాతీయ పార్టీ రాజధానిలో ప్రకాష్ అంబేద్కర్ వంచిత్ బహుజన్ అఘాడి (విబిఎ), రాష్ట్రీయ సమాజ్ పక్షతో పొత్తు పెట్టుకోగా, నాగపూర్‌లో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకుంది. 29 మున్సిపల్ కార్పొరేషన్లకు ఆరేళ్లకు పైగా విరామం తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి — వాటి పదవీకాలం 2020 నుండి 2023 మధ్య ముగిసింది. వీటిలో తొమ్మిది భారతదేశంలో అత్యంత పట్టణీకరణ చెందిన ప్రాంతమైన ముంబయి మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్)లో ఉన్నాయి. ఛత్రపతి శంభాజీనగర్, నవీ ముంబై, వసాయివిరార్, కళ్యాణ్–డోంబివ్లి, కొల్హాపూర్, నాగ్‌పూర్, ముంబై, సోలాపూర్, అమరావతి, అకోలా, నాసిక్, పింప్రిచింద్వాడ పూణే, ఉల్హాస్‌నగర్, థానే, చంద్రపూర్, పర్భణి, మీరాభయందర్, నాందేడ్–వాఘాలా, పన్వేల్, భివండి–నిజాంపూర్, లాతూర్, మాలేగావ్, సాంగ్లీమిరాజ్‌కుప్వాడ జలగావ్, అహిల్యానగర్, ధూలే, జల్నాష ఇచల్‌కరంజి నగరాలు ఎన్నికల బరిలో ఉన్నాయి. తెలంగాణ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ఎఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, తమిళనాడు బిజెపి నాయకుడు కె అన్నామలై ఈ ఎన్నికలకు స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్నారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీలు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ రాష్ట్రవ్యాప్తంగా తమ అభ్యర్థుల కోసం ప్రచారం చేయగా, థాకరే సోదరులు ముంబయి, థానే, నాసిక్, ఛత్రపతి శంభాజీనగర్‌పై దృష్టి సారించారు, అక్కడ ఉద్ధవ్ ఒక ర్యాలీలో ప్రసంగించారు.

## ఇకపై 10 నిమిషాల్లో డెలివరీ లేదు

కేంద్రం జోక్యంతో వెనక్కి తగ్గిన
ఈ-కామర్స్ సంస్థలు




**న్యూఢిల్లీ :** 10 నిమిషాల్లో డెలివరీ నిబంధన విషయంలో గిగ్ వర్కర్లకు ఊరట లభించింది. కేంద్ర కార్మిక శాఖ జోక్యంతో ఈ–కామర్స్ సంస్థలు వెనక్కి తగ్గాయి. ఇకపై 10 నిమిషాల డెలివరీ విధానాన్ని నిలిపివేయడానికి బ్లింకిట్ లాంటి ప్రముఖ ఈ–కామర్స్ సంస్థలు అంగీకరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. గిగ్ కార్మికుల రక్షణ, భద్రత, మెరుగైన పని పరిస్థితులను కల్పించే లక్ష్యంతో కేంద్రం ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. పది నిమిషాల డెలివరీ విధానంతో గిగ్ వర్కర్లపై తీవ్రమైన ఒత్తిడి ఉంటోందన్న విమర్శలు ఉన్నాయి. పలువురు ప్రమాదాలకు కూడా గురైనట్లు వార్తలు వచ్చాయి. దీంతో కేంద్ర కార్మికశాఖ జోక్యం చేసుకుంది. మంగళవారం ఢిల్లీలో గిగ్ వర్కర్ల భద్రత విషయంపై బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సహా పలు క్విక్ కామర్స్ సంస్థల ప్రతినిధులతో కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ భేటీ అయ్యారు. పది నిమిషాల డెలివరీ విధానాన్ని నిలిపివేయాలని ఈకామర్స్ సంస్థలను ఆదేశించారు. ఈ క్రమంలోనే పది నిమిషాల నిబంధనను తొలగించడానికి ఆయా సంస్థలను అంగీకరించినట్లు తెలిసింది.

**మారిన బ్లింకిట్ ట్యాగ్‌లైన్**

కేంద్ర ఆదేశాల మేరకు చర్యలు చేపట్టిన బ్లింకిట్ 10 నిమిషాల విధానాన్ని తొలగిస్తున్నట్లు పేర్కొంది. బ్రాండింగ్ నుంచి తన 10 నిమిషాల ట్యాగ్‌లైన్ తొలగించింది. 10వేలకుపైగా వస్తువులు పది నిమిషాల్లో డెలివరీ అన్న ట్యాగ్‌లైన్‌ను సవరించింది. 30వేలకుపైగా వస్తువులు మీ ఇంటి వద్దకే అన్న నూతన ట్యాగ్‌లైన్‌ను మార్చింది. త్వరలోనే మిగతా ప్లాట్‌ఫామ్‌లు సైతం 10 నిమిషాల డెలివరీ నిబంధనను తొలగించే అవకాశం ఉంది. కాగా, గత కొన్ని వారాలుగా గిగ్ వర్కర్ల పని పరిస్థితులపై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోంది. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశంలో క్విక్ కామర్స్ సంస్థలు అందిస్తున్న 10 నిమిషాల డెలివరీ వ్యవస్థపై ఆప్ ఎంపి రాఘవ్ చద్దా మాట్లాడారు. ఈ పద్ధతిలో గిగ్ కార్మికుల పట్ల ఆయా సంస్థలు దారుణంగా వ్యవహరిస్తున్నాయని అని అన్నారు. డెడ్‌లైన్‌ను అందుకునేందుకు కార్మికులు తీవ్ర ఒత్తిడిలో పాటు కొన్నిసార్లు కఠినమైన వాతావరణంలోనూ పనిచేయాల్సి వస్తోందన్నారు. క్విక్ కామర్స్ యాప్ ఆధారిత డెలివరీ, సేవల సంస్థలపై నియంత్రణలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## కథువాలో ఎదురుకాల్పులు

**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్ కథువా జిల్లాలోని ఒక అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య తాజాగా కాల్పుల పోరు జరిగింది. జనవరి 7న జరిగిన కాల్పుల ఘటన తర్వాత భద్రతా సిబ్బంది ఈ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్నారు. జనవరి 7న కాల్పులు జరిగిన కహోగ్ అటవీ ప్రాంతంలోని కమధ నల్లాకు సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న నజోట్ అటవీ ప్రాంతంలో భద్రతా సిబ్బంది గాలింపు చర్యలు చేపడుతున్నప్పుడు ఈ కాల్పుల ఘటన జరిగిందని వర్గాలు తెలిపాయి. గాలింపు చర్యలు జరుగుతున్న సమయంలో, ఆ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదులు సైనికులపై కాల్పులు జరిపారని వారు చెప్పారు. సైనికులు ఎదురు కాల్పులు జరపడంతో ఇరుపక్షాల మధ్య కొద్దిసేపు తుపాకుల ఘర్షణ జరిగింది. గతంలో జరిగిన కాల్పుల ఘటన నాటి నుండి, భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదుల కోసం దట్టమైన అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్నాయి. ముగ్గురు జైషే మహ్మద్ ఉగ్రవాదులు ఉన్నట్లు భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయని వర్గాలు తెలిపాయి. ఆ ప్రాంత ంలో దాక్కున్న ఉగ్రవాదుల కదలికలను పసిగట్టడానికి సైన్యం డ్రోన్లు మరియు ఇతర నిఘా పరికరాలను ఉపయోగిస్తోంది. ఇదిలా ఉండగా, దక్షిణ కశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలోని గాడోల్ అటవీ నిర్బంధ గాలింపు చర్యలు ప్రారంభించాయి.

## 'ఎంజినరేగాపై' కేంద్రం బుల్డోజర్

పని హక్కు, వేతనాల హక్కు, జవాబుదారీతనం వంటి
రాజ్యాంగ హక్కుల పునరుద్ధరణకు దేశవ్యాప్తంగా
కాంగ్రెస్ ఉద్యమం
'ఎంజి నరేగా బచావో సంగ్రామ్'లో చేరాలని
ప్రజలకు పిలుపు




**న్యూఢిల్లీ :** బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 'ఎంజి నరేగా' పథకంపై 'బుల్డోజర్' నడిపిందని కాంగ్రెస్ మండిపడింది. పని హక్కు, వేతనాల హక్కు, జవాబుదారీతనం వంటి రాజ్యాంగ హక్కులను పునరుద్ధరించడానికి దేశవ్యాప్తంగా తాము చేస్తున్న పోరాటం 'ఎంజి నరేగా బచావో సంగ్రామ్'లో చేరాలని ప్రజలకు పిలుపునిచ్చింది. 'ఎంజి నరేగా బచావో సంగ్రామ్' దేశవ్యాప్తంగా 2.5 లక్షల గ్రామ పంచాయతీలకు, కోట్లాది మంది ప్రజలకు చేరుకుంటుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మంగళవారం ఎక్స్‌లో పేర్కొన్నారు. భారతదేశంలో కోట్లాది మంది ప్రజలకు జీవనాధారంగా మారిన నరేగా పథకంపై ప్రభుత్వం బుల్డోజర్ నడిపిందని ఆరోపించారు. 'ఎంజి నరేగా బచావో సంగ్రామ్'లో ప్రజలు చేరడానికి వీలుగా రమేష్ https://www.mgnregabachao.in అనే లింక్‌ను రమేష్ షేర్ చేశారు. ఈ ప్రచారంలో చేరిన వారు పోర్టల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఒక పిటిషన్‌పై సంతకం కూడా చేసే అవకాశం కల్పించారు. హామీతో కూడిన ఉపాధి, గ్రామీణ సాధికారత అనే దాని ప్రధాన వాగ్దానాన్ని బలహీనపరిచే ఎంజినరేగాకు చేసిన ఇటీవలి మార్పులను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. నరేగా పథకం కోట్లాది కుటుంబాలకు రాజ్యాంగబద్ధమైన పని హక్కు అని దానిని నీరుగార్చొద్దన్నారు. 'పని హామీని పునరుద్ధరించండి; కనీస వేతనాన్ని రోజుకు రూ. 400గా నిర్ణయించండి; పంచాయతీ రాజ్ సంస్థలను బలోపేతం చేయండి; ఎంజి నరేగా స్ఫూర్తిని, ఉద్దేశాన్ని పరిరక్షించడానికి మీ తక్షణ జోక్యం చేసుకోవాలని కోరుతున్నాము' అని రమేష్ తెలిపారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌లు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులతో పాటు ఇతర ముఖ్య సంస్థాగత కార్యకర్తలకు జారీ చేసిన ఒక ప్రకటనలో, కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, 'ఎంజినరేగా బచావో సంగ్రామ్'లో భాగంగా చేపట్టే వివిధ కార్యక్రమాలలో పార్టీ కార్యకర్తలు ఉపయోగించగల నినాదాల జాబితాను, 'కామ్ మాంగో అభియాన్'పై సూచనలను, ఎంజినరేగాపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ వీడియో ప్రకటనను పంచుకున్నారు. 'సంగ్రామంలో భాగంగా నిర్వహించే గ్రామ స్థాయి కార్యక్రమాల సమయంలో ఈ సందేశాన్ని ఎంజి నేరగా కార్మికులందరికీ వినిపించాలి అని వేణుగోపాల్ సోమవారం నాటి తన సందేశంలో పేర్కొన్నారు.

అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 17-ఎపై...

# 'సుప్రీం' భిన్నాభిప్రాయాలు

**న్యూఢిల్లీ :** అవినీతి కేసులో ప్రభుత్వ ఉద్యోగిపై దర్యాప్తు ప్రారంభించడానికి ముందస్తు అనుమతిని తప్పనిసరి చేసే 2018 అవినీతి నిరోధక చట్టం (పిసి యాక్ట్ ) నిబంధన సంబంధిత రాజ్యాంగ చెల్లుబాటుపై సుప్రీంకోర్టు మంగళవారం భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసింది. అవినీతి నిరోధక చట్టంలోని 'సెక్షన్ 17ఎ' రాజ్యాంగ విరుద్ధమని, దానిని కొట్టివేయాలని జస్టిస్ బి.వి.నాగరత్న పేర్కొనగా, జస్టిస్ కె.వి. విశ్వనాథన్ నిబంధనను రాజ్యాంగ బద్ధంగా పేర్కొంటూ నిజాయితీపరులైన అధికారులను రక్షించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. 2018 జులైలో ప్రవేశపెట్టబడిన అవినీతి నిరోధకచట్టం 1988లోని సెక్షన్ 17ఎ, కాంపిటెంట్ అథారిటీ నుంచి ముందస్తు అనుమతి లేకుండా అధికారిక విధులను నిర్వర్తించడంలో చేసిన సిఫార్సుల కోసం ఒక ప్రభుత్వ ఉద్యోగిపై ఏదైనా 'విచారణ'లేదా దర్యాప్తును' నిషేధిస్తుంది. అవినీతి నిరోధక చట్టంలోని సవరించిన సెక్షన్ 17ఎ చెల్లుబాటును సవాల్‌చేస్తూ సెంటర్ ఫర్ పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (సిపిఐఎల్) అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. ముందస్తు అనుమతిని తప్పనిసరి చేయడం అవినీతి నిరోధక చట్టానికి విరుద్ధమని, విచారణను జప్తు చేస్తుందని, అవినీతిపరులను నిరసిస్తుందని జస్టిస్ నాగరత్న అన్నారు. 'సెక్షన్ 17ఎ రాజ్యాంగవిరుద్ధమని, దానిని కొట్టివేయాలని, ముందస్తు అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని, ముందస్తు అనుమతి అవసరం చట్టానికి సంబంధించిన లక్ష్యానికి విరుద్ధమని, ఇది విచారణను ముందస్తుగా మూసివేస్తుందని, నిజాయితీపరులను, ఎలాంటి రక్షణ అవసరంలేని నిజాయితీపరులను రక్షించడానికి ప్రయత్నించడం కంటే అవినీతిపరులను రక్షిస్తుందని జస్టిస్ బి.వి.నాగరత్న అన్నారు. జస్టిస్ విశ్వనాథన్ మాట్లాడుతూ సెక్షన్ 17ఎను కొట్టివేయడం అంటే 'శిశువును స్నానం చేసే నీటితో పాటు బయటకు విసిరేసినట్టే అవుతుందని, వ్యాధి కంటే వైద్యం దారుణంగా ఉంటుంది' అని అన్నారు. సెక్షన్ 17ఎ రాజ్యాంగబద్ధంగా చెల్లుబాటు అవుతుందని, అయితే అనుమతిని లోక్‌పాల్ లేదా రాష్ట్ర లోకాయుక్త నిర్ణయించాలి...ఈ నిబంధన రక్షణ నిజాయితీపరులైన అధికారుల చేతులను బలోపేతం చేస్తుంది. అలాగే అవినీతి పరులను చట్టం ముందు నిలబెట్టేలా చేస్తుంది. ఇది పరిపాలనా యంత్రాంగం దేశ సేవ కోసం ఉత్తమ ప్రతిభను ఆకర్షిస్తుందని హామీ ఇస్తుంది' అని జస్టిస్ విశ్వనాథన్ అన్నారు. ఈ కేసును ఇప్పుడు భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) ముందుంచి తుది నిర్ణయం కోసం ఈ అంశాన్ని విచారించడానికి పెద్ద బెంచ్‌ను ఏర్పాటు చేయమని కోరుతున్నామని బెంచ్ విన్నవించింది. 'మేం వ్యక్తం చేసిన విభిన్న అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని, ఈ విషయంలో తలెత్తే సమస్యలను కొత్తగా పరిశీలించడానికి తగిన బెంచ్‌ను ఏర్పాటు చేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి ముందు ఈ విషయాన్ని ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశిస్తున్నాం' అని ధర్మాసనం పేర్కొంది. సమర్థవంతమైన అధికారం కలిగిన ప్రభుత్వం నుంచి సాధారణంగా ఆంక్షలు రాకపోవడంతో అవినీతి నిరోధక చట్టాన్ని నిబంధనలు నిర్వీర్యంచేశాయని ఎన్‌జిఒ తరపున హాజరైన న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదించారు. కేంద్ర తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు.

## 'సుప్రీం' ఆదేశాల మేరకు నడుచుకుంటాం


జూన్ 30లోగా ఐదు కార్పొరేషన్లకు
ఎన్నికలు నిర్వహిస్తాం : డికె

**బెంగళూరు :** గ్రేటర్ బెంగళూరు అథారిటీ (జిబిఎ) పరిధిలో ఉన్న ఐదు నగర కార్పొరేషన్లకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎన్నికలను జూన్ 30లోగా నిర్వహిస్తామని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ స్పష్టం చేశారు. అయితే ఈ ఎన్నికల్లో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నడుచుకుంటుందని తెలిపారు. బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రిగా, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా ఉన్న శివకుమార్ నగరంలోని ఐదు కార్పొరేషన్లలోనూ కాంగ్రెస్ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం సుప్రీం కోర్టు కర్ణాటక ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని జూన్ 30లోగా బెంగళూరు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ఆదేశించింది. గతంలో ఉన్న బృహత్ బెంగళూరు మహానగర పాలిక (బిబిఎంపి) కింద ఎన్నికైన మునుపటి పాలకవర్గం పదవీకాలం సెప్టెంబర్ 10, 2020న ముగిసింది. అప్పటి నుండి ప్రభుత్వం నియమించిన ఒక నిర్వాహకుడు దాని రోజువారీ వ్యవహారాలను చూసుకుంటున్నారు. గతంలో ఉన్న ఒకే బృహత్ బెంగళూరు మహానగర పాలిక (బిబిఎంపి) స్థానంలో, సెప్టెంబర్ 2025లో గ్రేటర్ బెంగళూరు అథారిటీ (జిబిఎ) కింద బెంగళూరును సెంట్రల్, ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ అనే ఐదు కొత్త మునిసిపల్ కార్పొరేషన్లుగా విభజించారు.

ప్రతి కుక్క కాటుకూ

## పరిహారం చెల్లించాల్సిందే

రాష్ట్రాలకు సుప్రీంకోర్టు హెచ్చరిక



**న్యూఢిల్లీ:** జాతీయ స్థాయిలో వివాదాస్పదంగా మారిన వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇకపై కుక్కల దాడిలో గాయపడిన లేదా మరణించిన వారి కుటుంబాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే భారీ పరిహారం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. వీధి కుక్కల నియంత్రణలో నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీ చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. గత ఐదేళ్లుగా వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి ఉన్న నిబంధనలను రాష్ట్రాలు సరిగా అమలు చేయకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తినట్లు అభిప్రాయపడింది. కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం తెలిపింది. అదే విధంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి శునకాలపై ప్రేమ ఉంటే వాటిని ఇంటికి తీసుకెళ్లి పెంచుకోమని సూచించింది. రోజురోజుకు పెరుగుతున్న వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని తెలిపింది. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించబోమని స్పష్టం చేసింది. మరోవైపు, వ్యవస్థీకృత ప్రాంతాలు, రోడ్లపై సంచరించే జంతువులను తొలగించాలన్న కోర్టు ఉత్తర్వును సవరించాలని కోరుతూ దాఖలైన అనేక పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. గుజరాత్‌కు చెందిన ఒక న్యాయవాదిని పార్కులో కుక్క కరిచిందని, దాన్ని పట్టుకోవడానికి అధికారులు వెళ్లినప్పుడు జంతు ప్రేమికులు వారిపై దాడి చేశారని న్యాయస్థానం పేర్కొంది. నాలుగు రోజులుగా ఈ విషయంపై వాదనలు వింటున్నామని పేర్కొంది. అయితే, కార్యకర్తలు, ఎన్జీఓలు తమను ముందుకు సాగనివ్వడం లేదని, దీంతో కేంద్ర, రాష్ట్రాల అభిప్రాయాలను వినలేకపోతున్నామని న్యాయస్థానం విచారం వ్యక్తం చేసింది. 'న్యాయవాదులందరికీ మా అభ్యర్థన ఏమిటంటే, కేంద్ర, రాష్ట్ర అధికారులపై ఉత్తర్వులు జారీ చేయనివ్వండి. ఈ సమస్య గురించి చర్చించడానికి రాష్ట్రాలు, కేంద్రంతో మేము చర్చించాలి. ఎందుకంటే సమస్య వెయ్యి రెట్లు పెరిగింది. కాబట్టి తదుపరి కార్యచరణ కోసం ముందుకు సాగనివ్వండి' అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అంతకు ముందు, వీధిలో ఉన్న ప్రతి కుక్కను తరలించాలని తాము చెప్పలేదని గతంలో ఇచ్చిన ఆదేశాలపై అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. కేవలం సంస్థలు, కార్యాలయాల నుంచి మాత్రమే వాటిని తరలించమన్నామని పేర్కొంది. అదేవిధంగా జంతువుల జనన నియంత్రణకు సంబంధించిన నిబంధనలపై ప్రధానంగా దృష్టి పె ట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

ప్రజాపక్షం
Telugu National Daily
మహబూబ్‌నగర్
బుధవారం
14-01-2026
www.prajapaksham.in


# అమెరికా సామ్రాజ్యకాంక్షకు పరాకాష్ట!

వెనెజులాకు తానే తాత్కాలిక అధ్యక్షుడినంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం అగ్రరాజ్య అరాచకానికి, సామ్రాజ్యవాదానికి పరాకాష్ట. స్వేచ్ఛాయుత పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, స్వేచ్ఛా మార్కెట్, సంక్షేమ రాజ్యం విరాజిల్లుతాయని ఇంతకాలం వాదిస్తున్న ఉదారవాదులను కూడా అమెరికా యుద్ధ పిపాస దిగ్భ్రాంతికి గురి చేస్తున్నది. పెట్టుబడి అనేకానేక రూపాలు మార్చుకొని, ఇప్పుడు వికృతమైన 'బందిపోటు' దశకు చేరింది. ఆర్థిక దోపిడీ, వనరులను కొల్లగొడుతున్న పెట్టుబడిదారీ విధానానికి పరాకాష్ట సామ్రాజ్యవాద దురహంకారం. దీని ఫలితమే బహిరంగ దౌర్జన్యం, అంతర్జాతీయ చట్టాల్ని తుంగలో తొక్కడం, ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని దోచుకోవడం. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం ఆయన నివాసం నుంచే అపహరించడం, ఆధునిక ప్రపంచ చరిత్రలో ఎప్పుడూ చూడని స్థాయి దౌర్జన్యానికి నిదర్శనం. ఇది ఒక దేశంపై దాడి మాత్రమే కాదు... తన మాట వినకుంటే ఎవరికైనా ఇదే పరిస్థితి తప్పదని ప్రపంచానికి అమెరికా ఇచ్చిన హెచ్చరిక కూడా. అమెరికా తెంపరితనం ఇదే మొదటిసారి కాదు. ఇరాక్‌లో సద్దాం హుస్సేన్‌ను తొలగించి ఉరితీయడం, లిబియాలో గద్దాఫీని హత్య చేయించడం, సిరియాను పాక్షికంగా ఆక్రమించడం, పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ మానవ హక్కుల హననానికి పాల్పడడం... ఇలా ఎన్నో దుర్మార్గాలు. ప్రపంచంపై ఆధిపత్యానికి దుష్టపన్నాగాలు. భూగోళంలో ఎక్కడైనా సరే, వనరులు ఉన్న రాజ్యాలపై అమెరికా కన్ను పడుతుంది. వ్యాపారం పేరుతో దోపిడిని విచ్చలవిడిగా సాగిస్తుంది. కాదని ఎదురు తిరిగితే, రసాయన ఆయుధాలు లేదా మాదక ద్రవ్యాలు పేరుతో దాడులు చేస్తుంది. వెనెజులా ఉదంతంతోనో.. ట్రంప్ ప్రకటనతోనే అమెరికా వికృత చేష్టలు మొదలు కాలేదు. సద్దాం, గద్దాఫీ, పాలస్తీనా, సిరియా ఘటనలన్నీ ట్రంప్ కంటే ముందే జరిగాయి. యూరప్‌లోని లిబరల్ ప్రభుత్వాలు కూడా వీటికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మద్దతిచ్చాయి. మదురో అపహరణ విషయంలోనూ జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్ మౌనం దాల్చడం ద్వారా అంగీకారం తెలిపాయి! ఐక్యరాజ్య సమితి కోరలు లేని పాము.. అమెరికా దేగకు చిక్కుకున్న పాము. అంతర్జాతీయ చట్టం ఓ నాటకం. ప్రపంచ శాంతి ఓ బూటకం. మదురో నియంతనా? కాదా? అని నిర్ధారించే అధికారం అమెరికాకు ఎవరిచ్చారు? ఒక దేశంలో ప్రజాస్వామ్యం ఉందా? లేదా? అనేది ఆ దేశ ప్రజలు నిర్ణయించాలి. అమెరికా సైన్యం కాదు. మదురో ప్రధాన ప్రత్యర్థి మరియా మచాడోకు ప్రజాభిమానం లేదని ట్రంప్ స్వయంగా అంగీకరించారు. అంటే, మదురోకు ప్రజల మద్దతు ఉందని అర్థం కదా? ప్రజల మద్దతు ఉన్న మదురో దుర్మార్గుడు ఎలా అవుతాడు. ఇది ఏ రాజకీయ తర్కం? నిజానికి, వెనిజులాకు ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలు ఉన్నాయి. ప్రపంచ మొత్తం నిల్వల్లో సుమారు 18 శాతం వాటా ఉంది. వాటిపై అమెరికా కన్నుపడింది. హ్యూగో చావెజ్ 20 ఏళ్ల క్రితమే నూనె క్షేత్రాలను జాతీయం చేసి అమెరికా కార్పొరేషన్‌లను తరిమికొట్టాడు. ట్రంప్ ఇప్పుడు మళ్లీ వాటిని తమ కార్పొరేషన్‌ల స్వార్థం కోసం స్వాధీనం చేసుకుంటున్నాడు. ట్రంప్ ఏ హక్కుతో వెనిజులాలో హుకుం జారీ చేస్తున్నారో వివరణ కావాలి. గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థతో పెరిగిన సామ్రాజ్యవాద అసలు రంగు ట్రంప్ మాటల్లో బయటపడుతున్నది. నియంత పాలన లేదా మాదక ద్రవ్యాల విక్రయాలు... అంతర్యుద్ధాలు లేదా మానవ హక్కుల ఉల్లంఘన.. ఏదో ఒక కారణం చెప్పి, అబద్ధాన్ని నిజంగా ప్రచారం చేసి, ప్రభుత్వాలను కూలగొట్టడం అమెరికాకు ఆటగా మారింది. సిఐఎతో అవసరమైన నాటకాన్ని ఆడించడం అలవాటుగా మార్చుకుంది. గ్వాటెమాలాలో అర్బెంజ్, ఇరాన్‌లో మొసాడెగ్, కాంగోలో లుముంబా లేదా చిలీలో అలెండే.. దేశం ఏదైనా, నేత ఎవరైనా, అమెరికా జోక్యం తప్పనిసరి. వనరులను కొల్లగొట్టడం లేదా ఆయా దేశాలను యుద్ధ అవసరాలకు వాడుకోవడం అగ్రరాజ్యం అనుసరిస్తున్న వాణిజ్య నీతి. మదురోను అపహరించడం కూడా అందులో ఓ భాగమే!. క్యూబా, మెక్సికో, కొలంబియా తదితర దేశాలను సైతం ట్రంప్ బెదిరించడం భవిష్యత్ ప్రమాదాలకు సంకేతం. అమెరికా వనరుల దోపిడీ ఖండాలు దాటుతున్నది. సామ్రాజ్యవాదం ఎల్లలు లేకుండా పడగ విసురుతున్నది. కానీ, ఒకప్పటి మాదిరి ప్రపంచం ఇప్పుడు ప్రేక్షకపాత్ర పోషించడం లేదు. అమెరికా దుర్మార్గపు చర్యలను ఎన్నో దేశాలు ఎండగడుతున్నాయి. మదురో స్థానంలో పాలనా బాధ్యతలు చేపట్టిన డెల్సీ రోడ్రిగ్జ్ అమెరికా ఆదేశాలను తిరస్కరించారు. మదురో విడుదలకు డిమాండ్ చేస్తున్నారు. వెనిజులా మొత్తం ఒక్కటై, అమెరికాపై నిరసన వ్యక్తం చేస్తున్నది. అరబ్ ప్రపంచంలోనూ సామ్రాజ్యవాద జోక్యం కోరుకున్న ఫలితాలను ఇవ్వలేదు.. అక్కడ కూడా ప్రజల ప్రతిఘటన కొనసాగుతోంది. సామ్రాజ్యవాదం బందిపోటుగా రూపాంతరం చెందడం ఒక తాత్కాలిక విజృంభణ మాత్రమే. ఇది ప్రపంచ ప్రజల దీర్ఘకాలిక అంగీకారాన్ని పొందలేను. ఎందుకంటే ఇది న్యాయం కాదు. చట్టం కాదు. నాగరికత కాదు.. కేవలం దోపిడీ మాత్రమే. ప్రపంచ ప్రజలు, ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలు, మరోసారి కాలనీలుగా మారేందుకు సిద్ధంగా లేవు. చరిత్రలో సామ్రాజ్యవాదం ఎప్పుడూ ప్రతిఘటలనే ఎదుర్కొంది. ఇప్పుడూ అదే జరుగుతుంది. ట్రంప్‌లు, వారి వారసులు, ఎంత బలంగా కనిపించినా, ప్రజల సంకల్పం ముందు నిలబడలేరు. ప్రపంచం మళ్లీ స్వేచ్ఛ వైపు కదలడం అనివార్యం.



## భూతల దాడులకు కూడా సిద్ధం

పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలు లక్ష్యంగా గత ఏడాది చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతోంది. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా సమర్థవంతంగా తిప్పికొడతాం. పాకిస్థాన్ ఎలాంటి పొరపాట్లు చేసిన ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ ఆర్మీ మోహరించిన బలగాలు భూతల దాడులు చేసేందుకు కూడా సన్నద్ధంగా ఉన్నాయి. జమ్ముకశ్మీర్‌లోని నౌషెరా-రాజౌరి సెక్టార్‌లో తాజాగా పాకిస్థాన్ వైపు నుంచి వచ్చిన డ్రోన్‌ల సంచారానికి సంబంధించి పాక్‌ను కంట్రోల్‌లో ఉండాల్సిందిగా చెప్పాం.

భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది



# కార్పొరేట్ కంపెనీల చేతిలో వ్యవసాయం

1990కి పూర్వం భారతదేశ వ్యవసాయం స్వయం సమృద్ధి సాధించి రైతులే శాస్త్రవేత్తలుగా, రైతుల ఇండ్లే విత్తన భాండాగారాలుగా విలసిల్లి వ్యవసాయం మరియు గ్రామాలు ఎవరి మీద ఆధారపడకుండా 'మూడు పూలు ఆరు కాయలుగా' నడిచేవి. హరిత విప్లవంతో పంటలలో దిగుబడి పెరిగిన మాట వాస్తవమే! కానీ రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడకం పెరిగింది. 1990 తర్వాత నూతన ఆర్థిక సరళీకృత విధానంతో వ్యవసాయ రంగంలోకి పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీల రూపంలో విత్తనాల కంపెనీలు, పెస్టిసైడ్స్, ఎరువుల కంపెనీలు, రైస్,ఆయిల్ మిల్లులు, వ్యవసాయ పనిముట్ల తయారు చేసే కంపెనీల రూపంలో వ్యవసాయ రంగంలోకి ప్రవేశించి ఈ రోజు ఆ కార్పొరేట్ కంపెనీలన్నీ వ్యవసాయ రంగాన్ని శాసిస్తున్నాయి. ఈ రోజు ఇంటికి సంబంధించిన కూరగాయలను పెట్టుకోవాలన్నా దగ్గరలో ఉన్న పట్టణానికి వెళ్లి విత్తన షాపులలో విత్తనాలు తెచ్చుకొని కూరగాయలు పెడుతున్నాము అంటే కార్పొరేట్ కంపెనీలు మన ఇంట్లో ఉండే విత్తనాలను లాగేసుకొని మన పాలకూర విత్తనాలకోసం పట్నం పోవాల్సి వస్తుంది. ఈ రోజు ప్రతి పంట పెట్టడానికి విత్తనాల కంపెనీల మీద ఆధారపడడం, ఆధారపడేటట్లు చేసిన ప్రభుత్వాలు, కార్పొరేట్ కంపెనీలు ప్రజల జీవన విధానాలపైన పెత్తనంసాధిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు.

గ్రామాలలో ఉదయం పాలకేంద్రం వద్ద పాలు లభిస్తే ఒకటి, రెండు గంటల తర్వాత ఊర్లలో పాలు దొరికే పరిస్థితి లేదు! కానీ గ్రామాలలో సైతం కూరగాయలు, పాలు, పెరుగు,మాంసం లాంటి వస్తువులు దొరకక పై వస్తువులన్నీ పట్టణాల నుండి వచ్చి గ్రామీణ ప్రాంతాల దుకాణాలలో 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయి. గ్రామాలలోని దుకాణాలలో పాలు, పెరుగుతో పాటు బియ్యం బస్తాలు అమ్మడం అంటే కార్పొరేట్ కంపెనీలు ఎక్కడిదాకా విస్తరించాయో మనకు అర్థమవుతుంది.

ఇప్పుడు వ్యవసారంగాన్ని పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్, విత్తనాల కంపెనీలు వ్యవసాయ రంగాన్ని ఏలుతున్నాయి. కనీసం రైతులకు కూడా వారి ఇంటికి సరిపోయే పంటలను పురుగుల మందులు, రసాయనిక ఎరువులు లేకుండా పంట పండించుకోలేని స్థితికి రైతులు వచ్చారు. కానీ ఇప్పుడు ఆరోగ్యం పేరుతో సామాజిక అవగాహన ఉన్న మరియు చదువుకున్న సమాజం ప్రకృతి, సేంద్రియ పద్ధతి ద్వారా పండించిన ఆహార పంటలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్యానికి కాపాడుకునే పనిలో పడ్డారు. గతంలో ఉండే వ్యవసాయ రంగాన్ని నాశనం చేసి ఇప్పుడు మళ్ళీ ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లాలని ఉపన్యాసాలు ఇస్తూ రైతులకు సూచనలు చేస్తున్నారు సరే! సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయానికి పశుసంపద, సేంద్రియ ఎరువులు దూరం చేసి నేడు రైతులు కూడా పశు సంపదను పెంచడానికి ఎరువుల్ని సేకరించడానికి సిద్ధంగా లేరు. దీనికి తోడు ప్రకృతి, సేంద్రియ వ్యవసాయంతో కొన్ని పంటల వరకు దిగుబడి తక్కువగా వస్తుంది, ఆ నష్టాన్ని ఎవరు భరించాలి? రైతులే ఎందుకు భరించాలి? ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్ళించే ప్రయత్నాలు చేస్తే వ్యవసాయంతో వ్యాపారం చేస్తున్న కార్పోరేట్ కంపెనీలు ఊరుకుంటారా!

**ఈ కార్పోరేట్ కంపెనీల మీద ఆధారపడ్డ వ్యవసాయం వలన నష్టాలు:**

పెట్టుబడులు పెరగడంతో రైతుల ఆత్మహత్యలకు పెరుగుతున్నాయి, పెస్టిసైడ్స్ రసాయనక ఎరువులు వాడకం మూలంగా భూమిలో సేంద్రియ కర్బనం తగ్గిపోతుంది.

వ్యవసాయరంగం కార్పోరేట్ కంపెనీ మీద ఆధారపడడం, దేశీ విత్తనాలు కనుమరుగవుతున్నాయి. పెస్టిసైడ్స్ వాడడం మూలంగా రోగాల బారిన పడుతున్నాం. కేన్సర్, కిడ్నీ, షుగర్, బిపి లాంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నాం. సంతాన సమస్య కూడా పెరుగుతుంది. 'Old is gold'అన్నట్లుగా పాత వ్యవసాయ పద్ధతులే సమాజానికి శ్రేయస్కరం. 'వ్యవసాయం రైతుల చేతిలో ఉండాలి కార్పొరేట్ చేతులలో కాదు'. ప్రభుత్వాలే ప్రకృతి సేంద్రియ వ్యవసాయాలకు ప్రోత్సాహాలను ప్రకటించి రైతులను ప్రోత్సహించాలి.

**పులి రాజు**, 9908383567.

# ఏ దేవుడూ ఈ విశ్వాన్ని సృష్టించలేదు : స్టీఫెన్ హాకింగ్



ప్రొ॥ దేవరాజు మహారాజు

ఈ విశ్వానికి ఏదేవుడి అవసరం రాలేదని, అది తనకు తానే తన అస్తిత్వాన్ని నిలుపుకుంటూ వస్తున్నదని ప్రఖ్యాత బ్రిటీష్ భౌతిక శాస్త్ర సిద్ధాంత కర్త స్టీఫెన్ హాకింగ్ తన 'గ్రాండ్ డిజైన్' అనే గ్రంథంలో రాశారు. ఇది ఆయన మరో అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త లియొనార్డో మ్లొడినోవ్‌తో కలిసి రాసిన పుస్తకం. 'బిగ్ బ్యాంగ్' ఎలా జరిగిందన్న విషయాన్ని చర్చిస్తూ అనేక సార్లు, అనేక ఇంటర్వ్యూలలో కూడా ఆయన ఈ విషయం చెప్పారు. తప్పని సరైన పరిస్థితుల్లో కొన్ని భౌతిక సూత్రాలకు అనుగుణంగా ఈ విశ్వం రూపుదిద్దుకుంది. కాలక్రమంలో అనేకానేక పరిణామాల ఫలితంగానే సృష్టి జరిగింది– అంతేగాని, ఏ దేవుడో ఈ విశ్వాన్ని, ఈ గ్రహాల్ని, ఈ జీవుల్ని తీరికగా కూర్చుని సృష్టించలేదు – అని స్టీఫెన్ హాకింగ్ చెప్పారు.

I BELIEVE THE SIMPLEST EXPLANATION is, THERE IS NO GOD. NO ONE CREATED THE UNIVERSE AND NO ONE DIRECTS OUR FATE. THIS LEADS ME A PROFOUND REALIZATION THAT THERE PROBABLY IS NO HEAVEN AND NO AFTER LIFE EITHER. WE HAVE THIS ONE LIFE TO APPReCIATE THE GRAND DESIGN OF THE UNIVERSE AND FOR THAT, i am EXTREMeLY GREATFUL

– STEPHEN HAWKING.

(సులభంగా అర్థం అయ్యేట్లు చెప్పుకోవాలంటే, దేవుడనే వాడు లేడు. ఇది నా గట్టి నమ్మకం . ఈ విశ్వాన్ని ఎవరూ సృష్టించలేదు. మన 'విధిరాత' అనేది ఏదీ లేదు. దాన్ని ఎవరూ అజమాయిషీ చేయడం లేదు. అందువల్ల, నేను ప్రగాఢంగా విశ్వసించేదేమంటే, బహుశా స్వర్గం లేదు. మరణానంతర జీవితం కూడా లేదు. అద్భుతమైన ఈ విశ్వ రహస్యాల్ని, అమరికల్ని అర్థం చేసుకోవడానికి మనకు ఈ ఒక్క జీవితమే ఉంది. అందుకు నా కృతజ్ఞతా భావాన్ని తెలుపుకుంటున్నా ను.


**– స్టీఫెన్ హాకింగ్**( 8 జనవరి 1942– 14 మార్చి 2018)

1988లో 'ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్' పుస్తకంతో విశ్వ ఖ్యాతి నార్జించుకున్న స్టీఫెన్ హాకింగ్ కాస్మోలజీ (COSMOLOGY) గురించి, బ్లాక్ హోల్స్ (BLOCK HOLES) గురించి, క్వాంటమ్ గ్రావిటీ (QUANTUM GRAVITY) గురించి ఎన్నో విషయాలు చెప్పారు. అయితే అప్పటికి ఆయన – ''దేవుడి మెదడు పనితీరును తెలుసుకుంటే మనకు ఎన్నో కొత్త విషయాలు తెలుస్తాయి. శాస్త్రవేత్తలు, సగటు మనుషులు అందరూ కలిసి చర్చించి, ఆ దేవుడి మెదడు పనితనం గూర్చి ఒక అవగాహనకు రావల్సి ఉంది'' – అని అన్నారు. కాని, పాతికేళ్లకు పైగా కాలం గడిచిన తర్వాత – నిరంతర అధ్యయనం, పరిశీలనల్లో నిమగ్నమై ఉంటూ వస్తున్న స్టీఫెన్ హాకింగ్, ''తన ఆలోచనలకు నిర్దుష్టమైన ఆధారాలు దొరికాయనీ, ఈ విశాల విశ్వం వైజ్ఞానిక సూత్రాలకు అనుగుణంగానే రూపొందిందనీ, మరోవిధంగా రూపొందలేదని''– స్పష్టం చేశారు. ఒకప్పుడు దేవుడి మెదడు పనితీరు దగ్గర ఆగిపోయిన ఆయన, ''ఈ సృష్టి జరగడానికి దేవుడి ప్రమేయం ఏమీ లేదని'' నిక్కచ్చిగా నిర్ధారిస్తూ చెప్పారు. అయితే, తను చెప్పిన విషయం కొందరికి సమ్మతం కాకపోతే, భగవంతుడి ప్రభావంలోంచి బయటపడలేనివారు ఉంటే.. తను చెప్పే ఈ 'వైజ్ఞానిక సూత్రాలనే' వారు భగవంతుడిగా భావించుకోవచ్చు. కాని, వారనుకొనే భగవంతుడెవరూ లేరన్నది స్పష్టం! ఆ విషయం అర్థం చేసుకుంటే మంచిది!! – అని కూడా అన్నారు.

సర్ ఐజాక్ న్యూటన్ (Isaac Newton 14 Jan 1643–31 March 1727) చెప్పిన ప్రకారం–''స్వతహాగా ఈ భూమికి గురుత్వాకర్షణ శక్తి ఉంది. దానివల్లనే అది తనకు తానుగా తనను రూపొందించుకుని, జీవరాసులు పుట్టి పెరగడానికి కారణమైంది.'' అని సృష్టి ప్రారంభమైన క్షణాల్ని హాకింగ్–'బిగ్ బ్యాంగ్'గా అభివర్ణించారు. స్టీఫెన్ హాకింగ్ మాత్రమే కాదు, జార్జి ఎల్లిస్ (George Ellis), రోగర్ పెన్‌రోస్ (sir Roger penrose), రిచర్డ్ డాకిన్స్ (Richard Dawkins) వంటి శాస్త్రవేత్తలు కూడా ఇదే అభిప్రాయం వెల్లడించారు. ఆస్ట్రేలియాకు చెందిన మానవ వాది ఫిలిప్ ఆడమ్స్ (Phillip A.H.Adams) మెల్‌బోర్న్‌లో జరిగిన గ్లోబల్ ఎథీస్ట్ కాంగ్రెస్‌లో ఒక ప్రశ్న వేశారు. ''ఈ ప్రపంచానికీ, జీవరాశులన్నింటికీ మూలం – ''భగవంతుడు'' – అని చెపుతున్నారు కదా! సరే, ఒక్క క్షణం ఒప్పుకుందాం. మరి, భగవంతుడికి కూడా ఏదో ఒక మొదలు ఉండాలి కదా? అతని ప్రారంభం ఎక్కడా? అతణ్ణి సృష్టించింది ఎవరూ?'' అని! ఆ ప్రశ్నకు ఎవరూ సమాధానం చెప్పలేకపోతున్నారు కదా? ఇక చార్లీ చాప్లిన్ (Charlie Chaplin 1889–1977) ఇదే విషయం మీద ఏమన్నారో చూడండి. ''కేవలం నా ఇంగితజ్ఞానం వల్లనే నేను దేవుణ్ణి నమ్మను. అంతే కాదు, సంబంధిత ఇతర శక్తుల్ని కూడా నమ్మను'' – అని ప్రకటించారు. అమాయకత్వం, మానవత్వం, మంచితనం, జాలి, దయ, ప్రదర్శించి, నవ్వించి నవ్వించి, ఏడిపించే చార్లీ చాప్లిన్ ఆ మాట అన్నాడంటే మనం తప్పకుండా ఆలోచించాల్సిందే! ''మత ప్రాతిపదికన యుద్ధాలు జరుగుతున్నాయంటే, వారి ఊహల్లో నిలుపుకున్న దేవుళ్ళలో ఎవరు గొప్పవారో తేల్చుకోవడానికి కయ్యానికి కాలుదువ్వుతున్నారన్న మాట!'' – అని ఎద్దేవా చేశారు పాలస్తీనా విమోచననోద్యమ నాయకుడు – యాసర్ అరాఫత్.

ఈ శతాబ్దంలోనే అత్యున్నత స్థాయి జ్ఞాన సంపన్నుడిగా గుర్తింపబడ్డ స్టీఫెన్ హాకింగ్, ఒక దశలో ఇతర గ్రహవాసుల (Aliens) ఉనికి గురించి పరిశోధనలు చేశారు. ప్రపంచంలోనే అతి శక్తివంతమైన రెండు టెలిస్కోపులతో పరిశీలనలు సాగించారు. ''అనుకోకుండా ఇతర గ్రహవాసులు మన గ్రహంపైకి వస్తే ఏమవుతుంది?'' – అని ఒక విలేకరి సరదాగా అడిగిన ప్రశ్నకు ఆయన కూడా ఛలోక్తిగానే సమాధానమిచ్చారు.

''ఏముందీ? కొలంబస్‌కు పట్టిన గతే వారికీ పడుతుంది!'' – అని! ''వాళ్ళు గనక మన గ్రహానికి చేరుకుంటే, వాళ్ళు తక్కువ వాళ్ళు కాదనుకోవాలి. వారి శక్తిని తక్కువ అంచనా వేయకూడదు. ఇతర గ్రహాల్లోకి ప్రవేశించి, వాటిని వారికి అనుకూలంగా, నివాసయోగ్యంగా మార్చుకోవాలని అనుకుంటున్నారంటే – వాళ్ళు మామూలు వాళ్ళు ఎలా అవుతారు? గొప్ప జ్ఞాన సంపన్నులయ్యే ఉంటారు. అప్పుడు, మన జాగ్రత్తలో మనం ఉండాల్సి వస్తుంది. అయితే ఇతర గ్రహవాసుల ఆచూకి మనకు ఇంకా దొరకలేదు. కాబట్టి, ఈ భూమి మీద ఉన్నవారెవరూ భయపడాల్సిన పనిలేదు. దేవుడిలాగా, ఇతర గ్రహవాసులు కూడా ప్రస్తుతానికి కేవలం ఊహే! ఊహ నిజమైనప్పుడు దాని గురించి ఆలోచించొచ్చు'' – అని అన్నారాయన. కేంబ్రిడ్జి యూనివర్శిటీలో లుకేసియన్ ప్రొఫెసర్ ఆఫ్ మాథమెటిక్స్‌గా ముప్ఫయ్యేళ్ళు పనిచేశారు. ''గ్రహాల స్థితిగతులు, వాటి కదలికలు, సూర్యుడికీ భూమికీ మధ్య గల దూరం – భూ చలనం వంటి ఎన్నెన్నో కారణాలు మనకు తెలియకుండానే పనిచేస్తున్నాయి. ఏదిఏమైనా, ఈ భూమి మానవాళికి రక్షణ కల్పిస్తూ భద్రతనిస్తోంది! మొదటగా మనం సంతోషించాల్సిన అంశం అది!!'' అని అన్నారాయన.



వ్యక్తిగతంగా నమ్మే దేవుళ్ళకు, మతపరమైన సిద్ధాంతాలకు స్వర్గానికీ నరకానికీ, మరణానంతర జీవితానికీ సంబంధించి – ఏ విషయంలోనూ నాకు వైజ్ఞానికపరమైన రుజువు కనిపించలేదు–అని అన్నారు ప్రఖ్యాత శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ (Thomas Alva Edison 1847–1931) ''రెండుకు రెండు కలిపితే నాలుగవుతుంది – అని అంటే ఎవరూ విశ్వాసం గురించి మాట్లాడరు. రుజువు ఉన్నచోట విశ్వాసం ఉండదు. భావోద్వేగాల్ని ప్రతిష్టించదలిస్తేనే విశ్వాసం అవసరమవుతుంది" అని అన్నారు ప్రఖ్యాత రచయిత బెట్రండ్ రస్సెల్. ఇక మడలైన్ ముర్రే ఓ' హేర్ ఏమన్నారో చూడండి. ''భగవంతుడు లేడు, స్వర్గం లేదు. నరకం లేదు. ఎక్కడా ఏ దేవకన్యలూ లేరు. నువ్వు చచ్చిపోతే మట్టిలో మట్టివై పోతావు, క్రిములు నిన్ను తినేస్తాయి. అదే నిజం!" అన్నారు ఆమె. అమెరికా నాస్తిక సంఘ వ్యవస్థాపక అధ్యక్షురాలు మడలైన్ ముర్రే. ఊర్ధ్వలోకాల గురించి ఊరించి చెప్పేవారి కళ్లు తెరిపించే మాట చెప్పారామె. జీవశాస్త్రం కూడా అదే కదా చెప్తుంది? అంతేకాక, మడలైన్ ముర్రే మరో మాట కూడా చెప్పారు. ''నాస్తికత్వాన్ని మనం ఒక దృక్పథంగా స్వీకరించాలి. కారణానికి అధిక ప్రాధాన్యతనిస్తూ – రుజువులకు, సాక్ష్యాలకు విలువనిస్తూ, అంధవిశ్వాసాల్ని పక్కన పెడుతూ, నైతిక విలువల్ని పరిరక్షించుకుంటూ, వైజ్ఞానిక స్పృహతో ముందుకుసాగే ఒక జీవనశైలి – నాస్తికత్వం'' – అని ప్రకటించారు. ఈ ఆలోచనా విధానానికి ఒక పత్రిక అవసరమని అక్కడ అమెరికాలో తొలి పత్రికను కూడా ప్రారంభించారు. సమాజానికి మంచి చేయాలనుకుంటే దేవుడి అవసరం ఏమాత్రం అవసరంలేదని బిల్‌గేట్స్ ఇచ్చిన విరాళం గురించి ఉటంకించారు. ప్రపంచంలో రెండో ధనవంతుడైన బిల్‌గేట్స్26 బిలియన్‌ల అమెరికా డాలర్లు 'సహాయనిధి'కి విరాళమిచ్చారు. దైవ విశ్వాసకులు ఎవరైనా ఇలాంటి పని ఎందుకు చేయలేకపోయారు? అని ముర్రే ప్రశ్నించారు. నాస్తికులుగా నిలబడాలంటే ఎంతో మానవత్వముండాలి– అని కూడా చెప్పారామె.

దైవ విశ్వాసకులు 'జ్ఞానం' అని దేనినైతే అనుకుంటున్నారో– అదొక మూఢనమ్మకం! వైజ్ఞానిక ఆలోచనా క్రమంలోకి వస్తే విషయాలు అర్థమౌతాయి. కొద్దిపాటి ఇంగితజ్ఞానంతో ఆలోచించినా విషయాలు కొంతవరకు అవగతమౌతాయి. ఉదాహరణకు చొక్కా కుట్టించుకోవాలంటే టైలర్ దగ్గరికే వెళ్లాలి, బార్బర్ షాపుకు వెళితే కూర్చోబెట్టి గుండుకొడతాడు కానీ, చొక్కా కుట్టలేడు. ఎవరైనా, దేనికైనా విషయ పరిజ్ఞానం ఉన్నవారి దగ్గరికి వెళితే విషయం తెలుస్తుంది. ఉదాహరణకు భూమి, గ్రహాలు, జీవుల పుట్టుక, జీవ పరిణామం గురించి తెలుసుకోవాలంటే పరిశోధకుల దగ్గరికి, శాస్త్రవేత్తల, మేధావుల దగ్గరికి వెళ్లాలి. అంతేగాని బిషప్‌లు, ముల్లా లు, అర్చకులు, జ్యోతిష్యుల వంటి వారి దగ్గరికి కాదు. వారి దగ్గరికి వెళితే ఏమౌతుందీ? వారి పైత్యమంతా, వారి మూర్ఖత్వమంతా మనకు అంటగడతారు. పైగా దాన్నే వారు సంప్రదాయంగా, పవిత్ర గ్రంథాల సారాంశంగా చెప్పి నోరు మూయిస్తారు. మానవుడి విజయ పరంపరగూర్చి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం గూర్చి వీరి దగ్గర ఏమీ ఉండదు. వీరికి తెలిసిందంతా పనికిరాని ''పరలోకం'' గురించే కదా? ఈ లోకంలో బతుకుతూ, దీన్ని బాగా ఉంచుకోవడం ఎట్లా? అన్నది ఆలోచించేవారు సైన్సు తెలుసుకుని, వైజ్ఞానిక స్పృహతో మానవవాదులుగా నిలబడాలి–అందువల్ల, నాస్తికత్వం ఒక విశ్వాసం కాదు! అదొక తుది నిర్ణయం !!

నాస్తికుడైన మానవవాది ఆలోచన ఎలా ఉంటుందీ అంటే – అతను చర్చి, మసీదు, గుడి కన్నా ఓ బడి, ఓ ఆస్పత్రి, ఓ గ్రంథాలయం కట్టాలనుకుంటాడు. ఊరికే ప్రార్థనలు, భజనలు చేయడం కన్నా అవసరమైన వారికి ఏదో ఒక మేలు చేయాలనుకుంటాడు. సంఘర్షిస్తూ జీవితంలో నిలబడాలనుకుంటాడు, ఇతరులను నిలబెట్టాలనుకుంటాడేగాని పారిపోవడం లేదా ఆత్మహత్య చేసుకోవడం చేయడు. పేదరికాన్ని రూపుమాపాలనుకుంటాడు, రోగాల్ని జయించాలనుకుంటాడు, యుద్ధాలు తలెత్తకుండా చేసి, విద్వేషాల్ని ఓడిస్తాడు. శాంతిమార్గాన్ని విజయం వైపు మళ్లిస్తాడు. సంప్రదాయవాదులు ప్రచారం చేసినట్లు – నాస్తికుడంటే 'దుర్మార్గుడ'నే భావన తప్పని రుజువు చేస్తాడు!

దైవ విశ్వాసకులు శతాబ్దాలుగా ప్రపంచాన్ని ఎంతటి అశాంతిలోకి తోసేశారో ఆలోచించండి. దేవుడి పేరుతో ఎదుటి వాణ్ణి హింసిస్తారు. బానిసను చేస్తారు. చంపేస్తారు. దుష్ట సంహారం చేశామని విర్రవీగుతారు. దేవుడి పేరుతో వారికి వారే విజయాన్ని ప్రకటించుకుని వేడుకలు చేసుకుంటారు కదా? మరి మీ ఆనందోత్సాహాలలో దేవుడేడీ? అందువల్ల – దేవుడనేది భ్రమ! మత విశ్వాసాలన్నీ మూఢనమ్మకాలు!! శుభ్రంగా మతాలన్నింటినీ తుడిచిపెట్టుకుంటే, మనుషులు ప్రశాంతంగా బతుకుతారు. సందేహం లేదు–ప్రపంచంలో ఉన్న అనేకానేక విభజనలతో పాటు మనుషులు మళ్లీ రెండుగా విడిపోయారు. ఒకటి – భ్రమల్లో బతికేవారు, రెండు–వాస్తవాలకు కట్టుబడి ఉండేవారు. ఈ రెండు గ్రూపులనే మనం దైవవిశ్వాసకులుగా–నాస్తికులుగా వ్యవహరిస్తున్నాం. అయితే ఎవ్వరూ భ్రమల్లో బతకగూడదనీ, నిజాలు తెలుసుకుంటూ అందరికి అందరం''మనుషులు''గా వైజ్ఞానిక మార్గంలో నడవాల్సి ఉందని మాత్రం గట్టిగా చెపుతూ ఉందాం !

**(సుప్రసిద్ధ సాహితీవేత్త, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్.**

# మంచినీళ్లతో మరణశిక్ష! భారత పట్టణాల నిశ్శబ్ద హత్యలు...

ఇందోర్ నగరంలోని భగీరథపురలో కలుషిత తాగునీరు తాగి రెండు వారాల్లో పన్నెండు మంది మరణించిన సంఘటన దేశవ్యాప్తంగా ఒక భయంకరమైన హెచ్చరికగా నిలుస్తోంది. ఇది కేవలం ఒక ప్రాంతానికి లేదా ఒక నగరానికి సంబంధించిన ప్రమాదం కాదు, భారతదేశంలోని పట్టణ పరిపాలన వ్యవస్థ ఎంత విఫలమైందో వెల్లడించే సంఘటన. తాగునీరు మన జీవనానికి అత్యవసరమైన మూలాధారం. గాలి తర్వాత మనిషి బతికేందుకు అత్యంత ముఖ్యమైనది నీరు. అలాంటి నీరు విషంగా మారితే అది కేవలం పరిపాలనా లోపం కాదు, అది ప్రజలపై అమలు చేసిన నిశ్శబ్ద మరణశిక్ష. ఎందుకంటే ప్రజలు నెలల తరబడి అధికారులకు ఫిర్యాదులు చేసినా, ప్రమాద సంకేతాలు స్పష్టంగా కనిపించినా, వాటిని పట్టించుకోకపోవడమే ఈ మరణాలకు దారి తీసింది.

ఈ సంఘటన ఒక చేదు నిజాన్ని మన ముందు ఉంచుతుంది. ఈ రోజు భారతదేశంలో ఏ నగరంలోనూ మున్సిపల్ నీరు సురక్షితం అని చెప్పగల పరిస్థితి లేదు. అందుకే కొంత డబ్బు ఉన్నవాళ్లు ఆక్వాగార్డులు, రివర్స్ ఆస్మోసిస్ ప్లాంట్లు పెట్టుకుంటున్నారు. మరికొందరు బాటిల్ వాటర్ మీద ఆధారపడుతున్నారు. కానీ విచిత్రమేమిటంటే, బాటిల్ వాటర్‌లో కూడా బ్యాక్టీరియా, రసాయన మలినాలు ఉన్నాయని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. అంటే మనం ఎంత ఖర్చు పెట్టినా సంపూర్ణ నీటి భద్రత దొరకని పరిస్థితి. మున్సిపాలిటీ అందించే నీటిపై ప్రజలకు నమ్మకం లేకపోవడం సమాజానికి అత్యంత ప్రమాదకరమైన స్థితి. ఇది ప్రజల ఆరోగ్యానికే కా దు, ప్రభుత్వాలపై ప్రజల విశ్వాసానికీ భంగం కలిగిస్తుంది. ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ సమస్య నీటి కొరత వల్ల కాదు, పాలనా వైఫల్యం వల్ల. పాతబడ్డ పైపులు, సరైన నిర్వహణ లేకపోవడం, సమన్వయంలేని మురుగు నీటి లైన్లు ఇవన్నీ కలిసి తాగునీటిని కలుషితం చేస్తున్నాయి. పైపుల్లో నీరు లేనప్పుడు లోపల ఏర్పడే వ్యాక్యూమ్ వల్ల పక్కనే ఉన్న సీవేజ్ పైపు ల నుంచి మురుగునీరు లోపలికి లాగబడుతుంది. ఇది కేవలం సాంకేతిక సమస్య కాదు, ఇది నిర్వహణ లేకపోవడం వల్ల కలిగే ప్రాణాంతక లోపం.

దేశవ్యాప్తంగా మురుగునీటి నిర్వహణ పరిస్థితి మరింత దారుణం. భారతదేశంలో రోజుకు సుమారు 8,400 కోట్ల లీటర్ల మురుగునీరు ఉత్పత్తి అవుతోంది. దాంట్లో కేవలం సగానికి మాత్రమే శుద్ధి జరుగుతోంది. మిగిలినదంతా ఎలాంటి ట్రీట్మెంట్ లేకుండా నదులు, చెరువులు, సరస్సుల్లోకి వదిలేస్తున్నారు. ఫలితంగా గంగా, యమునా, మూసి వంటి నదులు చాలా ప్రాంతాల్లో ప్రవహించే నదులుగా కాకుండా నిలిచిపోయిన మురుగు కుంటలుగా మారుతున్నాయి. ఈ నీరే చివరికి తాగునీటి వనరుల్లోకి చేరి, ప్రజల ఆరోగ్యాన్ని హానికరంగా ప్రభావితం చేస్తోంది. ఈ దారుణ పరిస్థితికి మరో ప్రధాన కారణం ప్రభుత్వాల తప్పుడు ప్రాధాన్యతలు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి సుందరీకరణ ప్రాజెక్టులు, ఫ్లైఓవర్లు, మెగా ఈవెంట్లు చేస్తారు. కానీ నీటి పైపులు, డ్రైనేజ్ వ్యవస్థ, సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు వంటి మౌలిక వసతులపై సరైన శ్రద్ధ పెట్టరు.

ఇలాంటి పరిస్థితుల్లో పరిష్కారం కేవలం మరో కొత్త పథకం లేదా మరో భారీ ప్రాజెక్టు కాదు. వ్యవస్థాత్మక మార్పు అవసరం. అందులో మొదటిది అధికార వికేంద్రీకరణ. ప్రతి వార్డుకు వార్డు కమిటీలు ఉండాలి. మున్సిపల్ బడ్జెట్‌లో కనీసం 20 నుంచి 30 శాతం నిధులను నేరుగా ఈ కమిటీల కు ఇవ్వాలి. అప్పుడు లీకేజీలు, డ్రైనేజ్ సమస్యలు, నీటి సరఫరా లోపాలు స్థానికంగానే త్వరగా పరిష్కరించవచ్చు. సమస్య ఉన్న చోటే అధికారమూ, వనరులూ ఉంటే పరిష్కా రం సాధ్యమవుతుంది. రెండవది పారదర్శకత. ప్రతి నగరంలో ప్రతిరోజూ వివిధ ప్రాంతాల నుంచి నీటి నమూనాలు సేకరించి, వాటి నాణ్యతను బహిరంగంగా ప్రకటించాలి. యాప్‌లు, వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు ఆ సమాచారం చేరా లి. ఏ ప్రాంతంలో నీరు కలుషితం అయితే వెంటనే ఈ నీరు తాగవద్దు, మరిగించి వాడండి అని హెచ్చరిక ఇవ్వాలి. ఇది చాలా ఖరీదైన పని కాదు, కానీ ప్రాణాలు కాపాడే పని. మూడవది బాధ్యత. నీటి కలుషితం వల్ల మరణాలు జరిగితే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ట్రాన్స్‌ఫర్ సరిపోదు. ఉద్యోగం నుంచి తొలగింపు, పెన్షన్ రద్దు, క్రిమినల్ కేసులు వంటి శిక్షలు తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే వ్యవస్థలో భయం, బాధ్యత రెండూ ఏర్పడతాయి. నాలుగవది పట్టణీకరణ విధానంలో మార్పు. మనం మెగా సిటీలను గొప్పగా భావిస్తున్నాం, కానీ కోటి జనాభా ఉన్న నగరా లు నీరు, మురుగు, దోమలు, ట్రాఫిక్ సమస్యలతో నరకంగా మారుతున్నాయి. చిన్న పట్టణాల్లో ఉద్యోగాలు, పరిశ్రమలు, మౌలి క వసతులు అభివృద్ధి చేసి అక్కడే జీవన అవకాశాలు కల్పిస్తే వలసలు తగ్గుతాయి. దోమలు, కలుషిత నీరు, ట్రాఫిక్ ఇవి పేదల సమస్యలు మాత్రమే కాదు. కోటీశ్వరుడినీ, అధికారినీ కూడా ఇవి వదిలిపెట్టవు. కాబట్టి ప్రజలు తమ ఓటు హక్కును ఉపయోగించి మంచినీరు, పారిశుధ్యం, ఆరోగ్యం వంటి మౌలిక అంశాలపై నాయకులను నిలదీయాలి. ఇవే ఎన్నికల ప్రధాన అజెండాగా మారాలి. మంచి నీరు అనేది మానవ హక్కు. మంచి నీళ్లు తాగితే చనిపోవడం అంటే అది రాజ్యాంగ విఫలం. ఈ చేదు నిజాన్ని మనం ఎంత త్వరగా అంగీకరిస్తే, అంత త్వరగా మన నగరాలను, మన జీవితాలను రక్షించుకోగలం.

**పద్మపుత్ర మల్లికార్జున్,**
6303744239.



## రోడ్డు నిబంధనలు పాటించండి... సురక్షితంగా గమ్యం చేరండి:డిసిపి

ప్రజాపక్షం/కొందుర్గు/షాద్‌నగర్:రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణీకులు గమ్యం చేరేందుకు కృషి చేయాలని షాద్‌నగర్ జోన్ డిసిపి సిహెచ్ శిరీష సూచించారు. మంగళవారం కొందుర్గు మండల కేంద్రంతోపాటు ఫరూఖ్‌నగర్ మండలం రాయికల్ గ్రామంలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిపి సిహెచ్ శిరీష మాట్లాడుతూ ప్రతి ప్రయాణీకుడు విధిగా రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడిపించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారు నడిపించే వారు విధిగా సీట్ బెల్టు పెట్టుకోవాలని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రయాణికులు అధిక స్పీడ్‌తో వెళ్ళకుండా సురక్షితంగా గమ్యం చేరాలన్నదే తమ ఆకాంక్ష అని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపిస్తే వారి లైసెన్స్‌లను రద్దు చేయడంతోపాటు తగిన జరిమాన విధించడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, స్కూల్, ప్రార్థన మందిరాల వద్ద వాహనాలను తగిన స్పీడ్‌లో నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎసిపి లక్ష్మీనారాయణ, సిఐ శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్, షాద్‌నగర్ సిఐ విజయ్‌కుమార్, కొందుర్గు ఎస్ఐ రవీందర్ నాయక్, సర్పంచ్ చౌడపురం ప్రభాకర్, ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వ్యక్తికి ఐదేళ్లు జైలు, రూ.3,51,000జరిమానా

ప్రజాపక్షం/షాబాద్: దాడికి పాల్పడిన వ్యక్తికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష విధించినట్లు షాబాద్ సిఐ కాంతారెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. 09.09.2014లో షాబాద్‌కు చెందిన చిల్కమర్రి నరసింహా తన వ్యవసాయ పొలం భూమి విషయంలో నిందితుడైన మెక్కొండ వెంకటయ్య (30) బొబిలిగాం గ్రామానికి చెందిన అతను చిల్కమర్రి నరసింహ్మా పై అతి దారుణంగా కత్తితో దాడి చేశారు. అతనిపై కేసు నెం.125/2014యూ/ఎస్307లను నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నిందితుడైన మెక్కొండ వెంటయ్యకు నేడు ఐదు సంవత్సరాలు జైలుశిక్ష, రూ.3,51000, చేవెళ్ల కోర్టు న్యాయమూర్తి జరిమానా వేసినట్లు పోలీసులు తెలిపారు.



## రేషన్ షాపుల్లో సిఎం ఫొటోతో పాటు పిఎం ఫొటో పెట్టాలి

సాంస్కృతిక శాఖ కో–కన్వీనర్ కర్రెడ్ల నరేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/కేశంపేట:రేషన్‌షాపుల్లో ముఖ్యమంత్రి ఫోటోతోపాటు ప్రధాన మంత్రి ఫోటో పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో రేషన్ షాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు ఉచితంగా ప్రతి నెల ఐదు కిలో బియ్యం ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఒక్క కిలో బియ్యం మాత్రమే ఇస్తుందని వివరించారు. ఈ విషయం తెలియక రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా ఆరు కిలోలు సన్న బియ్యం ఇస్తుందని నేతలు ప్రజలకు చెప్పడం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుందని తెలిపారు. ప్రతి రేషన్ షాపుల్లో విధిగా మోదీ ఫోటో పెట్టాల్సిందేనని, లేనిపక్షంలో తగిన పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని వివరించారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లోగుణపాఠం చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా సమాజ్ 'అభిభావకుల మిలన్' సదస్సు

ప్రజాపక్షం/ఖైరతాబాద్ : అగర్వాల్ సమాజ్‌లో వివాహయోగ్య యువకులు, యువతుల బయోడేటాలను సేకరించాలనే ఉద్దేశంతో అభిభావకుల మిలన్ సదస్సు బషీర్‌బాగ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో సుమారు 300 మంది అభిభావకులు పాల్గొనగా, 100 కొత్త బయోడేటాలు కమిటీకి అందాయి. ఈ సందర్భంగా అగర్వాల్ సమాజ్ తెలంగాణమాజీ అధ్యక్షులు మనీశ్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ వివాహయోగ్య పిల్లల బయోడేటాలను సమాజ్‌తో పంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షులు రూపేశ్ అగర్వాల్, మంత్రి వికాస్ కేశాన్, అచల్ గుప్తా, మ్యారేజ్ డేటా కమిటీ చైర్మన్ అజయ్ కుమార్, కన్వీనర్ సతీశ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నాటికి 'టిమ్స్' ప్రారంభిస్తాం

మంత్రి దామోదర్ రాజనర్సింహ



ప్రజాపక్షం/హైదరాబాద్ : రానున్న ఉగాది పండుగ నాటికి సనత్‌నగర్ టిమ్స్ అసుపత్రిని ప్రారంభిస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రి పనులను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. ఆసుపత్రి భవననిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, విద్యుత్‌కు సంబంధించిన పనులు కొంత మేర చేయాల్సి ఉండగా, ఆపరేషన్ థియేటర్లు, డయాగ్నస్టిక్స్, ఇతర ఎక్విప్‌మెంట్ ఏర్పాటు ప్రక్రియ చివరి దశకు చేరుకుందన్నారు. అదేవిధంగా ఇప్పటికే అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎంఆర్‌ఐ లాంటి భారీ యంత్రాల ఫిట్టింగ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. తమ ప్రభుత్వానికి ప్రచార ఆర్భాటం ఉండదని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే మా ఆరాటం అని మంత్రి అన్నారు. అన్నిరకాలుగా పూర్తి స్థాయి సౌకర్యాలతో ఉగాది నాటికి పేషెంట్లకు ఇక్కడ వైద్య సేవలు అందించబోతున్నామని వెల్లడించారు. 1000 పడకల ఈ ఆసుపత్రిలో అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని, గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా సనత్‌నగర్ టిమ్స్ ఉంటుందని తెలిపారు. ఇక్కడే అవసరమైన రీసెర్చ్ జరుగుతుందని, అత్యాధునిక ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇందుకు అన్నిరకాల అవయవమార్పిడి సర్జరీలు చేసేలా అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో తీసుకువస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియనా లాజార్స్ జడ్ చోంగ్తూ తదితరులు పాల్గొన్నారు.

## మర్రి చెన్నారెడ్డికి పలువురు నేతలు నివాళులు



ప్రజాపక్షం/హైదరాబాద్ : మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి 107వ జయంతి సందర్భంగా ఇందిరా పార్క్‌లోని ఆయన సమాధి వద్ద పలువురు నేతలు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మర్రి చెన్నారెడ్డి అసాధారణ నాయకత్వం, ప్రజాసేవను స్మరించుకున్నారు. ఆయన దృఢ సంకల్పం, కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల రాజకీయ, సామాజిక రంగాల్లో ఆయన ప్రస్థానం చెరగని ముద్ర వేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, మాజీ మంత్రిమర్రి శశిధర్ రెడ్డి, వి. హనుమంత రావు, నగర మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# బహుజన సర్పంచ్‌ల సుపరిపాలనే లక్ష్యం

'సమర్థ పాలనకు..సర్పంచ్‌ల హ్యాండ్ బుక్' ఆవిష్కరణలో వక్తలు



ప్రజాపక్షం/ఖైరతాబాద్: అగ్రకులాల బెదిరింపులకు బహుజన సర్పంచ్‌లు తలొగ్గకుండా వారిలో ధైర్యం నింపి, గ్రామ సుపరిపాలనకు సహకరించడమే తమ లక్ష్యమని బిసి ఇంటలెక్చువల్ ఫోరం, బిసి పొలిటికల్ ఫ్రంట్, బిసి, ఎస్‌సి, ఎస్‌టి జెఎసి నేతలు ప్రకటించారు. అందుకు బిసి ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు రాసిన ''సమర్థ పాలనకు సర్పంచ్‌ల హ్యాండ్ బుక్'' ఒక దిక్సూచి అని, ఒక రాజ్యాంగం అని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఫ్రంట్ వైస్‌చైర్మన్ ఎస్.దుర్గయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిరంజీవులు, జెఎసి చైర్మన్ డా.విశారదన్ మహారాజు, ఫ్రంట్ చైర్మన్ బాల్‌రాజ్‌గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్‌లు తదితర నేతలు కలిసి 'సమర్థ పాలనకు సర్పంచ్‌ల హ్యాండ్ బుక్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిరంజీవులు మాట్లాడుతూ అన్నివర్గాల సర్పంచ్‌లకు విధులు, బాధ్యతలను తెలియజేసే ఈ పుస్తకం రాజ్యాంగం లాంటిదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఈ పుస్తకాన్ని చదివి తమ బాధ్యతలు చక్కగా చేపట్టాలని కోరారు. విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ బిసిల అణచివేతకు సాహిత్యం లేకపోవడం ఒక కారణమన్నారు. ఇలాంటి పుస్తకాలు మరిన్ని రావాల్సిన అవసరముందన్నారు. బిసిలను నట్టేట ముంచిన బిజెపి, బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను రోడ్డు మీదికి ఈడ్చేందుకు ఎస్‌సి, ఎస్‌టి, బిసి ఉద్యమం రాష్ట్రంలో రాబోతుందన్నారు. బాల్‌రాజ్ గౌడ్ మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే మున్సిపల్, పరిషత్తు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అయిలి వెంకన్నగౌడ్ మాట్లాడుతూ 61శాతం ఉన్న బిసిలకు 17శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ప్రభుత్వం 5శాతం ఉన్న అగ్రకులాలకు 10 శాతం ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎట్లా ఇచ్చిందని ప్రశ్నించారు. బిసిలకు జరుగుతున్న అన్యాయంపై, ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుపై న్యాయ పరంగా ముందుకెళ్తామని ఆయన స్పష్టంచేశారు. సమావేశంలో బిసి సంఘాల నేతలు బైరి శేఖర్, యెలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్, పి.అశోక్, అంబాల నారాయణగౌడ్, బోయ గోపి, యగ్రమాద వెంకన్న తదితర నేతలు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేద్దాం..పంచాయతీల్లో వెలుగులు తెద్దాం..

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజాపక్షం/షాద్‌నగర్: గ్రామ పంచాయతీల అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం.. వెలుగులు తీసుకువచ్చేందుకు కృషి చేద్దామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం ఫరూక్‌నగర్ మండల పరిధిలోని కంసాన్‌పల్లిగిరాయి గుట్ట తండాకు వేయనున్న బిటిరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అంతకుముందు గిరాయి గుట్ట లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రాజకీయాలు అనేవి ఎన్నికల సమయంలోనే ఉండాలని, మిగతా సమయాలో పంచాయతీల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించేందుకు కృషి చేయాలని సూచించారు.

రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, ఇందుకు ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. అభివృద్ధి పనులు చేసే కాంట్రాక్టర్లను ఎవరు ఇబ్బందులకు గురి చేయవద్దని, పనుల విషయంలో ఎలాంటి రాజకీయా లు చేయకూడదని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పనులు సాగుతుంటాయని, వారికి నేతలు సహకరిస్తే వేగంగా సాగించేందు కు ఆస్కారం ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. కొత్తూరు, షాద్‌నగర్ మున్సిపాలిటీలను వార్డుల వారీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

త్వరలోనే చించోడు కంసాన్‌పల్లి గ్రామాల మధ్యన రెండులైన్ల రహదారిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ. 3కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. భీమారం నుండి కంసాన్‌పల్లి మీదుగా చించోడు ప్రధాన రహదారి వరకు బిటి రోడ్డును బాగుచేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి ఇద్రీస్, సర్పంచ్ యాదవ్, నేతలు శ్రీనునాయక్, దర్శన్, బాల్‌రాజ్ గౌడ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## యువత క్రీడల్లో రాణించి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలి

సిపిఐ దేవునిబండ తండా సర్పంచ్ ఎం.శ్రీనునాయక్

ప్రజాపక్షం/షాద్‌నగర్: యువత క్రీడల్లో రాణించడంతోపాటు బంగారు భవిష్యత్‌కు బాటలు వేసేందుకు కృషి చేయాలని సిపిఐ దేవునిబండ తండా సర్పంచ్ ఎం.శ్రీనునాయక్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని దేవుని బండా తండాలో ప్రీమియర్ లీగ్ (డిపిఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను సిపిఐ సర్పంచ్ శ్రీనునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనునాయక్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని, అప్పుడే భవిష్యత్ బంగారుమయంగా ఉంటుందని పేర్కొన్నారు. యువత సామాజిక దృక్పథంతో ప్రజలకు ఆదర్శంగా నిలువాలే తప్పా చెడు వ్యసనాలకు బానిస కావద్దని సూచించారు. విద్యతోపాటు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణించేందుకు కృషిచేయాలని, అందుకు తనవంతుగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాదావత్ శ్యామ్లాల్, కార్యదర్శి గీతా, భోజన దాత చందు, టెంట్ దాత సూర్య, బ్యాటర్ స్పాన్సర్ డి.ఈశ్వర్, ఎం.సురేష్, టిషర్ట్ జె.నరేష్, డిజె స్పాన్సర్ ఎం.శంకర్, ఎం.పవన్, బి.శంకర్‌లు పాల్గొన్నారు.



## గ్రామాలకు ముఖద్వారా ఏర్పాటుతోనే గౌరవం

ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్: గ్రామీణ ప్రాంతాలకు ముఖ ద్వారాలను ఏర్పాటు చేయడం ద్వారనే గౌరవం లభిస్తుందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు సోలీపూర్ గ్రామానికి చీపిరి రమేష్ యాదవ్ తన తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ముఖ ద్వారాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామాలకు ఉండే ముఖద్వారాలు గౌరవాన్ని పెంచడంతోపాటు సంస్కృతిని చాటుతాయనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ ఎంపిపి రంగయ్య గౌడ్, మాజీ చైర్మన్ నరేందర్, పట్టణ అధ్యక్షుడు ఎంఎస్ నటరాజన్, నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## స్వయం ఉపాధికి పల్లె బ్రదర్స్ చేయూత

ప్రజాపక్షం/కేశంపేట: స్వయం ఉపాధికి పల్లె బ్రదర్స్ చేయూతను అందించారు. ఒంటరి మహిళలకు పింఛన్లు పంపిణీ చేశారు. సోమవారం కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉడిత్యాల లావణ్య వెంకటేష్‌ల కుమారుడు శ్రీశైలం స్వయం ఉపాధి కోసం హోటల్ పెట్టుకొవడానికి కావాల్సిన సామాగ్రిని పల్లె బ్రదర్స్ పల్లె ఆనంద్‌కుమార్, పల్లె బాలేశ్వర్ అందించనున్నట్లు తెలిపారు. ఇంతకుముందు గ్రామంలో ముగ్గురికి ఆసరా పింఛన్లు ఇస్తున్నారని, పింఛన్లతోపాటు ఉపాధి అవకాశాల కోసం ఆర్థిక సహాయ సహకారాలు అందించడంపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్‌తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాపక్షం/కేశంపేట: లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కేశంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని లేమామిడి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. ఎస్.ఐ. రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన ఎండి ఇసాక్ (45) అనే వ్యక్తి షాద్‌నగర్‌కు వెళ్ళి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా లేమామిడి శివారు అల్వాల్‌రెడ్డి వ్యవసాయ పొలం వద్ద ఎదురుగా అతి వేగంగా వస్తున్న లారీ ఢీకొనడంతో తలకు బలమైన గాయమైంది. 108ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య కరిమోనిసా ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలి

గ్రామ సర్పంచ్ బిసా కవిత కరుణాకర్‌రెడ్డి



ప్రజాపక్షం/కేశంపేట: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగితే భవిష్యత్ బంగారు మయంగా ఉంటుందని గ్రామ సర్పంచ్ బిసా కవిత కరుణాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తొమ్మిదిరేకుల ప్రీమియర్ లీగ్ సీజన్ 3 క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత విద్యార్థి దశ నుండి క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంత యువత ఎంచుకున్న రంగాల్లో రాణించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో యువత రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషి చేయాల ని ఆకాంక్షించారు. యువత చిన్నతనం నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, పట్టుదల ఉంటే ఏమైనా సాధించుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

క్రీడల్లో గెలుపు ఓటములు దృష్టిలో పెట్టుకొని క్రీడల్లో పాల్గొంటే విజయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవినాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



కొందుర్గులో : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగితే భవిష్యత్ బంగారు మయంగా ఉంటుందని షాద్‌నగర్ మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సయ్యద్ సాధిక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామంలో సయ్యద్ సాధిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను కొందుర్గు ఎస్ఐ రవీందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సయ్యద్ సాధిక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత విద్యార్థి దశ నుండి క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. క్రీడల్లో యువత రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎస్ఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ యువత చిన్నతనం నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెంపొంధించుకోవాలని, పట్టుదల ఉంటే ఏమైన సాధించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, సర్పంచ్ రమేష్, సునీల్, సర్పంచ్ బాబు, యూసుఫ్, మల్లిఖార్జున్ రెడ్డి, యాదయ్య, అన్వర్, జంగయ్య, ఫైలయ్యలు పాల్గొన్నారు.

# రెండునెలల పసికందు విక్రయం

***మేనమామ సహకారంతోనే రూ.3లక్షలకు విక్రయించినట్లు అనుమానం**
*** స్పై టీం సహకారంతో శిశువిహార్‌కు తరలింపు**
**సిఐ విజయ్‌కుమార్**



ప్రజాపక్షం/షాద్‌నగర్: వరుసగా ఆడపిల్లలు జన్మిస్తున్నారనే అక్కసుతో ఓ మహిళ అభం శుభం తెలియని రెండు నెలల పసికందును ఏకంగా విక్రయించి చేతులు దులుపేసుకున్న సంఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ డివిజన్‌లోని ఫరూఖ్ నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామ పంచాయతీ లాల్‌సింగ్ తండాలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి..... లాల్‌సింగ్ తండాకు చెందిన రేణుక, వినోద్‌లకు మూడవ సంతానంగా బాలిక (పసికందు) 2025 నవంబర్ 9న జన్మించింది. అప్పటి నుండి డిసెంబర్ 31వ తేదీ వరకు ఆసుపత్రిలోనే ఉన్నట్లు తెలిపారు. 2026 జనవరి 1వ తేది నుండి రెండు నెలల పసికందు లేకుండానే తల్లి గ్రామంలో తిరుగుతుండటాన్ని గమనించిన అంగన్‌వాడి సూపర్‌వైజర్ చింటు షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



జన్మించిన పాప తల్లివద్ద కనిపించడం లేదని, విక్రయించినట్లు అనుమా నం ఉందని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దాంతో అసలు కథ బయటపడింది. మొదటి రెండు సంతానాల్లో ఇద్దరు ఆడపిల్లలు జన్మించారని, మూడవ సంతానంలో ఆడపిల్ల జన్మించిందని, తాను పోషించలేనని, కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన తన మేనమామ ద్వారా రూ.3లక్షలకు హైద్రా బాద్‌లోని ఓ మార్వాడికి 2025 డిసెంబర్ 31వ తేదీన షాద్‌నగర్ ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో విక్రయించి అప్పగించినట్లు తెలిపారు. షాద్ నగర్‌కు చెందిన స్పై టీం సభ్యులు దర్యాప్తును ముమ్మరం చేయగా సుమారు మూడు లక్షలకు రెండు నెలల పాపను కొనుగోలు చేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తే అసలు విషయాలు బయటకు వచ్చి నట్లు స్పై టీం సభ్యులు తెలిపారు.

ఆసుపత్రి సిబ్బంది భాగ్యమ్మతోపాటు ఆర్‌ఎంపి వైద్యుడు గణేష్‌ల ప్రోత్సాహం పసికందు విక్రయంలో ఉన్నట్లు తెలుస్తుం దని స్పైటీం సభ్యులు తెలిపారు. అంగన్‌వాడి టీచర్ చింటు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేసి పాప ను సురక్షితంగా తీసుకొని ఐసిడిఎస్ ద్వారా శిశువిహార్‌కు తరలించినట్లు షాద్‌నగర్ సిఐ విజయ్ కుమార్ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని, పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వివరించారు.

**గిరిజన తండాల్లో పసిపిల్లల విక్రయాలపై ప్రత్యేక నిఘా**

గిరిజన తండాల్లో ఆడ పిల్లల విక్రయాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామని సిఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఆర్థిక స్థోమత, కుటుంబ వ్యవహారాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగితే ఆ కుటుంబం ఎల్లప్పుడు సంతోషంగా ఉందని అన్నారు. పిల్లలను పోషించే స్థాయి లేకుంటే అందుకు కావాల్సిన నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.

## బిసిల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి

మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** బిసిల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. గౌడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆయన మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు తాళ్ల ఆనంద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి నిరంజన్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి అత్తిని వినయ్‌కుమార్ గౌడ్, రామకృష్ణ, వెంకటేష్‌గౌడ్, గణేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చిన ఘనత కాంగ్రెస్‌దే



**ప్రజాపక్షం/చర్లపల్లి:** ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని ఏఎస్‌రావు నగర్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని కమలానగర్, మహేష్‌నగర్ కాలనీలో గృహజ్యోతి పథకం కింద లక్ష కుటుంబాలు లబ్దిదారులు పొందారు. నాయకులు, లబ్దిదారుల ఇంటికి వెళ్లి ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి ఎఇ గంగాభవానిలతో కలసి వినియోగదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొజ్జ రాఘవరెడ్డి, మాడ వెంకట్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కమలా నగర్ ప్రెసిడెంట్ జనార్ధన్‌గౌడ్, సెక్రెటరీ పెద్ది నవీన్, సుధాకర్, జలజ, పద్మ, గీత పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మూడుచింతలపల్లి మున్సిపల్‌లో మాజీసర్పంచ్ జాం రవి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి బూరుగు పూజ రూ. 11.100, రెండవ బహుమతి లావణ్య రూ.5,100, మూడవ బహుమతి వి.లావణ్య రూ. 3,100 గెలుచుకున్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ నర్సింలు, మాజి ఉపసర్పంచ్ మురళీగౌడ్, నీరజ్, సదాశివరెడ్డి, సురేష్, బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వేస్ట్ పరికరాల సేకరణ



**ప్రజాపక్షం/చర్లపల్లి:** మన నగరాన్ని శుభ్రంగా ఉంచడమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని కూడా సురక్షితంగా ఉంచడంలో మీరు కీలక పాత్ర పోషిస్తున్నారని ఉప్పల్ జోనల్ కమిషర్ రాధికగుప్తా అన్నారు. కుషాయిగూడ బస్టాండ్‌లో నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను కాలనీవాసుల చేతుల మీదుగా స్వీకరించారు. మీ అంకిత బావం వల్ల భూమి, నీరు. గాలి కాలుష్యం తగ్గి భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందుతందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, డిఇ రవి, సానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## మర్రి చెన్నారెడ్డి సేవలు మరువలేనివి

తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**ప్రజాపక్షం/తాండూరు :** ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి సేవలు మరువలేనివని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి జయంతిని పురష్కరించుకుని మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో ఆయన సమాది వద్ద పుష్ప గుచ్చాలను సమర్పించిన ఎంఎల్‌ఏ బుయ్యని మనోహర్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.

## జిల్లాల పునర్విభజన హర్షనీయం

**ప్రజాపక్షం/బంట్వారం :** ప్రజా పాలనలో ప్రజా సమస్యలు సులువుగా ఉండేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నా కొత్త నిర్ణయం సంతోషకరమని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పి.రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలానికి కొన్ని గ్రామాలు, పక్కనే ఉన్నా మర్పల్లి మండలం నుంచి కలోఖోడ, శాపూర్, శాపూర్ తాండా, పెద్దపూర్, దమస్తాపూర్ మరియు ఎన్నారం, గ్రామాలను అనుసందానం చేస్తూ బంట్వారం మండలం పెద్ద మండలంగా చేయుటకు స్థానిక ఎమ్మెల్యే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## పిఆర్‌టియు డైరీ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** పిఆర్‌టియు తెలంగాణ డైరీ 2026 నూతన సంవత్సర క్యాలండర్‌ను జిల్లా విద్యాదికారి విజయకుమారి మంగళవారం కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు టి.శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామ్‌రెడ్డి, మాజి గౌరవ అద్యక్షుడు మోహన్‌రెడ్డి, లింగనాదం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/మర్పల్లి :** ప్రెండ్స్ యూత్ టోర్నమెంటును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేష్ యాదవ్‌తో కలిసి ప్రట్లూర్ సర్పంచు బానోత్ పరశరాం మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ తాండలో మంగళవారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచు అఖిల్ ఎంపిటీసి మహేష్ ,సురేష్ వార్డు సభ్యులు రాములు ,గోవర్ధన్ , ప్రశాంత్, అప్రోజ్ ,ముజ్జు ,నర్సింలు , తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రంలో

# భారీ అగ్నిప్రమాదం



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** కూకట్‌పల్లి రాజీవ్‌గాంధీ నగర్‌లో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న గ్యాస్ రీఫిల్లింగ్ సెంటర్‌లో మంగళవారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పెద్ద సిలిండర్ల నుంచి చిన్న సిలిండర్లకు గ్యాస్ నింపుతున్న సమయంలో ఒక్కసారిగా గ్యాస్ లీక్ కావడంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఇప్పటివరకు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. అయితే సంఘటన సమయంలో దాదాపు ఎనిమిది గ్యాస్ సిలిండర్లు పేలినట్లు స్థానికులు చెబుతున్నారు. గ్యాస్ రీఫిల్లింగ్ సెంటర్‌కు సంబంధిత శాఖల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే గుట్టుచప్పుడు కాకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేయడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని అంచనా వేస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇటువంటి అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## కార్పొరేట్, ఫాసిస్టు పాలనకు

# చరమగీతం పాడేలా పోరాటాలు

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** కార్పొరేట్, ఫాసిస్టు పాలనకు చరమగీతం పాడేలా పోరాటాలు చేసే లక్ష్యంగా ఈనెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శత జయంతి బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జి.దామోదర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ కాప్రా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఇసిఐఎల్ ప్రధాన కూడలి, బస్ టర్మినల్ వద్ద కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలసవాద వ్యతిరేక ప్రతిఘటన, రాజీ లేని కార్మికులు, రైతుల పోరాటాల ద్వారా నిర్మితమైన సిపిఐ 100 ఏళ్ల చరిత్ర మహోన్నతమైందన్నారు. ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే సభకు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వివస్ బోస్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, సిపిఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి.సత్యప్రసాద్, నియోజక వర్గ కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా, దుర్గాప్రసాద్, నర్సింహారావు, భరత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత




**ప్రజాపక్షం/శామీర్‌పేట :** రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని శామీర్‌పేట ఇన్స్‌పెక్టర్ శ్రీనాద్ పిలుపునిచ్చారు. మంగళవారం గ్రేట్ హైద్రాబాద్ పరిదిలోని తూంకుంటలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్, జైపాల్‌రెడ్డి, దోసకాయల వెంకటేష్, పల్లె సీతారాములుగౌడ్, అఖిలేష్‌రెడ్డి, పత్తి యాదగిరి, మహేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, బస్వారెడ్డి, బాలకృష్ణ, అల్వాల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నవీన్‌రెడ్డి, అడ్మిన్ ఎస్ఐ సోమిరెడ్డి పాల్గొన్నారు.
**చర్లపల్లి :** రోడ్డు భద్రతలు పాటించి వాహనదారులు తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఉప్పల్ డిసిపి కె.సురేష్‌కుమార్ తెలిపారు. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇసిఐఎల్ చౌరస్తాలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. డిసిపితో పాటు ఎసిపి వెంకట్‌రెడ్డి, కుషాయిగూడ ఆర్‌టిసి డిపో మేనేజర్ వేణుగోపాల్, సిఐలు భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రామలక్ష్మ ణరాజు, ఎస్ఐలు వెంకన్న, సతీష్, సుధాకర్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజా సహకారం అవసరమని సిఐ సుధాకర్ అన్నారు. ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి చౌరస్తాలో రోడ్డు భద్రతపై ఆటో, బస్సు డ్రైవర్లు, రోడ్డు ప్రమాద బాధితులు, కాలనీవాసులు, నాయకులు, డాక్టర్లు అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐలు హరిందర్, నర్సింహరావు పాల్గొన్నారు.




# సంక్షేమ పథకాల గ్రీటింగ్ కార్డులు పంపిణీ




**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి/మల్కాజిగిరి :** సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వం రూపొందించిన నూతన సంవత్సర, సంక్రాంతి గ్రీటింగ్ కార్డులను మంగళవారం ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలతో కలిసి ప్రజలకు అందజేశారు. కాప్రా ఎస్టీ కాలనీ, నాయక్‌నగర్ ప్రాంతాల్లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వరరెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, డివిజన్ అధ్యక్షులు నాగశేషు, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్‌నాయక్, డైరెక్టర్ పూర్ణయాదవ్, విద్యుత్ శాఖ ఏడి ప్రభాకరరెడ్డి, ఏఈ సత్యనారాయణ, లైన్‌మెన్ రహమాన్‌లతో కల్సి కాలనీవాసులకు గ్రీటింగ్‌లను అందచేశారు. గృహలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీలాంటి అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీ నాయక్‌నగర్ కాలనీసభ్యులు పార్వతి నాయక్, మధుమతినాయక్, వల్యానాయక్, చరణ్, పద్మ, అనిత, ఘమ, శాంతి, విమల, లక్ష్మి , బద్రి, తులసి, మల్లికార్జున, రాకేష్ యాదవ్, సురేష్, అశోక్ జగదీష్ తపాల్గొన్నారు. బిజెఆర్ నగర్‌లో ని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ బిజెఆర్ నగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ విద్యుత్ శాఖ ఎఇ గోపాల్, సిబ్బంది రెడ్యానాయక్, రాజిరెడ్డి, మల్లయ్య, సంతోష్‌తో కలిసి గ్రీటింగ్‌లను అందజేశారు. మల్కాజిగిరిలోని మహంకాళి ఆలయం, పటేల్‌నగర్, ఓల్డ్ మల్కాజిగిరి ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యంలో జరిగిన గ్రీటింగ్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు సంపత్‌కుమార్, జెడి చరణిత్‌గౌడ్, భూదేవి, శారద, నాగేష్, చారి, అరుణ్ గోగికర్, కొండ గౌడ్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండు వయోవృద్ధుల డే కేర్ సెంటర్లు




**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** మేడ్చల్ జిల్లాలోని జీడిమెట్ల, శామీర్‌పేట ప్రాంతాల్లో రెండు వయోవృద్ధుల డే కేర్ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మంగళవారం ఈ సెంటర్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లైవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈసెంటర్లలో వయో వృద్ధులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించటంతో పాటు విశాలమైన భవనం, సదుపాయాలు, మానసిక, శారీరక ఉల్లాసం కోసం చెస్, క్యారమ్స్‌లాంటి ఆట వస్తువులు, వారి ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం వారానికి ఒక రోజు వైద్యులు, ఎఎన్‌ఎంల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, సలహాలు, ప్రతిరోజు పౌష్టికాహారం అందించటం జరుగుతుందని జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖాధికారి శారద తెలిపారు. ఎన్జీఓ రెడ్ క్రాస్ సొసైటీ, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, సిడిపిఓ రేణుక పాల్గొన్నారు.

## సైనికులుగా పనిచేద్దాం..మున్సిపల్‌లో జెండా ఎగురవేద్దాం

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**ప్రజాపక్షం/వికారాబాద్:** సైనికులుగా పనిచేసి.. మున్సిపల్‌లో జెండా ఎగురవేద్దాం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అనంద్, మాజీ బిసి కమిషన్ మెంబర్ శుభప్రద్‌పటేల్, నగేందర్‌గౌడ్‌తో కలిసి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలలో నెరవేర్చలేని వాటిని ప్రజలకు గుర్తు చేయాలని కోరారు. ఏ వార్డు అయిన, రిజర్వేషన్ ఏది వచ్చిన పార్టీ అభ్యర్థికోసం పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ సిఎం కెసిఆర్ ఆనవాళ్లు తీసేసే పనిలో మాత్రమే ఉంటాడని, వికారాబాద్ జిల్లాను తీసివేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, దీనికోసం ఉద్యమానికి సిద్ధం కావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో వికారాబాద్, తాండూర్, పరిగిలలో ఎటువంటి అభివృద్ధి చేయాలేదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం అందరూ కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు గోపాల్, నాయకులు అనంత్‌రెడ్డి, విజయ్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వేటగాళ్ల ఉచ్చుకు బలవుతున్న వన్యప్రాణులు

తట్టేపల్లి అటవీప్రాంతంలో
వెలుగు చూసిన ఘటన

కేసు దర్యాప్తు చేస్తున్న
తాండూరు ఫారెస్టు రేజర్ శ్రీదేవి



**ప్రజాపక్షం/తాండూరు :** వేటగాళ్లు వేసిన ఉచ్చులో పడి వన్యప్రాణులు బలవుతున్న ఘటన తట్టేపల్లి అటవీ ప్రాంతంలో వెలుగు చూసింది. సోమవారం రాత్రి కొందరు వేటగాళ్లు పెద్దేముల్ మండల పరిధి తట్టేపల్లి అటవి ప్రాంతంలో విద్యుత్ వైర్లు అమర్చి వన్యప్రాణులను వేటాడుతున్నారని సమాచారం అందుకున్న తాండూరు ఫారెస్టు రేంజర్ శ్రీదేవి, సెక్షన్ ఆఫీసర్‌లు స్వప్న, మమత, వెంకటేశం, బీటు ఆఫిసర్లతో కలసి అటవీ ప్రాంతాన్ని గాలించగా వేటగాళ్ళ ఉచ్చులో పడి అడవి పందులు, ఇతర మూగ జీవాల కళేబరాలు లభించినట్లు ఫారెస్టు రేంజర్ శ్రీదేవి తెలిపారు. మండల పశువైద్యాధికారి దీప్తి ఆదేశాల మేరకు తట్టేపల్లి విఎల్‌ఓ కృష్ణమూర్తి వన్యప్రాణుల కళేబరాలకు పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకోవడంతోపాటు రెండు, బైక్‌లతో పాటు విద్యుత్ వైర్లు స్వాధీనం చేసుకున్నట్లు ఫారెస్టు రేంజర్ శ్రీదేవి తెలిపారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు

## కన్నెరజేస్తే బయట తిరుగలేరు

ఎఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మా నాయకుడు వజ్రేష్‌యాదవ్‌పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కన్నెరజేస్తే బయట తిరుగలేవని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని హెచ్చరించారు. మంగళవారం ఉమ్మడి శామీర్‌పేట మండల ప్రెస్‌క్లబ్‌లో అలియాబాద్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేష్, ఎ బ్లాక్ అద్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపల్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపల్‌లో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో క్యాడర్, లీడర్‌లు లేరని అనడం హాస్యస్పదమన్నారు. మల్లారెడ్డి మంత్రి పదవిలో ఉండి భూముల కబ్జాలు, చెరువుల కబ్జాలు చేయడం తప్పా ప్రజల సంక్షేమంపై ఏనాడు దృష్టి పెట్టలేదని ఎద్దేవా చేశారు. సమావేశంలో కమఠం కృష్ణారెడ్డి, మంద శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, కమఠం కృష్ణారెడ్డి, అఖిలేష్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, చాట్లపల్లి నర్సింగరావు, లక్ష్మారెడ్డి, అబ్బగౌని భాస్కర్‌గౌడ్, బస్వారెడ్డి, బాలకృష్ణ, శశిధర్‌రెడ్డి, జాఫర్, నర్సింలు పాల్గొన్నారు.



# ఎంపి ఈటల, ఎమ్మెల్యే మర్రి వర్గీయుల ఘర్షణ



### ఎమ్మెల్యే పేరిట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీయే కారణం

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** రైల్వే బ్రిడ్జి పారంభం కోసం వచ్చిన మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి అనుచరులు మంగళ ఘర్షణ పడ్డారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతుండటాన్ని గమనించిన పోలీసులు, రైల్వే అధికారులు ఎంపి, ఎమ్మెల్యేలకు నచ్చ చెప్పి వారిద్దరిని ఒకే వేదికపై కూర్చోబెట్టి ప్రారంభ కార్యక్రమం ఎలాంటి అంతరాయం లేకుండా పూర్తి చేశారు. రైల్వే బ్రిడ్జి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయించటంలో తమ నాయకుడే అంటూ ఎమ్మెల్యే పేరిట బిఆర్‌ఎస్ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై ఎంపి అనుయాయులైన బిజెపి నేతలు అభ్యంతరం వ్యక్తం చేయటమే ఈ వివాదానికి కారణమైంది. మంగళవారం మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని మచ్చబొల్లారంలో రూ.6.6 కోట్ల వ్యయంతో రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభ కార్యక్రమాన్ని దక్షిణ మధ్య రైల్వే అధికారులు మంగళవారం చేపట్టి ముఖ్య అతిథులుగా బిజెపికి చెందిన మల్కాజిగిరి ఎంపి ఈటెల, బిఆర్‌ఎస్‌కు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిలను ఆహ్వానించారు. ఆ ప్రాంతంలో ఎమ్మెల్యే కృషి కారణమే ఆర్‌యుబి పనులంటూ బిఆర్‌ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే ఫొటోతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీని చూసిన బిజెపికి చెందిన ఎంపి అనుయాయులు కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఎంపి నిధులు మంజూరు చేయిస్తే ఎమ్మెల్యే పేరిట ఎలా ఫ్లెక్సీ వేస్తారంటూ బిఆర్‌ఎస్ శ్రేణులతో వివాదానికి దిగటంతో ఇరువర్గీయుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

### సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి పనులు

ప్రారంభ కార్యక్రమంలో ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ పోస్టర్లు, ఫ్లెక్సీలపై ఫొటోలతో ప్రచారం కోసం తాను ఆరాట పడే వాడిని కాదని, ప్రజల గుండెల్లో స్థానం పొందటం కోసమే తన పనులని స్పష్టం చేసారు. మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో అధిక శాతం రైల్వే స్టేషన్లు, రైల్వే లైన్లు ఉండటం వల్ల ఎదురయ్యే ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్‌లో మాట్లాడటం, కేంద్ర మంత్రులను సంప్రదించి నిధులు మంజూరు చేయించటం వల్లే ఇక్కడ రైల్వే పనులు చకాచకా కొనసాగుతున్నాయన్నారు. రైల్వే పనులకు రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా ఇవ్వక పోయినప్పటికి కేంద్ర ప్రభుత్వమే పూర్తి స్థాయిలో నిధులు భరిస్తోందన్నారు. రాష్ట్రంలో 23 ఆర్‌యుబి, 23 ఆర్‌ఓబి పనులు చేయాల్సి ఉందని, రూ.720 కోట్లతో సికింద్రాబాద్, రూ. 450 కోట్లతో కాచిగూడ, రూ. 350 కోట్లతో హైదరాబాద్, రూ.450 కోట్లతో చర్లపల్లి రైల్వేస్టేషన్ల నిర్మాణాలు చేపట్టిందని ఎంపి ఈటెల తెలిపారు. కార్యక్రమంలో రైల్వే డిప్యూటీ మేనేజర్ ఉదయనాథ్, డిఎం సంతోష్, సీనియర్ డిసిఎం అనంత్ పవార్, సిపిఆర్‌ఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

భారత్‌లో త్వరలో మొదలయ్యే పొట్టి ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ ఆడడంపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ఐసిసి నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని బిసిసిఐ స్పష్టం చేయడంతో వేదిక మార్పు తప్పదేమో? అనిపించింది. కానీ, ఇండియాలోనే ప్రపంచకప్ ఆడేలా బంగ్లాదేశ్ బోర్డును ఒప్పించేందుకు ఐసిసి పావులు కదుపుతోంది. ఈ మేరకు భారత్‌లో వరల్డ్ కప్ ఆడబోమనే నిర్ణయాన్ని సమీక్షించుకోవాలని ఐసిసి తమను కోరిందని మంగళవారం బిసిబి వెల్లడించింది. టి–20 ప్రపంచకప్ కోసం ఇండియాకు తమ జట్టును పంపబోమని బంగ్లాదేశ్ బోర్డు తేల్చి చెప్పిన నేపథ్యంలో ఐసిసి రంగంలోకి దిగింది. ఎలా

## భారత్‌లో ఆడకూడదనే నిర్ణయాన్ని మార్చుకోండి..

### బిసిబిని అభ్యర్థించిన ఐసిసి !



గైనా బిసిబి తమ నిర్ణయాన్ని మార్చుకునేలా చేసేందుకు ప్రయత్నిస్తోంది. మంగళవారం బిసిబి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది ఐసిసి. 'ఈ సందర్భంగా ఇదివరకు చెప్పినట్టుగానే భద్రతా కారణాల రీత్యా భారత్‌కు తమ జట్టును పంపబోమని బంగ్లాదేశ్ బోర్డు చెప్పింది. భారత్‌లో కాకుండా ఇతర దేశాల్లో తమ జట్టు మ్యాచ్‌లు నిర్వహించాలని ఐసిసి కోరింది. అయితే.. ఐసిసి మాత్రం అందుకు సిద్ధంగా లేదనిపిస్తోంది. ఎందుకంటే ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించినందున నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరింది. అయితే.. మాబోర్డు సభ్యులం మాత్రం అందు కు అంగీకరించలేదు. అయితే.. పరిష్కారం లభించేంతవరకూ చర్చలు జరపాల ని ఐసిసి, బిసిబి అనుకుంటున్నాయి. బంగ్లా క్రికెటర్ల భద్రతకు బిసిబి కట్టుబడి ఉంది. ఈ విషయమై అధికారులు, సిబ్బంది ఐసిసితో సంప్రదింపులు జరుపుతున్నారు' అని బిసిబి తెలిపింది.

**మా పరిధిలో లేనిది...**'ప్రపంచకప్ మ్యాచ్ కోసం మా జట్టును ఇండియా పంపించమని ఐసిసికి బంగ్లా బోర్డు లేఖ రాయడంతో మొదలైన సందిగ్ధత కొనసాగుతోంది. ఐసిసి జోక్యం చేసుకుంటుందా? లేదంటే శ్రీలంకలో బంగ్లా జట్టు మ్యాచ్లు ఆడిపిస్తారా? అనేది తెలియడం లేదు. ఈ నేపథ్యంలో బిసిసిఐ సెక్రటరీ దేవజిత్ సైకియా కీలక వ్యాఖ్యలు చేశాడు. తమకు ఐసిసి నుంచి ఎలాంటి సమాచారం అందలేదన్నాడు. 'టి–20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ జట్టు మ్యాచ్‌ల వేదికల మార్పు గురించి ఐసిసి నుంచి మాకు ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం అందలేదు. ఈ అంశం మాపరిధిలో లేనిది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, ఐసిసికి సంబంధించిన విషయమిది, ఒకవేళ ఐసిసి తప్పనిసరిగా వేదికలను మార్చాలని మాకు చెబితే ఆతిథ్య దేశంగా అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని దేవజిత్ సైకియా వెల్లడించాడు.

## చెలరేగిన హర్మన్..

# ముంబయి ఘనవిజయం



**నవీ ముంబయి:** మహిళల ప్రీమియర్ లీగ్ 2026(డబ్ల్యుపిఎల్)లో భాగంగా గుజరాత్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ ఘన విజయం సాధించింది. 193 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబయి 19.2 ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ముంబయికి ఇది రెండో విజయం. అమనోజ్యోత్ కౌర్ 40 (26 బంతుల్లో), హర్మన్ ప్రీత్ కౌర్ 71(43 బంతుల్లో), నికోలా కెరీ 38(23 బంతుల్లో), మాథ్యూస్ 22 (12 బంతుల్లో), జి.కమలిని 13 (12 బంతుల్లో) రన్స్ చేశారు. గుజరాత్ బౌలర్లలో రేణుకా సింగ్, కష్వీ గౌతమ్, సోఫీ డివైన్ తలో వికెట్ పడగొట్టారు. 16వ ఓవర్లో రేణుకాసింగ్ బౌలింగ్లో నికోలా కెరీ 4ఫోర్లు బాదింది. మరో ఫోర్ లెగ్స్ రూపంలో వచ్చింది. దీంతో ఆ ఒక్క ఓవరలోనే 20 పరుగులు వచ్చాయి. అంతకు ముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. ఐదో స్థానంలో వచ్చిన జార్జియా వేరోమ్ (43; 33 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ గా నిలిచింది. కనికా అహుజా (35; 18 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), బెత్ మూనీ (33; 26బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), భారతీ పుల్మాలి (36; 15 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించారు. ఆష్లీన్ గార్డ్నర్ (20, 11 బంతుల్లో 4 ఫోర్లు) దూకుడుగా ఆడినా ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయింది. ఆయుషి సోనీ(11) రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగింది. 9 ఓవర్లకు 96/2తో ఉన్న గుజరాత్.. 17ఓవర్లకు 143/5తో నిలిచింది. చివర్లో భారతి చెలరేగింది. దీంతో ఆఖరి మూడు ఓవర్లలో ఆ జట్టు 49 పరుగులు చేసింది. ముంబయి బౌలర్లలో షబ్నిమ్, హేలీ మాథ్యూస్, నికోలి కేరీ, అమేలియా కెర్ ఒక్కో వికెట్ పడగొట్టారు

## వాషింగ్టన్ ఔట్



**వడోదర :** సొంతగడ్డపై న్యూజిలాండ్తో జరుగుతున్న వన్డే సిరీస్లో భారత జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సిరీస్ ప్రారంభానికి ముందే వికెట్ కీపర్ రిషబ్ పంత్ గాయంతో దూరమవగా మొదటి వన్డే అనంతరం ఆల్రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా పక్కటెముకల గాయంతో సిరీస్ నుంచి తప్పుకున్నాడు.

## 'నన్ను ఆల్‌రౌండర్‌గా చూడాలనుకుంటున్నారు'

### యువ పేసర్ హర్షిత్ రాణా



**వడోదర :** భారత జట్టు మేనేజ్‌మెంట్ తనను ఆల్‌రౌండర్‌గా ఎదగాలని కోరుకుంటున్నదని యువ పేసర్ హర్షిత్ రాణా అన్నాడు. మ్యాచ్ ముగిశాక రాణా మాట్లాడుతూ.. 'జట్టు మేనేజ్‌మెంట్ నన్ను ఆల్‌రౌండర్‌గా చూడాలనుకుంటున్నది. ప్రస్తుతం నేను నెట్‌లో దానిమీదే పనిచేస్తున్నా. లోయర్ ఆర్డర్‌లో నేను 30–40 పరుగులు చేసినా అవి జట్టుకు ఎంతో ఉపయోగకరం' అని అన్నాడు.

---

మహిళ

# రెండు జీవితాల మధ్య ఒక యోధురాలు



ఆమె పేరు షి మింగ్... పగలు ఆసుపత్రి వాసనలో మునిగిపోయిన వైద్య విద్యార్థిని. స్టెతస్కోప్‌తో రోగుల గుండె ధడలను వింటూ, తల్లిదండ్రుల కలలను తన చేతుల్లో మోస్తున్న కూతురు. డాక్టర్ అవ్వడం ఆమె కుటుంబానికి గర్వకారణం. ఆ కలను ఆమె నిరాకరించలేదు. కానీ చీకటిపడగానే ఆమె మరో ప్రపంచంలోకి అడుగుపెట్టేది. ఆసుపత్రి కోట్‌ను తీసేసి, చేతులకు గ్లోవ్స్ వేసుకుని, మసక వెలుతురులో మెరిసే కేజ్‌లోకి ప్రవేశించేది. అక్కడ ఆమె షి మింగ్ కాదు...అక్కడ ఆమె ఒక యోధురాలు. చెమట, రక్తం, నొప్పి వంటివి ఏవీ ఆమెను బాధించలేదు. భయపెట్టలేదు. అవన్నీ ఆమె కలకు సాక్ష్యాలు. తల్లిదండ్రులు ఆమె ఆరోగ్యాని కోసం తేలికపాటి మార్షల్ ఆర్ట్స్ చేస్తుందనుకున్నారు. కానీ నిజానికి ఆమె ప్రొఫెషనల్ యుఎఫ్‌సి ఫైటర్‌గా ప్రపంచం ముందుకు నిలవడానికి సిద్ధమవుతోంది. అది ఆట కాదు. అది జీవితం మీద వేసిన పందెం. మొత్తం మీద ఆమె రెండు జీవితాలు... ఒకటి తెల్ల కోట్‌లో, మరొకటి యుద్ధ కేజ్‌లో.... ఒకే రోజు ఢీకొన్నాయి. స్ట్రావెయిట్ టోర్నమెంట్‌లో ఆమె ఒక శక్తివంతమైన నాకౌట్‌తో విజయం సాధించింది. ప్రపంచం ఆమె పేరును వినింది. కెమెరాలు ఆమె వైపు తిరిగాయి. ఇక రహస్యాలు నిలువలేదు. ఆ రోజు నుంచి షి మింగ్ ఒక ప్రతీకగా మారింది. పగలు ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్. రాత్రి తన కలల కోసం పోరాడే యోధురాలు. ప్రజలు ఆమెను నిజ జీవిత సూపర్‌హీరో అని పిలిచారు. కానీ ఆమె అసలు సూపర్ పవర్ ఇంకేదో... అదేమిటంటే.. ఆమె ధైర్యం. జీవితం ఒకే దారిని ఎంచుకో అని చెప్పినప్పుడు, ఆమె రెండు దారుల్లోనూ నడవగలనని నిరూపించింది. తల్లిదండ్రుల కలను గౌరవిస్తూ, తన హృదయపు స్వప్నాన్ని వదలకుండా ముందుకు సాగిన ఒక మహిళ కథ ఇది. కలలకు హద్దులు లేవని చెప్పే నిశ్శబ్దమైన గర్జన..షి మింగ్.

# జైలును ఎంచుకున్న అమ్మాయి

అది 1887 సంవత్సరం. బొంబాయి హైకోర్టు ఒక యువతిని నిలబెట్టింది. ఆమె పేరు రుఖ్మాబాయి. 'నీ భర్త ఇంటికి వెళ్తావా లేక జైలుకెళ్తావా?' అని జడ్జి అడిగినప్పుడు ఆమె ఒక్క క్షణం కూడా ఆలోచించలేదు. 'జైలు' అన్నది. ఆ సమాధానం కోర్టులోని వారందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. అదే సమాధానం ఒక సామ్రాజ్యాన్ని కుదిపేసింది. రుఖ్మాబాయికి పదకొండేళ్ల వయసులో పెళ్లి చేశారు. ఆమెకు పెళ్లి అంటే ఏమిటో కూడా తెలియని వయసు. ఎదుగుతూ చదువుకుంది, ఆలోచించడం నేర్చుకుంది, స్వేచ్ఛ అర్థం చేసుకుంది. ఇరవయ్యేళ్ల వయసులో భర్త వచ్చి, 'నువ్వు నా ఆస్తి. నా ఇంటికి రావాలి' అన్నాడు.

'నేను పిల్లగా ఉన్నప్పుడు చేసిన ఒప్పందాన్ని నేను అంగీకరించను'. అని



తెగేసి చెప్పింది రుఖ్మాబాయి. దీనితో యుద్ధం మొదలైంది. ఆ రోజుల్లో ఒక యువతి ఆ విధంగా భర్తకు ఎదురు చెప్పడాన్ని సమాజం సహించలేకపోయేది. పురుషాధిక్యం ఇలాంటి జవాబును అవమానంగా భావించేది. కేసు కోర్టు మెట్లు ఎక్కింది. నాడస అది కోర్టు కేసుల్లోనే ఒక విప్లవం. న్యాయవాదులు, న్యాయమూర్తులు, పండితులు, మతాధికారులు... ఒకరని ఏమిటి.. అందరూ ఆమెపై విరుచుకుపడ్డారు. తిట్టారు. 'స్త్రీ ఇలా మాట్లాడకూడదు', 'మెట్టినింటికి వెళ్లడం మన సంప్రదాయం', 'భర్తకే నీపై పూర్తి అధికారాలు ఉంటాయి. ఇది ధర్మం' అంటూ రకరకాలుగా నీతి బోధలు చేశారు. కోపగించుకున్నారు. బతిమిలాడారు. ప్రాధేయపడ్డారు. రాబోయే దారుణ పరిస్థితులు ఎలా ఉంటాయోనని హెచ్చరికలు కూడా చేశారు.

కాని రుఖ్మాబాయి మాత్రం 'నేను సమ్మతించని బంధనాన్ని ఒప్పుకోవడం కంటే జైలే మేలు' అనే అభిప్రాయాన్నే పదేపదే స్పష్టం చేసింది. ఆమె మాటలు తొలుత ప్రాంతాలు దాటితే... కోర్టులో చేసిన వ్యాఖ్యలు సముద్రాలు దాటాయి. ఇంగ్లాండ్‌లో మహిళా ఉద్యమాలు ఆమెను సమర్థించాయి. భారతదేశంలో బాల్యవివాహంపై మొదటిసారి గట్టిగా ప్రశ్నలు వినిపించాయి. చివరకు ఆమె స్వేచ్ఛ పొందింది. పెళ్లి రద్దయింది. కానీ ఆమె అక్కడితో ఆగిపోలేదు. చదువుకోడానికి ఇంగ్లాండ్ వెళ్లింది. అందరినీ ఎదిరించి మరీ చదువుకుంది. డాక్టర్ కోర్సు పూర్తి చేసింది. భారతదేశానికి తిరిగి వచ్చి వేలాది పేద మహిళలకు వైద్యం చేసింది. ఎంతో మంది నర్సులను తయారు చేసింది. వ్యాధుల మధ్యలోనూ వెనకడుగు వేయలేదు. 'నన్ను ఆచారాల పంజరంలో బంధించాలనుకున్న వ్యవస్థనే నేను మారుస్తాను' అనే నమ్మకంతో ముందంజ వేసింది. వైద్య సేవను అధికారికంగా ప్రాక్టీస్ చేసిన తొలి భారత మహిళగా గుర్తింపుసంపాదించింది. తాను కోరుకున్న రీతిలోనే జీవితాన్ని తీర్చిదిద్దుకుంది. ఆమె కేసు వల్లే భారతదేశంలో బాల్యవివాహాన్ని అడ్డుకునే చట్టం వచ్చింది. ఆమె పోరాటం వల్లే లక్షలాది అమ్మాయిలకు చదువు, ఎంపిక, స్వేచ్ఛ లభించాయి. 1955లో రుఖ్మాబాయి మరణించింది. కానీ ఆమె ఆలోచన చనిపోలేదు. ఈరోజు పాఠశాలకు వెళ్లే ప్రతి అమ్మాయి రూపంలో ఆమె తిరుగుబాటు జీవిస్తోంది. ఒక మహిళ చరిత్ర దిశను మార్చగలదని నిరూపించిన రుఖ్మాబాయి యావత్ మహిళా లోకానికే గర్వకారణం.

---

## ఆపదలో ముందుండేది జన సేవాదళ్

### సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్



**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రజలకు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోడానికి ముందుండేది జన సేవాదళ్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన జన సేవాదళ్ కరీంనగర్ జిల్లాస్థాయి శిక్షణ శిబిరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడారు. నాటి సిపిఐ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు ప్రారంభించిన జన సేవాదల్ నేటికీ కొనసాగుతున్నదన్నారు. దేశంలోని మతోన్మాదం నుండి ప్రజలకు ఇబ్బందులు జరిగినప్పుడు జనసేవాదళ్ కార్యకర్తలు వారి నుండి కాపాడే క్రమశిక్షణ కలిగిన సైన్యమని ఆయన కొనియాడారు. వరదలు, విపత్తులు వచ్చినప్పుడు ప్రజలను కాపాడే ఎర్రసైన్యమే జన సేవాదళ్ కార్యకర్తలు అని, సిపిఐ వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా జనవరి 18 తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభలో జనసేవదళ్ కార్యకర్తలు భారీ ప్రదర్శన నిర్వహిస్తారని ఆయన తెలిపారు. జనసేవదళ్ రాష్ట్ర ఇన్స్ట్రక్టర్ గోషిక మోహన్ కార్యకర్తలకు పలు రూపాల్లో ట్రైనింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందే స్వామి, పొన్నగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయినీ అశోక్, నాగెల్లి లక్ష్మారెడ్డి ,గూడెం లక్ష్మి, న్యాలపట్ల రాజు ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతల శ్రీనివాస్ రెడ్డి, బ్రాహ్మణపల్లి యుగంధర్, మచ్చ రమేష్, అందే చిన్నస్వామి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో అక్షయపాత్రను తీసుకురావద్దు

### ఎఐటియుసి నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఓమయ్య




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మధ్యాహ్న భోజన పథకంలో అక్షయపాత్రను తీసుకురావద్దని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య కోరారు. మంగళవారం ఎఐటియుసి కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు అధికారంలోకి వస్తే పది వేల వేతనం ఇస్తామన్నారు. ప్రతినెల బిల్లులు, వేతనాలు చెల్లిస్తామని, కార్మికులుగా గుర్తిస్తామని హామీనిచ్చి ఈ రోజు ఆ పథకాన్ని హరే రామ హరే కృష్ణ అనే అక్షయపాత్ర స్వచ్ఛంద సంస్థకు అప్పజెప్పడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కొడంగల్‌లో ప్రారంభించిన ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా రెండు నియోజకవర్గాలకు ఒక సెంటర్ పాయింట్ పెట్టి అక్కడ వంటలు జయింటి ప్రతి పాఠశాలకు భోజనాన్ని సరఫరా చేయటమంటే నాణ్యత లేనటువంటి భోజనం పెట్టడమేనన్నారు. ప్రభుత్వం పునరాలోచించి అక్షయపాత్ర ఉపసంహరించుకుని ప్రస్తుత పద్ధతిలోనే కొనసాగించాలని, కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించటంతో పాటు బిల్లును గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి చక్రపాణి, సాయమ్మ, లలిత, అనసూయ పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది సంబురం

# సబ్బండ వర్గాల పండుగ





బాగం హేమంతరావు

**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవ సంబురం సబ్బండ వర్గాల సంబురమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులోని కూరగాయల మార్కెట్ వద్ద సిపిఐ శతాబ్ది ముగింపు బహిరంగ సభ ప్రచారంలో భాగంగా ఎర్ర బెలూన్లను ఎగురవేశారు. బెలూన్లకు సిపిఐ జెండాలు కట్టి గాలిలోకి వదిలారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పని చేసిందన్నారు. ఈ పోరాట క్రమంలో అనేక మంది అమరులయ్యారని అమరుల త్యాగాలను శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మననం చేసుకోనున్నామని, వారి త్యాగాలను స్మరించుకుంటూ భవిష్యత్తు పోరాటాలకు పునరంకితం కానున్నామని హేమంతరావు తెలిపారు. 18న జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయకార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, బిజి క్లెమెంట్, శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్.సీతామహాలక్ష్మి , యానాలి సాంబశివరెడ్డి,ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, తాటి నిర్మల, నూనె శశిధర్, వరదా నర్సింహారావు, బోడా వీరన్న, జ్వాలా నర్సింహారావు పాల్గొన్నారు.

# శతాబ్ది సభకు తరలిరండి

### రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలో ట్రాక్టర్ ర్యాలీ

**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 18న జరిగే ముగింపు సభకు రైతులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రైతులను కోరారు. పార్టీ ఆవిర్భావం నుంచి రైతాంగ సమస్యలపై పోరాడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ఆయన తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం నగరంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ కార్యాలయం వద్ద గోవిందరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ బైపాస్ రోడ్డు, బస్‌డిపో, మయూరిసెంటర్, వైరా రోడ్డు, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, ఎన్‌టిఆర్ విగ్రహం, బైపాస్ మీదుగా పార్టీ కార్యాలయానికి చేరుకుంది. ఈసందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగ పరిరక్షణకు, రైతాంగ శ్రేయస్సుకు పోరాడిన సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను ఖమ్మంలో జరుపుకుంటుందని ఈసందర్భంగా రైతుల ప్రత్యేక ప్రదర్శన ఉంటుందని ఆయన తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పరిరక్షణ కమ్యూనిస్టుపార్టీ పోరాటాలతోనే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ర్యాలీ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, బానోత్ రాంకోటి, బాగం ప్రసాద్, ఏలూరి భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి

### సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ముగ్గులపోటీలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. సిపిఐ వంద ఏండ్ల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ, భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యాలయం ఎదుట సంక్రాంతి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మంది విద్యార్థినులు, మహిళలు పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి విజయసారథి హాజరయ్యారు. మొదటి బహుమతి రూ.5000 కె.భవాని, రెండవ బహుమతి రూ.3000 అర్షం ఇందు, మూడవ బహుమతి దొంతమల్ల స్రవంతి రూ.2000, నాల్గవ బహుమతి కావ్యశ్రీ రూ.1000 అందుకున్నారు. కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, న్యాయనిర్ణేతలు నూకల గీతారెడ్డి, టీ.మమత, మామిండ్ల సాంబలక్ష్మి , పెరుగుకుమార్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, తోట రాజకుమారి, చిదిరాల జ్ఞానేశ్వర్, ఎర్రోజు పద్మ, నాగెల్లి యాకమ్మ, ఉప్పల శ్రావణి, మాధవి, అలిమా, ఆబోతు అశోక్, మేక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# సంస్కృతిపై మనువాద దాడుల్ని తిప్పికొట్టాలి





### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు

### హనుమకొండలో మహిళా సమాఖ్య ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/హనుమకొండ :** మహిళల సంస్కృతి, సాంప్రదాయాలపై మనువాద దాడులను తిప్పికొట్టాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర ఎదుట మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆద్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. బహుమతుల పంపిణీ కార్యక్రమంలో తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలను గౌరవించే సంస్కృతిని పెంపొందించాలని, కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో మహిళలను మార్కెట్ వస్తువులుగా చిత్రీకరిస్తూ మహిళలపై చేస్తున్న దాడులను తిప్పికొట్టాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ శక్తుల విష సంస్కృతి పెరిగి మహిళలపై దాడులు నిత్యకృత్యంగా మారాయన్నారు. అనాదిగా జరుపుకుంటున్న పండుగలను కూడా బిజెపి తన స్వార్థ రాజకీయాలకు ఉపయోగించుకుంటూ మతం రంగును పులిమే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ప్రజల విశ్వాసాలపై, నమ్మకాలపై, తీసుకునే ఆహారం, కట్టుకునే బట్టలపై జరుపుతున్న నియంతృత్వ చర్యలను వ్యతిరేకించాలన్నారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ ముగ్గులు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని, మహిళల్లోని సృజనాత్మకతను వెలికి తీసి మహిళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదాలక్ష్మి , జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాసమల్ల దీనా, మంచాల రమాదేవి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎన్.అశోక్ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, మునిగాల బిక్షపతి, కొట్టెపాక రవి, గోపాల్ పూర్ సర్పంచ్ కర్రె లక్ష్మి , నాయకులు గిన్నారపు రోహిత్, కుడిస్వామి, లావుడ్య రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు రూ.67వేలు అపహరించిన సంఘటన మండల కేంద్రంలోని వాసవి బజార్‌లో మంగళవారం జరిగినట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లిలోని వాసవి బజార్‌లో అద్దెకు ఉంటున్న కానమోని నాగరాజు సోమవారం సాయంత్రం తాళం వేసి అమ్మమ్మ ఊరు అయిన పెండ్లిపాకులకు వెళ్ళాడు. తిరిగి ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి వెనుకభాగాన ఉన్న తలుపును పగులగొట్టి, ఇంట్లోకి వచ్చి బీరువాలో ఉన్న రూ.67 వేలను అపహరించినట్లు తెలిపారు. బాధితుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## స్కూల్‌కు స్థలం పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల పరిధిలోని కొల్‌ముంతల్‌పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 202లో 25 ఎకరాలలో ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అధికారులతో కలిసి స్థలంను పరిశీలించారు. త్వరితగతిన స్థల సేకరణ చేసి ప్రతిపాదనలను రూపొందించాలని ఆర్డీవో రమణారెడ్డికి సూచించారు. ఆయన వెంట తహశీల్దార్ నరేందర్, ఆర్ఐ ఓర్సు శ్రీనివాస్, సర్వేయర్ ఉన్నారు.

## కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావలసిన అవసరం ఉన్నదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బొమ్మాయిపల్లి శాఖ సమావేశం మంగళవారం బద్దం వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 18 వ తేదీన ఖమ్మం నగరంలో 5 లక్షల మందితో గొప్ప బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలతో సహా ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో 40 దేశాలకు చెందిన కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులే కాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా హాజరై సందేశం ఇవ్వబోతున్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, శాఖ కార్యదర్శి చింతల పెంటయ్య, నాయకులు బద్దం వెంకటరెడ్డి, కడారి మల్లేష్, గుండెబోయిన స్వామి, దాసరి యాదగిరి, షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో ఒకరు మృతి



**ప్రజాపక్షం/మునగాల:** మండలంలోని మాధవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఓ ట్రాక్టర్ డ్రైవర్ అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మంగళవారం చ చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేశగాని అశోక్ (41) వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్ కాగా మంగళవారం గ్రామ శివారులో గల ఓ వ్యవసాయ బావిలో మృతదేహమై తేలాడు. పరిసర ప్రాం తాలకు చెందిన రైతులు బావిలో తేలియాడుతున్న మృతదేహన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇదిలా ఉండగా అశోక్ మృతిపట్ల పలువురు పలు రకాలుగా ఊహగాహనలు వ్యక్త పరుస్తున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో డిఎంహెచ్ఓ తనిఖీ

**ప్రజాపక్షం/మర్రిగూడ:** స్థానిక 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం డిఎంహెచ్ఓ పుట్టా శ్రీనివాస్ సందర్శించారు. ల్యాబ్, డయాలసిస్ సెంటర్, ఫార్మా సెంటర్, రికార్డులను తనిఖీ చేసి రోగులతో స్వయంగా వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్లు విధులపై నిర్లక్ష్యం వహించకుండా తమ వృత్తిని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిడెటెంట్ శంకర్ నాయక్, డాక్టర్ దీపక్, డాక్టర్ శాలిని సిబ్బంది పాల్గొన్నారు.

## 23, 24 తేదీల్లో వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణా తరగతులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ జిల్లాకు చెందిన వర్కింగ్ జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించడంలో భాగంగా తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 23,24 తేదీలలో ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ సెక్రెటరీ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు.హైదరాబాద్‌లోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అయిన వెల్లడించారు.ఈ శిక్షణలో పాల్గొనదలచిన ఆసక్తి ఉన్న జిల్లాకు చెందిన జర్నలిస్టులువారి పేర్లను ఈ నెల 20లోగా జిల్లా పౌర సంబంధాల అధికారి వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు,పేరు నమోదుకు నల్లగొండ జిల్లా సమాచార,పౌర సంబంధాల శాఖకార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.జిల్లాలోని జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సభకు రావాలని ఇంటింటి ప్రచారం

**ప్రజాపక్షం/గుండాల :** ఈనెల 18న ఖమ్మం పట్టణంలో జరగనున్న సిపిఐ వందేళ్ల భారీ బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఐ బహిరంగ సభ వాల్ పోస్టర్లను అంటించి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండ సిపిఐ జెండా అని దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందిందని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, కార్యవర్గ సభ్యులు కొమరయ్య, శ్రీను, ఆంజనేయులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కరడుకట్టిన దోపిడీ దొంగలు అరెస్టు

### ఐదు లక్షల విలువగల బంగారు ఆభరణాలు స్వాధీనం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కత్తితో బెదిరించి గాయపరిచి ఓ మహిళ మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడు, చెవి దుద్దులు దొంగతనం చేసి పారిపోయిన వ్యక్తిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారని జిల్లా అడిషనల్ ఎస్‌పి జి రమేష్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది నవంబర్ 28న కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన ఉప్పుల వెంకటరమణ అనే మహిళ తన ఇంటి ముందు గేదెలను కట్టి వేస్తుండగా ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి బంగారు ఆభరణాలు దొంగిలించాడని కేతేపల్లి పోలీస్‌స్టేషన్ ఫిర్యాదుపై పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఈకేసులోని నేరస్థులైన గునిగంటి మహేష్ అలియాస్ నాగరాజు అలియాస్ నాగ, బొటి పాథ్లవత్ వినయ్‌లను పట్టుకుని చేసి విచారించామన్నారు. గతంలో మహేష్ అలియాస్ 2012 నుండి 2017 పలు చోరీ, వాహనాల సెల్‌ఫోన్ దొంగతనాల వంటి 34 కేసుల్లో, 2018లో రాచకొండ పోలీస్ వారు పీడీ యాక్ట్‌లో అరెస్టు చేసి జైలుకు పంపించగా 2021లో చెర్లపల్లి సెంట్రల్ జైలు నుండి విడుదలయ్యాక తన చెడు అలవాట్లకు, ఖర్చులు తీర్చుకోవడానికి, మళ్లీ దొంగతనాలకు పాల్పడ్డారు. ఇనుపాములలో దొంగతనం చేసిన తరువాత కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద పట్టుబడి చేసి వారి వద్ద నుండి పుస్తెలతాడు, రెండు మోటార్ సైకిళ్లు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనపర్చుకున్నామని తెలిపారు. ఈ దొంగతనం కేసును ఛేదించిన డిఎస్‌పి శివరాం రెడ్డి, సిఐ శాలిగౌరారం కొండల్ రెడ్డి, సీసీఎస్ సిఐ చంద్ర శేకర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ఎస్ఐ కేతేపల్లి సతీష్ సిబ్బందిని, సీసీఎస్ ఎస్ఐ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి, వహిద్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, ఫయాజ్, కానిస్టేబుల్ విజయ్ కుమార్‌లను అడిషనల్ ఎస్‌పి అభినందించారు.

# డంపింగ్ యార్డు పాపం గత ప్రభుత్వానిదే

### ఎమ్మెల్యే వీరేశం



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి చెత్త డంపింగ్ యార్డును 1వ వార్డులో గల శివనేనిగూడెం గ్రామ శివార్లులో ఏర్పాటు గత ప్రభుత్వం చేసిన పాపమేనని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం విమర్శించారు. శివనేనిగూడెం గ్రామంలో మంగళవారం రోజున ఆయన పర్యటించి గ్రామ ప్రజలతో మమేకమై గ్రామ సమస్యలను ఆయన స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు డంపింగ్ యార్డు గురించి ప్రస్తావించగా గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో చెత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేసి పెద్ద తప్పిదం చేశారని, దానిని జనవాసం లేని ప్రాంతానికి తరలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. గ్రామంలో ఇండ్లులేని పేదవారికి వచ్చే మార్చినాటికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామన్నారు. అలాగే గ్రామంలోని చెరువు పూడికతీత కూడా తీయిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే మున్సిపాలిటి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా వేముల కోరారు. ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ దండు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని అంజనేయులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చినమల్లయ్య, నాయకులు వనమా వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## గర్భ కోశ నివారణకు ప్రత్యేక శిబిరం



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని లక్ష్మీ దేవి కాల్వ గ్రామంలో గర్భకోశ వ్యాధుల నివారణకు చికిత్స, గాలికుంటూ టీకాలను మంగళవారం గ్రామ ఉపసర్పంచ్ కంబాల వీరయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వల్లంభట్ల రవీందర్ రావు, వార్డు సభ్యులు ముత్తిలింగం, చిగుళ్ల గంగరాజు కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గేదెలకు, ఆవులకు, మేకలకు టీకాలు వేశారు. గ్రామంలో గాలికుంటు వ్యాదిప్రబలింది. సకాలంలో వైద్యశిభిరం ఎర్పాటుతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి సంతోష్, మాజీ ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొమ్మగాని లక్ష్మయ్య, పొన్నాల పుల్లయ్య, పశు వైద్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించడానికి దత్తత గ్రామాలు ఎంపిక

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/బీబీనగర్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి దత్తత గ్రామాలను ఎంపిక చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మండలంలోని కొండమడుగు గ్రామంలో చదువుకున్న విద్యావేత్తలను ఎంపిక చేసి ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యార్థులకు ట్యూషన్ నిర్వహించేందుకు ప్రతిభగల విద్యావంతులైన యువతను స్వచ్ఛందంగా దత్తత తీసుకొని వార్షిక పరీక్షలు జరిగే వరకు వారికి ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేయాలని కోరారు. అదేవిధంగా కొండమడుగు గ్రామంలో పదవ తరగతి పరీక్షలు పాస్ అయ్యే బాధ్యత తీసుకోవడం మంచి పరిణామం అన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు చదువుకోవడానికి మంచి వాతావరణ పరిస్థితులు కల్పించాలని టీవీ సెల్ ఫోన్లు బంద్ చేయాలని కలెక్టర్ కోరారు. విద్యార్థుల జీవితంలో 10వ తరగతి చాలా ముఖ్యమైన భాగమని పదవ తరగతి పాస్ అయిన తర్వాత పై చదువులకు వెళ్ళవచ్చని జీవితంలో మంచిగా స్థిరాపడాలంటే పదవ తరగతి తొలి మెట్టని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, ఎంఈఓ సురేష్ రెడ్డి, ఎంపీడీవో వైస్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా దేవి తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన వారికి న్యాయమైన నష్టపరిహారం


### యూనివర్శిటీకి భూములిచ్చిన రైతులందరికి ధన్యవాదాలు : జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్‌లో నిర్మించనున్న అగ్రికల్చర్ యూనివర్శిటికి భూములు కోల్పోయిన రైతులందరికి తగిన నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని ముగ్దం నగర్‌లో అగ్రికల్చర్ యూనివర్శిటి ఏర్పాటుకు భూములిచ్చిన రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ అగ్రికల్చర్ యూనివర్శిటిలో అర్హతలు మేరకు భూములు కోల్పోయిన కుటుంబ సభ్యులకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసి ఈ ప్రాంతానికి శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అగ్రికల్చర్ యూనివర్శిటి నిర్మించడం ద్వారా రైతులకు తక్కువ భూమిలో ఎక్కువ ఆదాయం వచ్చేలా ఆధునాతన వ్యవసాయం కోసం అగ్రికల్చర్ యూనివర్శిటి శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించవచ్చని, అలాగే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ది చెందుతుందని, భూములు కోల్పోయిన వారందరికి న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తున్నామని తెలిపారు. రైతులు కోరిన ఉద్యోగ అవకాశాలు యూనివర్శిటి అధికారులతో మాట్లాడుతానని, ఇందిరమ్మ ఇల్లు, స్మశాన వాటిక మంజూరు కోసం తప్పకుండా నావంతు కృషి చేస్తానని స్పందించారు. అక్కడే ఉన్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, కంపాక్స్ బాక్స్‌లు ఇచ్చి బాగా చదువుకోని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ప్రొబెషనరీ డిప్యూటి కలెక్టర్లు అనూష, రవిజేత, డిటి నాగేందర్, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

### డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించాలి
### ఆస్పత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/నల్లగొండ:** ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. ఆస్పత్రి లోపల, బయట ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించాలని చెప్పారు. మంగళవారం అయన ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని తనిఖీ చేశారు. మాత, శిశు సంరక్షణ కేంద్రంలో ఓపి, స్కానింగ్, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు తనిఖీ చేశారు. వివిధ చికిత్సల నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన రోగులతో ఆయన ప్రత్యక్షంగా మాట్లాడారు. స్కానింగ్ సెంటర్‌ను తనిఖీ చేసి రోజుకు ఎంత మందికి స్కానింగ్ చేస్తారని, ఇన్‌పేషెంట్లు, ఔట్‌పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పక్కనే ఉన్న దివ్యాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని, రోగుల సహాయకులు వేచి ఉండే గదిని తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రి క్యాంటీన్ ను తనిఖీ చేసి అక్కడ ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను, అవుట్సోర్సింగ్ సిబ్బంది హాజరును పరిశీలించారు. కొంతమంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులు సమయానికి రాకపోవడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ డాక్టర్లు, సిబ్బంది అందరూ సమయం ప్రకారం విధులకు హాజరు కావాలని, ఆలస్యంగా వచ్చిన వారందరికీ మేమోలు జారీ చేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ నేత నరసింహారావును ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిజిహెచ్ సూపరింటెండెంట్ నేత నరసింహారావు, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేష్, డాక్టర్ స్వరూప, డాక్టర్ వందన తదితరులు ఉన్నారు.

**నిర్దేశించిన సమయానికి ముందే నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలి**

వచ్చే విద్యా సంవత్సరం నాటికి నల్లగొండ ఎస్ఎల్‌బిసి వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల అకడమిక్ బ్లాక్, తరగతి గదుల నిర్మాణ పనులను పూర్తి చేసి అప్పగించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఎస్ఎల్‌బిసి వద్ద ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పనులు నిరంతరం కొనసాగించాలని, ఒక్కరోజు కూడా పనులు ఆగరాదని, నిర్దేశించిన సమయానికి ముందే నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలని, ముఖ్యంగా వచ్చే విద్యా సంవత్సరం నాటికి అకాడమిక్ బ్లాక్, తరగతి గదులను పూర్తి చేసి ఇవ్వాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్‌ను ఆదేశించారు. మునుగోడు పాఠశాల నిర్మాణ పనులను సైతం ఇదేవిధంగా వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. తక్కిన నియోజకవర్గాలలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాల పనులకు సంబంధించిన స్థలాలను వెంటనే పొజిషన్లోకి తీసుకోవాలని ఆయన ఆదేశించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి, తహసిల్దార్ పరశురాం, ఈఈ బాల ప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## పేదల అభివృద్ధికి పెద్దపీట

### రూ.6కోట్ల కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేదల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడలోని ఎస్వీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కల్యాణలక్ష్మీ, షాదీముబాకర్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌తో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పంపిణి చేసి మాట్లాడారు. మిర్యాలగూడ నియోజవర్గ వ్యాప్తంగా 600 మంది లబ్ధిదారులకు రూ.6కోట్ల విలువగల చెక్కులను అందించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తు అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుండడాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అందిస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, మండల అధ్యక్షుడు కాకునూరి బసవయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్లు బలుగూరి శ్రీనివాస్, పాతూరి ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి



**ప్రజాపక్షం/దేవరకొండ :** పట్టణంలోని జెడ్పిహైస్కూల్, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన దేవరకొండ యువ నాయకుడు నేనావత్ అభిలాష్‌నాయక్ ట్రోఫి కబడ్డీ, క్రికెట్ ముగింపు కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని విజేతలకు బహుమతులను ప్రజా ప్రతినిధులు, క్రీడా నిర్వాహకులు, కుటుంబ సమేతంగా కలిసి ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ బాలునాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని గిరిజన ప్రాంత క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌విటి, శ్రీధర్‌గౌడ్, నిరంజన్, శేఖర్, సన్నీ, యూనుస్, రాంసింగ్, సందీప్, వెంకటేష్, ఆంజనేయలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సభ విజయవంతం కోసం ర్యాలీ




**ప్రజాపక్షం/ఆలేరు :** ఈనెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య కళాకారుల సమావేశం ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు పోతు ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సిపిఐ శత సంవత్సర ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు ఈ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కవులు, కళాకారులు, శ్రామికులు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆలేరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షురాలు ఇంజ హేమలత, గిరవైన స్వామి, బొడ్డు ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐ గోడపత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కోదాడ:** భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 18న ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం కోదాడ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో గోడపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు వేలాదిమంది కార్యకర్తలు, ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని దేశ భవిష్యత్ రాజకీయాలపైన మతోన్మాద బిజెపి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని అన్నారు. సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగే బహిరంగ సభను పార్టీలకు అతీతంగా విద్యార్థులు, యువకులు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్‌కె లతీఫ్, ఉప్పతల శ్రీనివాస్, కుమార్, భాస్కర్,వెంకటేశ్వర్లు, క్రాంతి, జానీ పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం పేదలకు వరం

### చౌటుప్పల్ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ ఎస్.మల్లికార్జున్



**ప్రజాపక్షం/ రామన్నపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకం పేద ప్రజలకు వరమని చౌటుప్పల్ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ ఎస్.మల్లికార్జున్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కే.శ్రీకాంత్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు వెల్లంకి, సిరిపురం గ్రామాలలోని వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని తెలుపుతూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలకు సందేశం ఇవ్వడంతో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ జారీ చేసిన ప్రతులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నపేట సబ్ డివిజన్ పరిధిలోని రామన్నపేట మండలంలో గృహజ్యోతి పథకం ఉచిత విద్యుత్ లబ్ధిదారులు 10267, వ్యవసాయ రైతులు 8582, వలిగొండ మండలంలో గృహజ్యోతి పథకం ఉచిత విద్యుత్ లబ్ధిదారులు 11745, వ్యవసాయ లబ్ధిదారులు 11664 మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఏఈ వి.కోటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ :** ఈనెల 17 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాకు రానున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జడ్చర్ల మండలం చిట్టబోయినపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల సమీపంలో చేసిన హెలిప్యాడ్ ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఐఐఐటి నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమి పూజా చేయనున్న స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. తదుపరి మహబూబ్ నగర్ లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలను కలెక్టర్ సందర్శించి, అక్కడ నిర్వహించనున్న ముఖ్యమంత్రి పబ్లిక్ మీటింగ్, ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. సభ నిర్వహణ, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని ఏర్పాట్లు సరిగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డి ఎస్పీ వెంకటేశ్వర్లు, డిఈఓ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ టి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, టిడబ్యూ ఐ.డి.సి. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామచందర్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహ రెడ్డి, మహబూబ్ నగర్ అర్బన్, రూరల్ తహశీల్దార్లు, తదితర సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



## మున్సిపల్ ఆఫీస్‌లో వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/ మక్తల్ :** మక్తల్ పట్టణంలో మున్సిపాలిటీ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యమే మహాభాగ్యం ప్రజ క్షేమం కోసం ఏర్పాటు చేసిన సిఎస్సి హెల్త్ కేర్ జిల్లా శాఖ వారిచే వైద్య పరీక్షల కార్యక్రమంలో భాగంగా చాలా మంది నీరు పేదలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలనే ప్రభుత్వ లక్షంతో పాటు చేసిన హెల్త్ కార్యక్రమం లో లేబర్ కార్డు ఉన్న వారికి 18 రకాలుగా రక్త, మూత్ర పరీక్షలు, షుగరు, బీపీ పరీక్షలు సిఎస్సి సెంటర్ వారు నిర్వహిస్తున్నారు. లేబర్ కార్డు లేని వారికి బీపీ, షుగర్ పరీక్షలు చేస్తున్నారు. ఈ విధంగా హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి, మంత్రి వాకిటి శ్రీహరికి అలాగే సిఎస్సి జిల్లా శాఖ నిర్వహిస్తున్నందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా సిఎస్సీ హెల్త్ కేర్ డి ఎం నయుం టీమ్, అబ్దుల్ ఖలీం ల్యాబ్ టెక్నిషన్ (ఫ్లోగో), రిపోర్ట్ డిస్ట్రిబ్యూషన్ మహమ్మద్ ఫజల్ అహ్మద్ గుల్బర్గా, ( నారాయణపేట జిల్లా పీసీసీ పోస్ట్ క్యాంపు కో ఆర్డినర్), పెషేంట్లు, లేబర్ కార్డు గల సభ్యులు, మున్సిపాలిటీ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బిసిలకే పాలమూర్ మేయర్

### బిసి సమాజ్ డిమాండ్

**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ :** త్వరలో జరుగనున్న మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానాన్ని బిసిలకే కేటాయించాలని బిసి సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్ డామాండ్ చేశారు. బిసి సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అన్ని పార్టీలు బిసిలకు అత్యధిక కార్పొరేషన్ స్థానాలు కేటాయించాలని, 60 డివిజన్లో అత్యధిక సీట్లను కేటాయిస్తే తమ సత్తా ఏంటో నిరూపించి మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుంటామన్నారు. కుల సంఘ నాయకులు మాట్లాడుతూ అన్ని ప్రధాన పార్టీలు కార్పొరేషన్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు బిసిలకు కేటాయించాలని మేయర్ అభ్యర్థిగా బిసినే ప్రకటించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ సలహాదారులు శివార్చక విజయ్ కుమార్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, బీసీ సమాజ్ యువజన విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాలమూర్ వెంకటేష్, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజు, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజవకవర్గ కన్వీనర్ బుదిరి శేఖర్, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ ఉపాధ్యక్షుడు వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

### ధన్వాడ ఎస్సై రాజశేఖర్



**ప్రజాపక్షం/ ధన్వాడ :** నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ధన్వాడ మండల కేంద్రంలో పలు జనరల్ దుకాణాలలో చైనా మాంజా విక్రయాలను అరికట్టేందుకు ధన్వాడ ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో ధన్వాడ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైనా మాంజా విక్రయాలు, నిల్వాలు, వినియోగం పూర్తిగా నిషేధించబడిందని స్పష్ట చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా అమ్మినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా చైనా మాంజా విక్రయిస్తే అట్టి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. గ్రామాలలో పండగలకు వెళ్తున్న వ్యక్తులు వారి విలువైన వస్తువులను బంగారు ఆభరణాలను నగదు వారికి తెలిసిన వ్యక్తి ఇంట్లో గానీ లేదా బ్యాంకులో గాని భద్రపరిచి వెళ్లాలని మీకు ఎవరైనా అనుమానాస్పదంగా వ్యక్తులు కనబరిచే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామాలలో కోడిపందెంలు ఆడారాదని ఎవరైనా ఆడించినచో వారిని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.

# ఆటంకాలు లేకుండా అభివృద్ధి

### మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.16 కోట్ల 50 లక్షలు మంజూరు

### జూరాల ప్రాజెక్టు దగ్గర చేపల మార్కెట్‌కోసం వ్యాపార సముదాయం

### త్వరలో చేపల ఉత్పత్తి కేంద్రం మంజూరుకి ప్రతిపాదనలు : మంత్రి వాకిటి శ్రీహరి



**ప్రజాపక్షం/అమరచింత:** అమరచింత మున్సిపాలిటీ పట్టణానికి మంజూరైన నిధులతో అభివృద్ధి పనులను చేసుకుని ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రతి ఒక్కరు సహకరించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కోరారు. మంగళవారం అమరచింత పురపాలకలో సీసీ రోడ్లకు, డ్రైనేజీల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. రాష్ట్ర మంత్రి తో పాటు టిపిసిసి కల్లు గీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగ రాజు గౌడ్ లు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని తాహసీల్దార్ కార్యాలయ సమీపంలో మహిళలకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ , షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ చేశారు. అలాగే మండల పరిధిలోని వివిధ గ్రామాల కు చెందిన 37 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ అమరచింత పట్టణానికి 16 కోట్ల 50 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అమరచింతను ఆదర్శంతంగా తీర్చిదిద్దుకుని అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే జురాల ప్రాజెక్టు దగ్గర మత్స్యకారులకు ప్రత్యేకంగా చేపలను విక్రయించేందుకు గాను చేపల మార్కెట్ కు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుటకు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మత్స్యకారులకు చేపలు ఉత్పత్తి కేంద్రాన్ని మంజూరు చేయుటకై ప్రభుత్వంతో చర్చలు జరిపి తప్పకుండా ఉత్పత్తి కేంద్రాన్ని మంజూరు చేయిస్తానని వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. అలాగే జూరాల ప్రాజెక్టు సమీపంలో పోలీస్ అవుట్ పోస్టు కార్యాలయ నిర్మాణ పనులను చేపట్టిందని తెలిపారు. అమరచింత పట్టణం లోని దుంపాటు కుంటలో ఉన్న 14 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఏడు ఎకరాలు ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించుటకు స్థల సేకరణకై మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించారు. మిగతా ఏడు ఎకరాలలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలను కేటాయించుటకు ప్రభుత్వ అధికారులకు వాకిటి శ్రీహరి ఆదేశించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కి ప్రభుత్వం కట్టుబడి ప్రజా సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందిస్తుందని ఆయన తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పేద వారికి ఎలాంటి న్యాయం జరగలేదని వాకిటి శ్రీహరి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ మహంకాల విష్ణు, మార్కెట్ యార్డు కమిటీ మెంబర్లు, పోసిరి విష్ణు, దేవరకొండ మోహన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, తాహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, పురపాలక కమిషనర్ నాగరాజు, సిఐ శివకుమార్, ఎస్సై స్వాతి, ఆత్మకూరు ఎస్సై జయన్న, కాంగ్రెస్ నాయకులు తౌఫిక్, వీరేష్ గౌడ్, నరేష్, ప్రకాశం, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## అలీంకో సేవలు అమోఘం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్:** దివ్యాంగుల సంక్షేమానికి అలింకో సంస్థ అందిస్తున్న సేవలు అమోఘమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రశంసించారు. మహబూబ్‌నగర్ నగరం, మెట్టుగడ్డ ప్రాంతంలో స్టేట్ హోం సమీపంలో అలీంకో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామాజిక సాధికార శిబిరానికి మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి తో కలిసి దివ్యాంగులకు అవసరమైన ఉచిత ఉపకరణాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. దివ్యాంగుల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలీంకో సంస్థ నిర్వహిస్తున్న ఈ తరహా శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోనే అలీంకో సంస్థ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేస్తే జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల దివ్యాంగులకు కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వ స్థాయిలోనూ, వ్యక్తిగతంగానూ తాను అన్ని విధాలా సహాయ సహకారాలు తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఏ అవసరం వచ్చినా దివ్యాంగులు తన క్యాంపు కార్యాలయాన్ని నిర్భయంగా సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలు దివ్యాంగులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం , అలీంకో డిజిఎం సంజీవ్ సింగ్ , నాయకులు తిరుమల, వెంకటేశ్, వర్ధ రవి, తదితర ప్రజాప్రతినిధులు అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్:** రాష్ట్ర ప్రభుత్వం వృద్ధుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రణామ్ డే కేర్ సెంటర్ ను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబెన్ కట్ చేసి ప్రారంభించారు. రెడ్ క్రాస్ సంస్థ పర్యవేక్షణలో, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ డే కేర్ సెంటర్ నిర్వహించబడుతుందని చెప్పారు. వృద్ధులు తమ కాలక్షేపం కోసం ఇక్కడికి వచ్చి, తోటి వారితో సరదగా సమయం గడిపే విధంగా అవసరమైన అన్ని సౌకర్యాలతో ఈ కేంద్రాన్ని సరికొత్తగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జీ గోనెల శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, సీనియక్ సిటిజన్స్ ఫోరం నాయకులు జగపతి రావు, రాజసింహుడు, నాగభూషణం, అనంతరోడ్డి, కోటి రెడ్డి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** తెలంగాణ గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ మొట్టమొదటి రాష్ట్ర కార్యవర్గ సమావేశం లకిడికాపూల్ అశోకహోటల్ నందు రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లాప్రధాన కార్యదర్శి వినయ్‌ను తెలంగాణ ఉద్యోగుల జేఏసి చైర్మన్ డిప్యూటి కలెక్టర్ లచ్చిరెడ్డి, కోచైర్మన్ డిప్యూటి కలెక్టర్ రామకృష్ణ, గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్, ప్రధాన కార్యదర్శులు విజయ్, అర్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు వెంకటేష్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో సన్మానించారు.

## నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** మండలంలోని దేవునితిర్మలాపూర్ గ్రామంలో నిరుపేద ప్రజలకు ఇండ్లస్థలాలు ఇవ్వాలని సిపిఐ మండలకార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సిపిఐ మండలశాఖ ఆధ్వర్యంలో దేవునితిర్మలాపూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 114 ప్రభుత్వ భూమిని నిరుపేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐపార్టీ సీనియర్ నాయకులు మాజీసర్పంచ్ హుస్సేన్, బొల్లెద్దుల శ్రీనివాసులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవునితిర్మలాపూర్ గ్రామంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయ భూములను వేలంపాట వేయాలని, గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐపార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో సిపిఐపార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## విద్యుత్ లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం

**ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్ :** కల్వకుర్తి మండలం జిల్లెల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్‌లోవోల్టేజి సమస్యతో గ్రామంలో ప్రజలు గృహ అవసరాలకు చాలా ఇబ్బందులు పడుతుండటంతో గ్రామసర్పంచ్ కొమ్మగొని రాజేశ్వరిగౌడ్ జిల్లెల గ్రామానికిచెందిన జిల్లా ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటి మానిటరింగ్‌మెంబర్ జిల్లెలరాములు దృష్టికి తీసుకెళ్లారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామంలోగల 15కెవి ట్రాన్స్‌ఫార్మర్స్ స్థానంలో నూతనంగా 25కెవి ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఏర్పాటుచేశారు. గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే సహాయ సహకారాలు అందిస్తున్నారని వారు కొనియాడారు.

## అనుమతి లేని ప్లాట్లు కొనుగోలు చేయొద్దు

**ప్రజాపక్షం/ పానుగల్ :** పానుగల్ మండల పరిధిలోని కేతేపల్లి గ్రామ రెవెన్యూ శివారులో నిజామాబాద్ స్టేజి వద్ద సర్వే నెంబర్ 16 లో భూమి యజమాని వ్యవసాయ భూమిలో గ్రామపంచాయితీ అనుమతి లేకుండా వెంచర్ ఏర్పాటు చేసి రాళ్లను పాతడం చట్ట విరుద్దమని గ్రామ పంచాయితీ కార్యదర్శి పరుశరాముడు అన్నారు. గ్రామపంచాయితీ అనుమతి లేకుండా వేసిన వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని ఆయన తెలిపారు.

## పామాయిల్ తోట దగ్ధం



**ప్రజాపక్షం/ వీపనగండ్ల :** మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో ఓ రైతుకు చెందిన పామాయిల్ తోట అగ్నికి ఆహుతి కావడం కలకలం రేపింది. గ్రామానికి చెందిన ఇక్బాల్ అనే రైతు సుమారు ఆరు ఎకరాల విస్తీర్ణంలో పామాయిల్ తోటను సాగు చేస్తున్నాడు. మంగళవారం పామాయిల్ అగ్నికి అహుతి గమినించి రైతులు ఇక్బాల్ కు సమాచారం అందించారు. దీంతో తోట వద్దకు చేరుకున్న ఇక్బాల్, తన తోట మొత్తం పూర్తిగా మంటల్లో కలిపోయిన దృశ్యాన్ని చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని వాపోయారు. ఈ ఘటన పై సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టి, నష్టపరిహారం అందించాలని రైతు కోరారు.

# రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం




**ప్రజాపక్షం/ నర్వ /మాగనూర్:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడే ఉద్దేశంతో రాష్ట్ర రోడ్డు భద్రతా సెల్ (పోలీస్, రవాణా, ఆరోగ్య శాకలు) ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్ " అనే రాష్ట్ర వ్యాప్త రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని నర్వ ఎస్సై పబ్బతి రమేష్, ఎ. మన్యం, ఎఎస్సై అఫ్ పోలీస్, పిఎస్ స్టాఫ్ కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు. ఇంతకు ముందు రోడ్డు ప్రమాదం జరిగిన బాధితుడైన నర్వ గ్రామానికి చెందిన గుబ్బ శేషయ్య తండ్రి పేరు వెంకటయ్య గత సెప్టెంబర్ నెలలో జరిగిన రోడ్డు ప్రమాదం సంఘటన వివరిస్తూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించ కుండా, ఒక వ్యక్తి నిర్లక్ష్యం వల్ల తనకు బైకు పై వచ్చి ఢీకొట్టడం వల్ల కుడి కాలికి తీవ్రమైన గాయాలు కావడంతో రెండు లక్షల 30 వేల రూపాయలు హాస్పిటల్లో చికిత్స నిమిత్తం అయినవి కావున అందరు జాగ్రత్త వహించవలసిందిగా ఆయన తెలిపారు.

**మాగనూర్..** మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరవై అలైవ్ కార్యక్రమంలో భాగంగా మాగనూరు మండల కేంద్రంలో బస్టాండ్ దగ్గర గల చౌరస్తాలో మండలం సర్పంచ్, వార్డ్ మెంబర్ల సమక్షంలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ బాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు ప్రజలు రోడ్డు నియమనిబంధనలను పాటించాలని అందరు ప్రయాణికులు హెల్మెట్, లైసెన్స్ ధరించి, వాహనం యొక్క ఇన్సూరెన్స్ కాగితాలు ఉంచుకోవాలని సూచించడం జరిగింది. రోడ్డు నియమనిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్తానాలను చేరుకోవాలన్నారు.






## ఎర్రజెండాతోనే పేదలకు మనుగడ

### సిపిఐ జిల్లా నేత శ్రీరామ్

**ప్రజాపక్షం/ పానుగల్ :** దేశంలో సిపిఐ ఎర్రజెండాతోనే పేద మనగడ ముడి పడి ఉందని ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. శ్రీరామ్ అన్నారు. సానుగల్ మండలం కేతేపల్లి గ్రామపంచాయితీ వద్ద జనవరి 18 న ఖమ్మంలో జరగనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల గోడ పత్రికలను సిపిఐ మండల కార్యదర్శి దంగు కురుమయ్యతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎన్నో పార్టీలు పుట్టి అధికారం ఉన్నంతకాలమే ప్రజల్లో ఉన్నాయని ఆ తర్వాత కల్పించకుండా పోయాయ అన్నారు. అధికారం ఉన్న లేకున్నా ప్రజల సమస్యలే కేంద్ర బిందువుగా న్యాయమే ఊపిరిగా పోరాడుతూ వస్తున్న సిపిఐ పార్టీకి ఉన్న పోరాట చరిత్ర దేశంలో మరే పార్టీకి లేదన్నారు. అలాంటి ఘన చరిత్ర ఉన్న పార్టీలో ఉండటం ప్రతి సిపిఐ కార్యకర్తకు గర్వకారణం అన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాలను లక్షలాది మందితో ఖమ్మంలో జరుపుకుంటున్నామని, వనపర్తి జిల్లా నుంచి కార్యకర్తలు నేతలు శ్రేయోభిలాషులు కష్టజీవులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉప సర్పంచ్ కృష్ణ వేణి, సిపిఐ మండల కార్యదర్శి దంగు కుర్మయ్య, మాజీ కార్యదర్శి శివకుమార్, నేతలు కాకం కాశన్న, హనుమంతు, వెంకటమ్మ, అంజనమ్మ, శంకరమ్మ, బొక్కలమ్మ, రామదాసు శాలి తదితరులు పాల్గొన్నారు.




## 'ప్రజాపక్షం' క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ నారాయణపేట్ :** ప్రజాపక్షం దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టియూడబ్ల్యూజె (ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, జిల్లా డిపిఆర్‌ఓ రషీద్, ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపక్షం దినపత్రిక గత అనేక సంవత్సరాలుగా ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, సామాన్యుల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తోందని ప్రశంసించారు. అధికారాల ఒత్తిడులకు లోను కాకుండా నిజమైన జర్నలిజాన్ని కొనసాగించడం ప్రజాపక్షం ప్రత్యేకతగా వారు పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛను కాపాడడంలో ప్రజాపక్షం చేసిన సేవలను వారు కొనాయాడారు. తదనంతరం నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజె (ఐజెయూ) నాయకలు శేఖర్, కోయిలకొండ నారాయణ రెడ్డి, టియూడబ్ల్యూజె (ఐజెయూ) నారాయణ పేట్ జిల్లా అధ్యక్షుడు సిపిఐ జిల్లా సహ కార్యదర్శి సంతోష్, జిల్లా జర్నలిస్టు నాయకులు నక్క శ్రీనివాస్, రఘు, రాజేష్, సంజీవ్ , ప్రకాష్, రిపోర్టర్లు పాల్గొన్నారు.



## క్రికెట్ కిట్ పంపిణీ

**ప్రజాపక్షం/ ఉట్కూర్ :** చిన్న పొర్ల గ్రామంలో యువత క్రీడల పై ఆసక్తి పెంచే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ గాండ్ల నిఖిత ప్రశాంత్ ఆధ్వర్యంలో మంగళవారం క్రికెట్ కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులకు క్రికెట్ బ్యాట్లు, బంతులు,స్టంప్స్ తదితర క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామంలో క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మలిపటేల్ రవీందర్ రెడ్డి, వార్డ్ నెంబర్ బందే నవాజ్ గ్రామస్తులు చామ్కుర్, మైనుద్దీన్ జాకీర్, ద్యావాలి నర్సింహులు, చెన్న కేశవులు, హబీబ్, యువకులు పాల్గొన్నారు.




## తపస్ జిల్లా డైరీ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ మక్తల్ :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణపేట జిల్లా శాఖ డైరీ ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఫణి కుమార్ లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా డైరీలో పొందుపరిచిన అంశాలు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని తెలిపారు. నూతన క్యాలెండర్ లో విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం తపస్ చేస్తున్న కృషిని చిత్రాలతో పొందుపరిచిన అంశాలను కలెక్టర్ ను జిల్లా శాఖ పక్షాన వివరించగా వారిని కలెక్టర్ అభినందించారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, రవీందర్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి షేర్ కృష్ణా రెడ్డి లు విద్యా వ్యవస్థ పటిష్టతకు ఇంకా మెరుగ్గా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుంపు బాలరాజ్, మక్తల్ మండల అధ్యక్షులు నర్సింలు, తపస్ నాయకులు కృష్ణా రెడ్డి, రాజ ఆంజనేయులు, ప్రవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గంగాపూర్ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/ జడ్చర్ల :** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన జడ్చర్ల మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో ఈనెల 22 నుంచి ప్రారంభం సందర్భంగా పన్నీర్ బండ్లు పూర్తి చేసినట్లు మండల పరిధిలోని అధికారులు పేర్కొన్నారు. మంగళవారం నాడు జడ్చర్ల మండల తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల సమీక్ష సమావేశానికి వివిశ శాఖలు ప్రజాప్రతినిధులు హాజరై వివరాలను వెల్లడించారు. 22న తిరుకళ్యాణోత్సవం 24 న పుష్పరతం 25 రథోత్సవం 26 న నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. దుజారోహణము హనుమత్ వాహన సేవ కళ్యాణము, పుష్పరతము, రథోత్సవం, చక్రతీర్థం, లాంటి అనేక కార్యక్రమాలు 15 రోజుల పాటు కొనసాగుతాయని వారు వివరించారు. ఈ కార్యక్రమాలు గ్రామ సర్పంచ్ గారి పోలీసులు, ఎక్సైజ్ అధికారులు , రెవెన్యూ అధికారులు , విద్యాశాఖ అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బాలీవుడ్ నటి తాప్సీ పన్ను ఇటీవల హిందీ చిత్ర పరిశ్రమలో పెరుగుతున్న పబ్లిసిటీ సంస్కృతి పై తన అభిప్రాయాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో బాలీవుడ్‌లో పీఆర్ వ్యూహాలు పూర్తిగా మారిపోయాయని, ఇప్పుడు ప్రమోషన్ అనేది కేవలం తమ సినిమా గురించి మాట్లాడటానికే పరిమితం కాకుండా, ఇతరులను తక్కువగా చూపించే స్థాయికి వెళ్లిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

రీల్



## వెంకీతో అనిల్ సంబురాలు

చిరంజీవి హీరోగా వెంకటేష్ అతిథి పాత్రలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన చిత్రం ఇటీవల విడుదలై ఘన విజయం సాధించిన నేపథ్యంలో హీరో వెంకటేష్ ఇంట్లో సక్సెస్ సంబురాలు మొదలయ్యాయి. వెంకటేష్‌ను కలిసిన దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాతలు సుస్మిత కొణిదెల, సాహు గారపాటి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు కంగ్రాచ్యులేషన్స్ చెప్పుకున్నారు. గతేడాది వెంకటేష్ తో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో హిట్ కొట్టిన నేను ఈ సారి ఇద్దరు స్టార్స్‌తో కలిసి సినిమా హిట్ కొట్టడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా అనిల్ రావిపూడి అన్నారు. విడుదలైన అన్ని కేంద్రాల్లో విజయవంతంగా ప్రదర్శించబడుతోందని చెప్పారు. నా కెరీర్‌లో ఇదొక స్పెషల్ సక్సెస్ అని అన్నారు. అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వెంకటేష్ ఈ సినిమా సూపర్ సూపర్ హిట్ కావడం హ్యాపీగా ఉందని చెప్పారు. ప్రేక్షకులకు వినోదాన్ని పెంచడమే ప్రధానంగా ఈ సినిమా తీశారని అన్నారు.



## అందరిని హ్యాపీగా నవ్వించాలనే తీశాం
- శర్వానంద్

శర్వానంద్ హీరోగా సంక్రాంతి ఎంటర్‌టైనర్ నారి నారి నడుమ మురారితో అలరించబోతున్నారు. నేడు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఈ సినిమా ట్రైలర్‌ను ఆత్రేయ పురంలో రిలీజ్ చేశారు. శర్వానంద్ రెండు డిఫరెంట్ టైమ్‌లైన్లలో, రెండు ప్రేమకథల్లో రెండు స్టైలిష్ లుక్స్‌లో కనిపించి తన కామిక్ టైమింగ్, డైనమిక్ షేడ్స్‌తో అదరగొట్టారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శర్వా మాట్లాడుతూ.. 'నారి నారి నడుమ మురారి' మంచి ఆత్రేయపురం పూతరేకులు లాంటి సినిమా అనే ట్యాగ్‌లైన్ పెట్టాలనిపించింది. ఇది నాకు చాలా ఇష్టమైన ఊరు. శతమానం భవతి ఇక్కడ చేశాను. దాదాపు మూడు నెలలు ఇక్కడే ఉన్నాను. మీ అందరి ప్రేమాభిమానానికి ధన్యవాదాలు. నేను మంచి సినిమాలు చేస్తానని నమ్మకం ఆడియన్స్‌లో వుండటం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. ఇది మీ అందరిని హ్యాపీగా నవ్వించాలని తీసిన సినిమా. అన్నిట్లోకి అద్భుతమైనది నవ్వు. ప్రతి ఇంట్లో నవ్వు ఎప్పటికీ ఇలానే ఉండాలి. అందరూ కూడా మా సినిమాకు వచ్చి ఆనందంగా నవ్వితే అదే మాకు పండగ. ఈ సినిమా టికెట్ ధరలని మేము పెంచడం లేదు. అందరికి అందుబాటులో వున్న ధరలే వుంటాయి. అందరూ హ్యాపీగా వెళ్లి చూడండి. అందరికీ హ్యాపీ సంక్రాంతి అని చెప్పారు. హీరోయిన్ సాక్షి వైద్య మాట్లాడుతూ మా టీమ్ అందరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఇది మెమొరబుల్ జర్నీ. డైరెక్టర్ అబ్బరాజు అద్భుతమైన క్యారెక్టర్ రాశారు. నిత్య క్యారెక్టర్ చాలా స్పెషల్. షూటింగ్‌లో చాలా ఎంజాయ్ చేశాం. శర్వాగారితో నటించడం చాలా ఆనందంగా ఉంది. తప్పకుండా ఈ సినిమా మీ అందరిని ఎంటర్టైన్ చేస్తుంది. హీరోయిన్ సంయుక్త మాట్లాడుతూ ట్రైలర్ మీ అందరికి నచ్చిందనుకుంటాను. చాలా హ్యాపీ. థియేటర్స్ లో ఫ్యామిలీతో పాటు అందరూ ఎంజాయ్ చేసేలాగా ఈ సినిమా ఉంటుంది. నాకు దియా అనే క్యారెక్టర్ ఇచ్చినందుకు థాంక్యూ. ఇందులో ప్రతి సీన్ హిలేరియస్‌గా వుంటుందన్నారు. రామ జోగయ్య శాస్త్రి మాట్లాడుతూ.. ఆత్రేయపురంలో ఈ వేడుక జరగడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కథ విభిన్నంగా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. శర్వానంద్ గతంలో రెండుసార్లు సంక్రాంతికి వచ్చి మంచి విజయాలు నమోదు చేసుకున్నారు. ఈ సినిమాతో గట్టిగా ఒక హ్యాట్రిక్ కొట్టబోతున్నారని చెప్పారు.

## ప్రభాస్‌ను కొత్తగా చూపించా..



డైరెక్టర్ మారుతి

రెబల్ స్టార్ ప్రభాస్, మారుతి కాంబినేషన్‌లో వచ్చిన 'రాజా సాబ్' మూవీ. ఈ నేపథ్యంలో 'రాజా సాబ్' సక్సెస్ హ్యాపీనెస్‌ను మారుతి ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ దక్కుతోంది. సంక్రాంతి హాలీడేస్ బిగిన్ కాకముందే ఈ సినిమా 200కోట్ల రూపాయల మార్క్ టచ్ చేయడం హ్యాపీగా ఉంది. మా సినిమా ప్రేక్షకులకు నచ్చడం వల్లే బాక్సాఫీస్ వద్ద ఇంత హ్యూజ్ నెంబర్స్ క్రియేట్ చేస్తోంది. ఈ సంక్రాంతి హాలీడేస్‌లో మరింతగా మా మూవీకి ప్రేక్షకాదరణ దక్కుతుందని ఆశిస్తున్నాం. రీసెంట్‌గా ఓల్డ్ గెటప్ సీన్స్ యాడ్ చేశాక ఆయనకు మెసేజ్ చేశా, ఆ సీన్స్ అన్నీ పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యాయని చెప్పారు. సంక్రాంతి మూడ్‌లో ఉంటారు కాబట్టి ప్రేక్షకులు అలాంటి ఒక లైటర్ వేన్ సినిమా ఎక్స్‌పెక్ట్ చేసి ఉంటారు. ఈ కథలో బొమన్ ఇరానీ పాత్ర ఎంటరైనప్పటి నుంచి సైకలాజికల్‌గా టర్న్ అవుతుంది. ఆ సీన్స్ వెనక మేము అనుకున్న కాన్సెప్ట్ కొందరికి సులువుగా అర్థం కాకపోయి ఉండొచ్చు. హారర్ మూవీస్‌లో దెయ్యాన్ని చంపడం ఈజీ. ఎలాగైనా చంపొచ్చు. కానీ ప్రభాస్ లాంటి పాన్ ఇండియా హీరోతో ఒక క్యారెక్టర్ డిజైన్ చేసి సాదా సీదా హారర్ కామెడీ చేయొద్దనే ఇలా ఫాంటసీ, సైకలాజికల్ ఎలిమెంట్స్ యాడ్ చేసి బిగ్ స్కేల్ మూవీ చేశాం. రాజా సాబ్ సినిమాకు ఇంత భారీ కలెక్షన్స్ వస్తున్నాయంటే ప్రభాస్‌ని కొత్త జానర్‌లో యాక్సెప్ట్ చేసి నట్లే కదా. బీ,సీ సెంటర్స్‌లో కూడా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. ఈ మూవీలో ప్రభాస్ క్యారెక్టర్‌నులో ఎక్స్ పెక్టేషన్స్‌లో ఉంచాలనే ఇంట్రో సీన్ నుంచి ప్రయత్నించాం. చిరంజీవితో సినిమా చేసే అవకాశం వస్తే నా లైఫ్ సర్కిల్ ఫుల్ అయినట్లు భావిస్తా అన్నారు.



## జపాన్‌లో 'పుష్ప 2' విడుదల

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'పుష్ప 2: ది రూల్'. చిత్రం జపాన్‌లో సందడి చేయనుంది. ఈ సినిమాలో పుష్ప ఎంట్రీ ఫైట్ సీన్ జపాన్ నేపథ్యంలో సాగుతుంది. ఇందులో అల్లు అర్జున్ స్వయంగా జపనీస్‌లో డైలాగ్స్ చెప్పటం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ఎలిమెంట్స్ ఇప్పుడు జపాన్ ప్రేక్షకుల్లో పుష్ప 2పై మరింత ఆసక్తిని పెంచాయి. పుష్ప 2 సినిమాను జపాన్‌లో 'పుష్ప కునిన్'గా 16న విడుదలవుతోన్న సందర్భంగా అల్లు అర్జున్ తన కుటుంబ సభ్యులతో కలిసి టోక్యో చేరుకున్నారు. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ అందమైన నగరం ఉన్న ఫొటోను తీసి పోస్ట్ చేశారు. దీనికి సింపుల్‌గా టోక్యో అనే క్యాప్షన్ పెట్టారు. గీక్ పిక్చర్స్, షోచికు సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి పుష్ప మ్యాడ్నెస్ ను జపాన్ సిల్వర్ స్క్రీన్స్ మీదకు తీసుకు వస్తున్నారు. ఇప్పటికే జపాన్ ప్రేక్షకులకు ఇండియన్ బ్లాక్ బస్టర్ సినిమాలను మంచి ఆదరణ చూపారు. ఈ నేపథ్యంలో పుష్ప కునిన్ ఘన విజయం సాధిస్తుందని నిర్మాతలు నమ్మకంగా ఉన్నారు. ఈ చిత్రం ఈ నెల 16న జపాన్ థియేటర్లలో ప్రీమియర్స్‌గా ప్రదర్శితం కానుంది.




## నిరి9 అంతర్జాతీయ చలన-చిత్రోత్సవం

రెండు రోజుల పాటు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగాను నిరి9 అంతర్జాతీయ చలన చిత్రోత్సవం మూడవ ఎడిషన్ ముగిసింది. ఈ ఫిలిం ఫెస్టివల్‌లో ఫీచర్ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్, డాక్యుమెంటరీ చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ హాజరయ్యారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సి.ప్రియాంక ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులలో జాతీయ చలనచిత్ర అవార్డుల సీనియర్ డైరెక్టర్, చైర్మన్ వివిఎన్ ఆదిత్య; నటుడు, డైరెక్టర్ అశోక్ కుమార్, అజిత సురభి ఉన్నారు.

### ఫీచర్ ఫిల్మ్‌లు

ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: జుయ్‌ఫుల్
రెండవ ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: ఘర్
మూడవ ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: దాహిని – ది విచ్
జ్యూరీ ప్రత్యేక అవార్డు: కుహిపాత్
ఉత్తమ నటుడు (పురుషుడు): బిష్ణుఖర్గోరియా (ఆకాష్టేనునోదిర్ నామ్)
ఉత్తమ నటి(మహిళ): ఆకాంక్షయాదవ్ (ఘర్)
ఉత్తమ బాలనటులు: నిహార్కశ్యప్, సానిదుల్ ఇస్లాం, మణిక్ అలీ (కుహిపాత్)
ఉత్తమ దర్శకుడు: రాజేష్ టచ్‌రివర్ (దాహిని – ది విచ్) అవార్డులు అందజేశారు.

### లఘు చిత్రాలు

ఉత్తమ లఘు చిత్రం: క్యారెక్టర్
రెండవ ఉత్తమ లఘు చిత్రం: అబశేషోత్
మూడవ ఉత్తమ లఘు చిత్రం: మనితశుభ్వం
జ్యూరీ ప్రత్యేక అవార్డు: చోరి
ఉత్తమ దర్శకుడు: హిమ జ్యోతితలుక్దార్ (ఇలిష్)
ఉత్తమ నటుడు (పురుషుడు): సన్నీ కవాలే (చోరి)
ఉత్తమ నటి (మహిళ): సీమా బారువా (అబశేషోత్) లకు అవార్డులను ప్రదానం చేశారు.

## 'వెంకీ పింకీ జంప్' ఆడియో రిలీజ్



విక్రమ్, రమ్య హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'వెంకీ పింకీ జంప్'. ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫిలింస్ బ్యానర్‌పై వెంకట్, బాబా నిర్మిస్తున్నారు. యూత్ ఫుల్ రొమాంటిక్ లవ్ స్టోరీతో దర్శకుడు అజయ్. యన్ రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు వి.సముద్ర, బెజవాడ బేబక్క, ప్రముఖ దర్శకనిర్మాత సాయివెంకట్ ముఖ్య అతిథిలుగా హాజరై ఆడియో రిలీజ్ చేశారు. నటుడు సతీష్ మాట్లాడుతూ నేను ఈ చిత్రంలో తండ్రి పాత్రలో నటించాను. ఈ సినిమా నటుడిగా నాకు మంచి పేరు తెస్తుందన్నారు. బిగ్‌బాస్ ఫేమ్ బేబక్క మాట్లాడుతూ హీరో విక్రమ్ మాటల్లో నిజాయితీ కనిపిస్తోంది. ఈ మూవీకి ఆనంద్ రాజా చేసిన సాంగ్స్ చాలా బాగున్నాయి. హీరోయిన్ రమ్య బ్యూటిఫుల్‌గా ఉందన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ఆనంద్ రాజా మాట్లాడుతూ.. ఈ చిత్రానికి మ్యూజిక్ అందించడంతో పాటు సాంగ్స్‌కు లిరిక్స్ రాశాను. వన్ టు త్రీ అనే సాంగ్ మీ అందరికీ బాగా నచ్చుతుంది. ఈ సినిమాను మీరంతా ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు.

## ఇది అసలు సిసలైన పండుగ సినిమా



మూడు వరుస ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న స్టార్ నవీన్ పొలిశెట్టి. సంక్రాంతికి వినోదాల విందుని అందించడానికి నేడు విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ప్రీ రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. మిక్కీ జె మేయర్ స్వరకర్తగా వ్యవహరిస్తున్న 'అనగనగా ఒక రాజు' చిత్రం నుంచి మూడవ గీతంగా 'ఆంధ్ర టు తెలంగాణ'ను ఈ ప్రీ రిలీజ్ వేడుకలో ఆవిష్కరించడం విశేషం. 'ఆంధ్ర టు తెలంగాణ.. నువ్వు రమ్మంటే నేను రానా' అంటూ చంద్రబోస్ రాశారు. ఈ సందర్భంగా నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. 'జాతిరత్నాలు ప్రీ రిలీజ్ వేడుక కూడా ఈ వరంగల్ ప్రాంతంలోనే జరిగింది. ఇప్పుడు 'అనగనగా ఒక రాజు' ప్రీ రిలీజ్ వేడుక ఇక్కడ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. నా ప్రతి సినిమాకి ప్రేక్షకులే మార్కెటింగ్ చేస్తుంటారు. ఈ క్రమంలోనే 'అనగనగా ఒక రాజు' కథ రాయడం జరిగింది. టీంలో ప్రతి ఒక్కరూ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. మీరు ఏ నమ్మకంతో అయితే నా సినిమాలకు వచ్చి, వాటిని హిట్ చేశారో.. అదే నమ్మకంతో 'అనగనగా ఒక రాజు'కి టికెట్స్ బుక్ చేసుకోండి. మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. గత సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంలో నేను పోషించిన 'మీను' పాత్రను మీరు ఎంతగానో ప్రేమించారు. అలాగే ఈ సంక్రాంతికి మీరు 'చారులత' పాత్రపై ప్రేమను కురిపిస్తారని ఆశిస్తున్నాను. మీ అందరిలాగే నేను కూడా ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నాను. సితార సంస్థ నాకు కుటుంబం లాంటిది. ఈ బ్యానర్ లో సినిమా చేయడం సంతోషంగా ఉంది. దర్శకుడు మారితో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది.

## రెండేళ్లలో 9,572 ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

నియామక ప్రక్రియను ఇంత వేగంగా ఎప్పుడూ చేయలేదన్నారు. 2024 సెప్టెంబర్ 11న నోటిఫికేషన్ విడుదల చేయగా, 2025 నవంబర్ నాటికి నియామక ప్రక్రియను పూర్తి చేశామన్నారు. మొత్తం 23,323 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా, 1257 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని మంత్రి తెలిపారు. డిఎంఈ పరిధిలో 764, డిపిహెచ్‌లో 300, టివివిపిలో 180, ఎంఎన్‌జెలో 13 మందికి పోస్టింగ్స్ ఇచ్చామన్నారు. 'ఒకప్పుడు రోగి లక్షణాలను బట్టి వైద్యం చేసేవారు. కానీ నేడు రోగ నిర్ధారణ జరిగిన తర్వాతే చికిత్స ప్రారంభిస్తున్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు ఇచ్చే రిపోర్టులే డాక్టర్లకు ప్రామాణికమని, వైద్య వ్యవస్థకు ల్యాబ్ టెక్నీషియన్లలే కళ్లు, చెవుల్లాంటి వారని, ఆఈ రిపోర్టుల్లో కచ్చితత్వం ఎంతో ముఖ్యమన్నారు. ఎన్‌ఎబిఎల్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రభుత్వ ల్యాబ్స్‌ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ల్యాబ్ టెక్నీషియన్లు తీసుకోవాలి' అని మంత్రి పేర్కొన్నారు.

### త్వరలోనే నూతన హెల్త్ పాలసీ

తెలంగాణను ఆరోగ్య రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి పేర్కొన్నారు. త్వరలోనే నూతన హెల్త్ పాలసీని రూపొందించి, అమలు చేయబోతున్నామన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో 70 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని మంత్రి గుర్తుచేశారు. ఒక్క ఆరోగ్య శాఖలోనే ఇప్పటి వరకు 9,572 పోస్టులను భర్తీ చేశామని, మరో 7,267 పోస్టుల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉందని తెలిపారు. ఆర్థిక శాఖ అనుమతి ఉన్న మరో 996 పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని, అదనంగా 2,344 పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు పంపామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేసే అవకాశం ఉన్న ఆరోగ్యశాఖను సిఎం రేవంత్ రెడ్డి తనకు ఇచ్చారని, ఈ శాఖకు మంత్రిగా ఉన్నందుకు తనకు చాలా ఆనందంగా ఉందని మంత్రి వెల్లడించారు.



గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రూపొందించిన 'క్యాలెండర్-2026'ను హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమావత్ అంజయ్య నాయక్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాజ్యం, సంగారెడ్డి జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు ఎం.ఎ రెహ్మాన్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సూదిని రంగారెడ్డి, ఖమ్మం జిల్లా సమితి సభ్యులు బానోతు మంగీలాల్, మేళ్లచెరువు రాజగోపాల్, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలీ ఉల్లా ఖాద్రీ, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.
ప్రజాపక్షం/హైదరాబాద్:

## మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి)




ప్రజాపక్షం/హైదరాబాద్: జిహెచ్‌ఎంసి మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి కె.ఏసురత్నం డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఫిబ్రవరి నెలలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామన్నారు. రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంక్‌బండ్ ఎఐటియుసి కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వెంకటయ్య అధ్యక్షత వహించగా,కె. ఏసురత్నం, యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు వనంపల్లి జైపాల్ రెడ్డి, బొడ్డుపల్లి కిషన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ.. జిహెచ్‌ఎంసి కార్పొరేషన్‌లో వివిధ మున్సిపాలిటీల నుంచి వీలినమైన కార్మికులకు జిహెచ్‌ఎంసి వేతనాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిహెచ్‌ఎంసి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులు పారిశుద్ధ్యం, మలేరియా, ఇంజనీరింగ్, వివిధ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులను స్కిల్డు, సెమీస్కిల్డ్, అని స్కిల్‌గా గుర్తించి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు 11వ పిఆర్‌సి కాలం 2025 జూలై 22 వరకు కాల పరిమితి అయిపోయిందన్నారు. వేతన సవరణను వెంటనే చేయాలని, వేతన సవరణ జరిగే వరకూ తాత్కాలిక భృతి కింద రూ 6వేలను ఇవ్వాలని కోరారు. మరణించిన కార్మికుని కుటుంబానికి దహన సంస్కారాల ఖర్చుల నిమ్మితం రూ.30వేలను ఇవ్వాలన్నారు. వయసు పైబడి, అనారోగ్యానికి గురైన కార్మికులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను రూ.10 లక్షలు ఇవ్వాలని, ఎంటమాలజీ విభాగంలో చనిపోయిన వారి స్థానంలో వారి వారసులతో భర్తీ చేయాలని, కార్మికులకు అటెండెన్స్ ఎఫ్ ఆర్ ఎస్ తీసుకునే మొబైల్‌లను ఎస్.ఎఫ్.ఎ, ఈ.ఎఫ్.ఎలకు జిహెచ్‌ఎంసి సంస్థ నుండి ఫోను, బిల్లులు కూడా చెల్లించాలని అన్నారు. చనిపోయిన కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ ఇస్తామని సిఎం ప్రకటించారని, దీనిని జిహెచ్‌ఎంసి సంస్థలో పనిచేసే వారికి కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ స్టాప్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిహెచ్‌ఎంసి హైదరాబాద్ అధ్యక్షులు కె.రవి కిషోర్, నాయకులు మద్దిలేటి, టి.ఆనంద్, లడ్డులాల్, ఎ.రాజు, రంజిత్, రాజేష్, సుదర్శన్, ధర్మపురి, భూమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో బిల్లు (మొదటి పేజీ తరువాయి)

దోహదం చేస్తుందన్నారు. ఈ ఏడాది నవంబరులో ఎన్నికలు జరుగనున్న తరుణంలో ట్రంప్ అంతర్గతంగా ఎదుర్కొంటున్న సమస్యలను పక్కతోవ పట్టించేందుకే ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్నారని డెమొక్రాట్లు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రీన్‌లాండ్ విలీనం బిల్లుపై రిపబ్లికన్ సెనేటర్ సన్నాహాలపై టాస్‌వార్తాసంస్థ ఒక కథనం ప్రచురించింది. బిల్లును అమెరికా కాంగ్రెస్ ఆమోదించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని తెలిపింది. గ్రోవ్ ట్రాక్ పోర్టల్ నివేదికను టాస్ ఉటంకించింది. విదేశీ వ్యవహారాల హౌస్ కమిటీ ఈ బిల్లును ఆమోదించే అవకాశాలు 10 శాతం కంటే తక్కువగా ఉన్నాయని ఆ పోర్టల్ తెలిపింది. ఫ్లోరిడాకు చెందిన రిపబ్లికన్ రాండీ ఫైన్ సోమవారం ఈ బిల్లును ప్రవేశపెట్టారు. దిగువసభ ఈ బిల్లును ఆమోదించే అవకాశాలు రెండూశాతం కంటే తక్కువగా ఉన్నాయని నివేదిక తెలిపింది. ఒకవేళ ఆమోదం పొందితే, అమెరికా అధ్యక్షుడికి విశేషాధికారాలు లభిస్తాయి. గ్రీన్‌లాండ్‌ను స్వాధీన చర్యలతోపాటు డెన్మార్క్ నాయకత్వంతో చర్చలకు కూడా ఆయనకు పూర్తి అధికారాలుంటాయి. ఈ దీవి స్వాధీనాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరనీ, సైనిక బలాన్ని ఉపయోగిస్తామని కొద్దిరోజులుగా ట్రంప్ పదే పదే ప్రకటనలు చేస్తున్నారు.

## 25% అదనపు సుంకాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధి మావో నింగ్ బీజింగ్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ, సుంకాలపై చైనా వైఖరి చాలా స్పష్టంగా ఉందన్నారు. ఈ సుంకాల యుద్ధంలో విజేతలంటూ ఎవరూ ఉండరని, చైనా తన స్వీయ ప్రయోజనాలను, చట్టబద్ధమైన హక్కులను దృఢంగా కాపాడుకుంటుందని ఆమె అన్నారు. వాస్తవం చెప్పాలంటే కొత్తగా విధించిన టారిఫ్‌ల ప్రకారం అమెరికాకు చెందిన కొనుగోలు దారులు చైనా వస్తువులకు గాను 72.5 శాతం సుంకాలు కట్టాల్సి వస్తుంది. అదేవిధంగా అమెరికాలో ఉన్న చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి లియూ పెంగ్యూ ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెడుతూ, ఎలాంటి చట్టవిరుద్ధమైన, ఏకపక్ష దీర్ఘకాలిక అక్రమ ఆంక్షలనైనా చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. చైనాకు ఉన్న చట్టబద్ధమైన హక్కులను, ప్రయోజనాలను కాపాడుకోవడానికి అన్ని చర్యలూ తీసుకుంటుందని పేర్కొన్నారు. బలవంతపు చర్యలు, ఒత్తిడి చర్యలు సమస్య పరిష్కారానికి పనిచేయవని, రక్షణవాదం ఈ చట్రంలో ఉన్న అందరికీ హాని కలిగిస్తుందని తన పోస్టింగ్‌లో పేర్కొన్నారు.

## మళ్లీ ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

నుండి ఎగుమతులు చేసే వ్యాపారులు అనేక సమస్యల్లో పడ్డారు. ఎగుమతి వ్యాపారం ఇప్పటికే నష్టాల్లో పడింది. భారతీయ సంప్రదాయ టీ ఉత్పత్తులకు ఇరాన్ మార్కెట్‌లలో మంచి గిరాకీ ఉంది. పులిమీద పుట్రలా ఇప్పుడు ఇరాన్‌కు టీ, బియ్యం ఎగుమతి చేసే భారత్ వ్యాపారులు కష్టాల్లో పడ్డారు. ఇరాన్‌లో డిసెంబరు 28వ తేదీ నుండీ ప్రారభమైన ప్రజాందోళన మహోధృతరూపం దాల్చి రాజకీయ సమస్యగా మారడంతో ఇరాన్‌కు ట్రంప్ సైన్యాన్ని కూడా తరలించాలనే ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచన చేసినప్పటికీ మళ్ళీ పునరాలోచనలో పడి ఈ విధంగా సుంకాల భారం వేశారు. టెహ్రాన్‌లో భారత రాయబార కార్యాలయం చెప్పిన సమాచారం ప్రకారం, బియ్యం, టీ, పంచదార, ఫార్మాస్యూటికల్స్, మానవ తయారీ స్టేపుల్ ఫైబర్స్ వంటి ఎగుమతులపై ఈ అదనపు సుంకాలభారం పడుతుంది. ఎకనామిక్ కాంప్లెక్సిటీ అబ్జర్వేటరీ ఇచ్చిన ఆన్‌లైన్ డేటా ప్రకారం, 2023లో భారత్ నుండి ఇరాన్‌కు మొత్తం 1.19 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు జరిగాయి. అదేసమయంలో భారత్‌కు ఇరాన్ నుండి 1.02 బిలయన్ డాలర్ల విలువైన దిగమతులు వచ్చాయి. 2023లో భారత్ నుండి ఇరాన్‌కు ప్రధానంగా బియ్యం,సోయాబీన్ ఆహారం, ఆరటిపళ్ళు ఎగుమతయ్యాయి. భారత్–ఇరాన్ మధ్య పురాతన చారిత్రక నాగరికతా సంబంధాలు ఉన్నాయి. రెండు దేశాల ప్రభుత్వాల మధ్యా ఉన్నతస్థాయిలో సంబంధాలు కొనసాగుతూ ఉండటమే కాకుండా ప్రజలమధ్య కూడా సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ రెండు దేశాలు ఉమ్మడిగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఛాబహార్ ఓడరేవును అభివృద్ధిచేశాయి. ఇరాన్ దక్షిణతీరంలో ఇంధనపరంగా ఎంతో సంపద్వంతమైన ప్రాంతంలో ఈ ఓడరేవు అభివృద్ధి జరిగింది. 2015 మే నెలలో భారత్–ఇరాన్ మధ్య ఛాబహార్ ఓడరేవు అభివృద్ధి చేసేందుకు అవగాహనా ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఆ మేరకు ఈ రేవును అభివృద్ధి చేశారు. ఆ తర్వాత 2016లో భారత్–ఇరాన్–ఆఫ్ఘనిస్థాన్ మధ్య అంతర్జాతీయ రవాణా,రహదారి కారిడార్ ఒప్పందం జరిగింది. 2018 డిసెంబరులో ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ అనే భారతీయ కంపెనీ కూడా ఛాబహార్ పోర్టు కార్యనిర్వహణా బాధ్యతలు తీసుకుంది. 2024 మే నెలలో ఈ కంపెనీ పదేళ్ళకాలానికిగాను ఇరాన్‌లో రేవులు, సముద్ర సంస్థల కాంట్రాక్టు సంపాదించింది. అధికారిక గణాంకాల ప్రకారం ఈ రెండు దేశాలమధ్యా 2025 ఆర్థిక సంవత్సరంలో 1.6 బిలియన్ డాలర్ల విలువైన ద్వైపాక్షిక వస్తువాణిజ్యం జరిగింది. కానీ కరోనాకు ముందు ఈ వాణిజ్యం 15 బిలియన్ డాలర్ల వరకూ జరిగింది. 2019లో ఇరాన్ నుండి 12 బిలియన్ డాలర్ల ముడి చమురు దిగుమతికాగా, నాలుగు బిలియన్ డాలర్ల మేరకు ఎగుమతులు జరిగాయి.

సంస్మరణ



కీ॥శే॥ అనుమోలు రమేష్ గారు
మరణం : 03-01-2026
నీ జ్ఞాపకాలతో మా గుండెల నిండా నీ తీపి గురుతులే..
దివి నుండి నీ దివ్య ఆశీస్సులు కోరుకుంటూ..
నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, నివాళులర్పిస్తున్నాము..
పరిశ పుల్లయ్య, ఫౌండర్ & చైర్మన్:
పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్, ఖమ్మం.
భీమా కృష్ణకుమారి-ఉదయ్ కిరణ్ | కుంచకూరి ఝాన్సీకుమారి-సతీష్
భీమా శ్రేష్ట | పోష్యసాయి

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com